

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 352, పేజీలు : 10+4 వెల : 8.00



టిఎంసి అధినేత్రి ఈశాన్యంపై ఫోకస్

రాహుల్ యాత్ర వేళ.. జమ్మూలో పేలుళ్లు

5లో


## బిసి కార్పొరేషన్ చైర్మన్ల పదవీకాలం పొడిగింపు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 130కిపైగా ఉన్న బీసీ కులాలకు ప్రయోజనం కలిగించే రీతిలో ప్రభుత్వం 56 బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు చేసింది.అత్యల్ప సంఖ్యలో ఉరడి,వృత్తి విధానాల పరంగా సారూ వృత కలిగిన కొన్ని పాటి బిసిఇ కులాలకు కలిపి సంయుక్త ఆర్థిక సంస్థలు ఏర్పాటు చేసింది. ఏ కులానికి సంబందించి ఆర్థిక సంస్థలకు చైర్మన్‌తో సహా పాలకవర్గాలను ఏర్పాటు చేసింది.ఈ క్రమంలో ఈ ఆర్థిక సంస్థల పదవి కాలం పూర్తి కావొచ్చింది.ఆయా సంస్థలపై పాలక వర్గాలకు అవగాహన కలుగ ముందే వీటి పదవి కాలం ముగిపిందనే ఆరోపణలు తలెత్తాయి. ఈ క్రమంలో బిసి కార్పోరేషనుల చైర్మనుల కాలపరిమితిని పెంచింది. వీరితో పాటు డైరెక్టరుల పదవి కాలం పెరుగుతుంది. అంతేకాకుండా ఆయా ఆర్థిక సంస్థలకు ప్రభుత్వం ఇటీవలే నిధులు కేటాయించింది. వృత్తి కులాలను ప్రోత్సహించింది. ప్రభుత్వం తాజా ప్రకటించిన ఉత్తర్వులను అనుసరించి ఆయా కార్పొరేషనుల పదవి కాలం తిరిగి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని బిసి సంఘాలు ఆహ్వానిస్తున్నాయి. అయితే 56 ఆర్థిక సంస్థలకు విధి నిర్దేశాలు, తగినంత ఆర్థికవనరులు సమకూర్చాలని కోరుకుంటుంది.

## ప్రముఖ హేతువాది, రచయిత రావిపూడి వెంకటాద్రి కన్నుమూత



**చీరాల టౌన్, జనవరి 21, ప్రభాతవార్త :** హేతువాది మాసపత్రిక సంపాదకుడు రావిపూడి వెంకటాద్రి (101) ఇకలేరు. శనివారం మధ్యాహ్నం 3గంటలకు చీరాలలో కన్ను మూశారు. ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం నాగండ్లలో పుట్టిన రావిపూడి వెంకటాద్రి మూఢనమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా ప్రజలను చైతన్యపరిచేందుకు చివరిదాకా ప్రయత్నించారు. మానవులకు మార్గదర్శిగా హేతువాదం చేయూతనిస్తోందని,మూఢనమ్మకాలతో సతమతమవుతున్న వారికి వెలుగుచూపుతోందని వెంకటాద్రి బలంగా నమ్మారు. ప్రశ్నించే వారంతా హేతువులను కోరుతున్నట్లేనని, దీనికి ఒక మతం ఉండదని చెబుతారు. కనిపించని దేవుడికంటే కనిపించే సాటి మనిషిని ప్రేమించమని చెప్పే రావిపూడి.. దాదాపు 80 పుస్తకాలు రాశారు. నాస్తికత్వం, ర్యాడికల్ హ్యూమనిజం, హేతువాదం, మత తత్వం, మానవాదుల మీద ప్రధానంగా రాసిన పుస్తకాలలో కొన్ని విమర్శలకు గురయ్యారు. మరికొన్ని ప్రజలకు దగ్గరయ్యాయి. ఎంఎన్ రాయ్ భావాలకు ఆకర్షితులైన రావిపూడి కొన్నాళ్లు ర్యాడికల్ డెమోక్రటిక్ పార్టీలోచేరారు. కొన్నాళ్లు రాజకీ యాల్లోనూ ఉన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలు నాగండ్ల సర్పంచ్‌గా పనిచేశారు.

## కాచిగూడ-తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 21 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ-తిరుపతి-కాచిగూడల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07797 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 22న ఆదివారం రాత్రి 10:30 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, జడ్చర్ల 11:52/53, మహబూబ్‌నగర్ అర్ధరాత్రి 12:05/07, వనపర్తి రోడ్ 12:40/41, గద్వాల 01:00/01, కర్నూలు 02:40/42, ద్రోణాచలం (డోన్) తెల్లవారుజామున 4:05/10, గుత్తి 5:03/04, తాడిపత్రి 05:49/50, ఎర్రగుంట్ల 06:49/50, కడప 07:13/15, రాజంపేట 7:58/08:00, రేణిగుంట 08:53/55, తిరుపతికు సోమవారం ఉదయం 9:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07798 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23 సోమవారం సాయంత్రం 4:35గంటలకు బయల్దేరి, రేణిగుంట 5:00/02, రాజంపేట 6:00/01, కడప 18:43/45, ఎర్రగుంట్ల 07:18/20, తాడిపత్రి రాత్రి 08:19/20, గుత్తి 9:23/25, ద్రోణాచలం (డోన్) 11:10/15, కర్నూలు అర్ధరాత్రి 12:25/27, గద్వాల 01:30/31, వనపర్తి రోడ్ 01:55/56, మహబూబ్‌నగర్ 02:50/52, జడ్చర్ల 3:10/11, కాచిగూడకు మంగళవారం ఉదయం 6:00 గంటలకు చేరుకుంటుంది.





# 3 నుంచి అసెంబ్లీ!

## మళ్లీ 3 రాజధానుల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి3 నుంచి ఆరంభమయ్యే అవకాశం ఉందని సచివాలయానికి చెందిన కొందరు ఉద్యోగుల సమాచారం.ఈ దిశలో ప్రభుత్వ ఇప్పటికే సచివాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించిన ప్రగతి. ఇతరంశాలపై దస్త్రాలను కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశాల్లో మూడు రాజధానులతో పాటు మరో పదికి పైగా బిల్లులు ప్రవేశపెడతారు. న్యాయపరంగా ఇబ్బంది లేకుండా విజయవాడ (అమరావతి)ని కీలక రాజధానిగా అంటే ప్రధాన రాజధానిగా ఉంచి.ద్వితీయ రాజధానిగా విశాఖ, తృతీయ రాజధానిగా కర్నూలు ఏర్పాటు చేస్తారు. కీలక రాజధాని ఉండగా ఉప రాజధానులుండటం రాజ్యాంగ విరుద్ధం కాదని,అంతే కాకుండా రాజధానిని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శాసనసభలో చర్చించే అవకాశం ఉంది.అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి వ్యతిరేకం కేసులు ఫైల్ చేస్తున్నవారు.వారి తరపు న్యాయవాదులు ఒక రాజకీయ పార్టీలో క్రియశీలురమే అంశాన్ని అసెంబ్లీ నుంచే హైకోర్టుకు తీర్మానంపంపే అవకాశం ఉందంటున్నారు.ఈ సమావేశాలు 20 నుంచి 25 రోజుల పాటు జరుగుతాయి.ఈ సమావేశాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సంబంధించి అనేక బిల్లులు ప్రవేశపెడతారంటున్నారు. ఆ దిశలో సీఎం జగన్ ఆర్థిక మంత్రి బుగ్గనను ఆదేశించినట్లు సమాచారం.

# ఉపాధిలో ముందంజ



## యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు చర్యలు

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో యువతకు శిక్షణ

## నూతన ప్రోత్సాహకాలతో పారిశ్రామిక విధానం: సిఎం జగన్

**విజయవాడ, జనవరి21,,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధిరంగంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని,ఆ దిశలో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులనుఆదేశించారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యను అందిస్తున్న క్రమంలో ఆయా నిపుణత రంగాలకు చెందిన యువతీ,యువకులకు అండగా నిలవాలని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే విజయవాడ (గన్నవరం సమీపంలో) తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో యువతకు ప్రభుత్వం అనేక రంగాల్లో తక్కువ వ్యవధి కోర్సుల్లో శిక్షణను అందిస్తోంది.ఈ క్రమంలో సిఎం జగన్ పలు ప్రభుత్వ కార్యకలాపాలు. పథకాలు. విధానాలపై అధికారులతో అనునిత్యం చర్చిస్తారు. ముందుగానే సిఎంవో నుంచి సమాచారం ఉండటంతో సంబంధిత డాటాతో అధికారులు సంసిద్ధంగా ఉంటారు. వారితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించామన్నారు.. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.

పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలుతీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు. ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీ పాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్ని సెఫ్టీ పాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు మందుకు వేస్తుందన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అన్ని స్థాయిలో పారిశ్రామిక విధానాలను అమలు చేస్తామన్నారు. సూక్ష్మ,చిన్న.మధ్యతరహా పరిశ్రమలతో పాటుగా అన్ని రకాల పరిశ్రమలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తామన్నారు. ఎపిని చేనేత రంగంలో మరింతగా రాణించడం కోసం అధ్యయనం చేసి ప్రక్షాళన చేయనున్నా ≫2

## ◉ రెండు నెలల్లో విశాఖకు

# రాజధాని తరలింపు





శనివారం ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి అమర్నాథ్

## బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ

### ఇన్ఫినిటీ సదస్సులో మంత్రి అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త :** సరిగ్గా వచ్చే రెండు నెలల్లో విశాఖకు రాజధాని తరలిరానున్నదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న అమర్నాథ్ మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుతో పాటు జి 20వంటి అనేక ప్రతిష్టాత్మకమైన సదస్సులు విశాఖ క్యాపిటల్ సిటీలో జరగబోతున్నాయని ఆయన చెప్పారు. విశాఖ బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ రూపు దిద్దుకోబోతోందని అని చెప్పారు. ఇప్పటికే రాండ్‌స్టెడ్ పనులు ప్రారంభమయ్యాయిని విప్రో ఐబీఎంవంటి ఐటీ దిగ్గజాలు త్వరలోనే విశాఖ నుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నాయని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. 14వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఆదాని డేటా సెంటర్‌కు మరొక పది, పదిహేను రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మంత్రి అమర్నాథ్ వివరించారు. పక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ వెనకబడిపోయి ఉందన్న ప్రచారం సరికాదని అమర్నాథ్ అన్నారు. హైదరాబాద్‌లో 30 సంవత్సరాల కిందటే ఐటీ పరిశ్రమలకు బీజం పడిందని, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగానికి ప్రాధాన్యత పెరిగిందని జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగిందని చెప్పారు. అప్పటినుంచి హైదరాబాద్‌లో ఐటీ పరిశ్రమల అభివృద్ధి చెందామని ఆయన చెప్పారు.

హైదరాబాదు నుంచి విడిపోయి బయటకు వచ్చిన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఐటీ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్లో ఐటి ఉద్యోగులకు కొరతలేదని తెలంగాణలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో 10శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని ఆయన తెలిపారు. అమెరికాల్లో పనిచే స్తున్న ఐటీ ఉద్యోగుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందని అమర్నాథ్ వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐటీ ఉద్యోగులు 11 నెలలకు దాటి ఏ కంపెనీలోనూ స్థిరంగా పనిచేయడం లేదని అధిక జీతాలు వచ్చే కొత్త కంపెనీలను వారు వెతుక్కుంటున్నారని ఆయన చెప్పారు. కోవిడ్‌కి ముందు కోవిడ్ తర్వాత ఐటీ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయని అమర్నాథ్ చెప్పారు. ఏపీ ఇన్నోవేషన్ ≫2

# జివిఎలో పదోస్థానం

## ఆహార ఉత్పత్తులద్వారా 18.94% ఆదాయం

## ఫార్మా రంగంనుంచి 18.16%

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో రాష్ట్ర మెరుగైన స్దానంలో ఉంది.గణనీయ అభివృద్ధి సాధించకున్నా 3.48 శాతం వాటాతో రాష్ట్రం ముందు వరుసలోనే ఉంది.ప్రస్తుతం రాష్ట్రం 10వ స్దానంలో ఉందని జాతీయ గణాంకశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కిరణ్‌కుమార్ వెల్లడించారు. గుజరాత్,(15.28 శాతం).మహా(14,53శాతం), కర్ణాటక (7.16 శాతం), ఉత్తర ప్రదేశ్ (5.5శాతం)తో మొదటి అయిదు స్దానంల ఉన్నాయి.తెలంగాణా 3.87శాతం వాటతో 8వ స్దానంలో నిలిచింది. ఎపీ ఆదాయంలో ఆహర ఉత్పత్తుల ద్వారా 18.94శాతం, ఫార్మారంగం ద్వారా 18.16 శాతం, నాన్ మెటాలిక్ పరిశ్రమ వాటా 16.99 శాతం, బేసిక్ మెటల్ 8.39 శాతం, రసాయనాలు, ఉత్పత్తుల ద్వారా 7.57శాతం, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ 2.58శాతం,మోటార్ వాహనాల రంగం వాటా 2,54శాతం, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ 2,58శాతం, మోటార్ వాహనాల రంగం వాటా 2.54 శాతంగా ఉంది, తెలంగాణాకు ఫార్మారంగం ద్వారా అత్యధికంగా 32,47శాతం ఆదాయం ఉంది. పరిశ్రమల నుంచి వార్షిక దేటా సేకరణ, ఏఎస్‌ఊ పోర్టల్‌లో నేరుగా రిటర్న్‌లను దాఖలు చేయడంతో పారిశ్రామిక వర్గాలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి రాష్ట్ర స్థాయి రౌండ్ టెబుల్ సమావేశం విజయవాడలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి సేవా రంగానికి సంబంధించిన ప్రగతిని అంచనా వేయడానికి వార్షిక సర్వే నిర్వహిస్తామన్నారు.

సేవారంగంలో ప్రగతిని అంచనా వేయడానిఆకి వార్షిక గణాంకాలను సేకరిస్తామన్నారు.ఈ రంగం ద్వారా ఎంత మందికి ఉపాధి లభిస్తోంది, వారి ఆదాయ, వ్యయాలు స్దిర మూలధనం వంటి వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రంలో 3800 యూనిట్లు నుంచి సేకరించిన సమాచారంతో నివేదికను కేంద్రానికి పంపామన్నారు.

కేంద్ర,రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి, స్థూల విలువ జోడింపు (జివిఎ). నికర విలువ. జోడింపు, ఉత్పాదక రంగం ద్వారా ఆదాయం, ఉపాది అంచనాలను తెలుసుకునేందుకు వార్షిక సర్వే నిర్వహిస్తామని వివరించారు.పారిశ్రామిక రంగ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులుపై అంచనాలు వేయడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని వివరించారు.

## ప్రణాళికాబద్ధంగా

# ఆదాయం పెంపు

## ఉత్తరాంధ్ర, రాయలసీమ కరవు నివారణ ప్రాజెక్టులు వేగంగా అమలు

### అవినీతిరహితంగా సంక్షేమ కార్యక్రమాలు: సిఎం జగన్

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధి ఆదాయవనరుల పెంచుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆయా ఆదాయాన్నిచ్చే శాఖల్లో నిలిచిన రెవెన్యూను సాధించే దిశలో అధికారులు ప్రణాళికయుతంగా ముందుకు వెళ్లాలన్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, .రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చినవాగ్దానాలను అనుసరించి నవరత్నాలను అమలు చేస్తున్న క్రమంలో ఆదాయవనరులను వృద్ధి చేసుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆదాయాన్నిచ్చే ప్రతిరంగంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆదిశలో స్పందించి ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు. అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి, బాధితులు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు. అవినీతి నిరోధం కోసం అందుబాటులోకి వచ్చిన 14400టోల్ ఫ్రీ నెంబరును మరింతగా ప్రజలు వినియోగించుకో వాలన్నారు.ఈ కాల్‌సెంటరు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం అవుతుందన్నారు. అధికారులనుంచి ఫిర్యాదులు,వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. ఆదాయ వనరుల పెంపుకు సంబంధించి ఆయా ప్రభుత్వశాఖలు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు గనుల నిర్వాహణ విషయంలో ఏపీఎండిసీ టెండర్లు దక్కించుకున్న జార్ఖండ్, బ్రహ్మదిహా కోల్‌మైన, మధ్యప్రదేశ్‌లోని సౌత్ బొగ్గుగనుల నిర్వాహణ, మైనింగ్ కార్యకలాపాలను నిర్ణీతగడువు లోగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు.రాష్ట్రానికి ఆదాయం వచ్చే మైనింగ్ కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎర్రచందనం నిల్వలను విక్రయించేందుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. వివిధశాఖల అధికారుల పలు అభివృద్ధి పనుల ప్రగతితో సహా పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ≫2

## మూడంచెల నిఘా ఉన్నా

# వైఫల్యమెందుకు?

## టిటిడిని కలవరపరుస్తున్న డ్రోన్ కెమెరా చిత్రీకరణ కలకలం

### కొండ భద్రతపై నమ్మకం సన్నగిల్లిందా?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొండపై నిత్యం చేరుకుంటున్న లక్షమంది భక్తులు...రోజుకు 70వేల మందికి ఏడుకొండలస్వామి దర్శనం....వీరందరీ భద్రతకు నిరంతరం 1200కుపైగా సిసికెమెరాలు.... 3వేల మంది వరకు ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి, పోలీసు,ఏఆర్ విభాగాలతోబాటు ప్రత్యేకించి ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిఘా భద్రత విభాగం సిబ్బంది సప్తగిరులపై భద్రతపరంగా పర్యవేక్షణ ఉంటుంది. ఇంకా ఒక్కమాటలో చెప్పాలంటే దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు కాలినడకన గానీ, రోడ్డుమార్గంలోగానీ కొండకు రావడానికి ముందు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రంలో మరింత నిశిత తనిఖీలు, లగేజీ స్కానింగ్ చేసిన తరువాత అనుమతిస్తుంటారు. మరీ నిషేధిత వస్తువులు ఏవైనా ఉన్నా, చివరకు భక్తులజేబుల్లోని అగ్గిపెట్టెఉన్నా క్రిందపడేస్తారు. ఇలా ఎంతో పటిష్టంగా, పకడ్బందీగా మూడంచెల నిఘాలో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతోబాటు కొండంతా నిశితంగా డేగకళ్లతో పహారా కాస్తుంటారు. ఇంకా ప్రత్యేకంగా చెప్పాలంటే అత్యవసర సమయంలో, చీమచిటుక్కుమన్నా క్షణాల్లో అగమేఘాల మీద రంగంలోకి దిగే "ఆక్టోపస్"బలగాలు పూర్తిగా తిరుమల జల్లెడపడుతుంటారు.

తరచూ మాక్‌డ్రిల్స్‌తో కొండపై భక్తుల భద్రతలో అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. మరీ వీరందరి పనితీరుపై సాంకేతక పరంగా పర్యవేక్షణకు 1200 వరకు అత్యాధునిక కెమెరాల కళ్లతో అలిపిరి టోల్‌గేట్ నుంచి ఆనందనిలయం వరకు ఏమి జరుగుతుందో నిశితంగా గమనిస్తూ సమాచారం అందుకునేందుకు సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ వ్యవస్థ పనిచేస్తోంది.అయితే సిసికెమెరాల పైభాగంలో డ్రోన్ ఎగిరిచిత్రీకరించినా కెమెరా కంటికి చిక్కదనేది భద్రత వర్గాల కథనం. ప్రత్యేకించి శేషాచలం కొండల్లో తిరుమల క్షేత్రంమొత్తం "నో ఫ్లయింగ్ జోన్"గా అమలుచేస్తున్నారు. ఇంత పకడ్బందీగా తిరుమలపై క్షణక్షణం నిఘా ఉన్నా భక్తుల ముసుగులో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఎప్పుడో ఓ డ్రోన్‌ను తిరుమలకొండపై వినియోగించి బేడి ఆంజనేయస్వామి ఆలయంవద్ద నుంచి గోవిందుడు కొలువైన ఆలయం ≫2



శనివారం ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో మంత్రి అమర్నాథ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

# రాజధాని తరలింపు

≫ సొసైటీ ఐటీవల నిర్వహించిన కార్యక్రమంలో 30 స్టార్టప్ కంపెనీలను విశాఖలో నెలకొల్పే అవకాశం లభించిందని చెప్పారు. యాపిల్ ఫోన్లలో వాడే సెన్సార్లు, లెన్స్‌ల తయారీ కర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయమై యాపిల్ యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతోందని ఆయన తెలిపారు. ఇలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో 15వేల డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేశామని దేశంలోని వివిధ ఐటీ కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఇక్కడి నుంచే తమ కార్యకాలపాలు కొనసాగిస్తున్నారని అమర్నాథ్ తెలియజేశారు. రాష్ట్రంలో 175 స్కిల్ హబ్స్ ఏర్పాటు చేశామని ఆంధ్రా యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ సర్టిఫికేట్ కోర్సులను కూడా ప్రవేశపెట్టిందని చెప్పారు.

# ఉపాధిలో ముందంజ

≫మన్నారు. చేనేత రంగానికి సంబంధించి గత ఏడేళ్ల బకాయిలు సుమారు రు.1300కోట్లను ఈ ఏడాది చెల్లించనున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ఉత్పత్తులైన నూలును ఫ్యాబ్రిక్‌గా మార్చడం, గార్మెంట్స్, గ్లోబల్ టెక్స్‌టైల్ రంగంలో గమ్యస్థానం మార్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. వస్త్రాల తయారీలో సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనాసంస్థలను, శిక్షణతోపాటు పరిశ్రమలతో సమన్వయం చేసుకోవడానికి తగిన ఆర్థిక, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రోత్సాహక విధానాలతో కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి చేయనున్నారు. వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌలిక సదుపాయాలు అందజేయడంతో పాటు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు.

సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్లనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది. నైపుణ్య చేనేత కళాకారుల విలువ పెంచుతామని, మార్కెటింగ్, బ్రాండింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని, చేనేత రంగానికి ప్రభుత్వం అన్ని విధాల బాసటగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా పలు విద్య_వాణిజ్యకేంద్రాలు, సంస్కరణలను చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.



భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి చౌహాన్

# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న కేంద్రమంత్రి

**పుట్టపర్తిటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:** కేంద్ర టెలి కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవాన్ష్ చౌహాన్ శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథి గృహంకు కేంద్ర మంత్రి విచ్చేయగా, ఆయనకు స్థానిక బిజెపి నాయకులు స్వాగతం పలికారు. శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపంలో గల సత్యసాయి బాబా మహాసమాధిని కేంద్రమంత్రి చౌహాన్ జిల్లా బిజెపి నాయకులతో కలసి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, కేంద్ర మంత్రి చౌహాన్‌కు ప్రశాంతి నిలయంలో స్వాగతం పలికారు. అనంతరం సాయికుల్వంత్ సభామండపంలో కేంద్ర మంత్రి రత్నాకర్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, పుట్టపర్తి డిఎస్‌పి యశ్వంత్‌లు కేంద్ర మంత్రికి పుష్పగుచ్చాలు అందించిన ఘనంగా స్వాగతం పలికారు.

# వైఫల్యమెందుకు?

≫ పైభాగం, మహద్వారం గోపురం, పడికావలి గోపురం, ధ్వజస్తంభం, ఆనందనిలయం, ఆలయానికి వెనుకవైపు పడమరభాగంలో శంఖుచక్రనామాలు ఉన్న నీటిఫౌంటైన్ వరకు పూర్తిగా చిత్రీకరించారు. దీనికి సమీపంలోనే లడ్డువితరణశాల కూడా ఉంది. అయితే డ్రోన్‌చిత్రీకరించిన వ్యక్తులు అటుగా వెళ్లలేదనే విషయం తెలుస్తోంది. మొత్తంమీద తిరుమలకొండపై తరచూ అన్యమతప్రచార పుస్తకాలు,అన్యమత ప్రతిమలు,లోగోస్టిక్కర్‌లతో వాహనాలు కనిపిస్తున్న నేపథ్యంలో తాజాగా డ్రోన్ వినియోగించి ఆలయం పరిసరాలు చిత్రీకరించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం సంచలనంగా మారింది. ఈ వీడియో టిటిడి ఉన్నతాధికారులనేగాక మొత్తం భద్రత వ్యవస్థ పనితీరును ప్రశ్నించేలా హల్‌చల్ చేస్తూ కలకలం రేపుతోంది, కరోనా తగ్గుముఖం తరువాత గత ఏడాది మార్చినెల నుంచి భక్తుల రద్దీ పెరిగింది. రెండేళ్లముందు డ్రోన్ చిత్రీకరించారా?అనే ప్రశ్నలు కూడా టిటిడి భద్రత వర్గాల్లోనే వ్యక్తమవుతున్నాయి.

**డ్రోన్‌చిత్రీకరణ భద్రత డొల్లతనమేనా!:**

ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన హిందూ ఆలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎన్నోఏళ్ళ క్రిందట నుంచి ముప్పు ఉందనే హెచ్చరికలు కేంద్ర నిఘావర్గాలు చేస్తూనే ఉన్నాయి. దేశంలో ఎక్కడ ఎలాంటి చిన్న అలజడి జరిగినా దానిప్రభావం తిరుమలపై చూపుతుందనే అనుమానంతో ముందుజాగ్రత్తగా భద్రత వ్యవస్థలు, విభాగాలు అప్రమత్తమవుతాయి. క్షణాల్లో నిశిత తనిఖీలు, భక్తుల రద్దీ ఉండే ఆర్టీసి బస్టాండు, పిఎసిలు, సిఆర్ఓ, రాంభగీచా ప్రాంతాలు, ఆలయం పరిసరాలు, ఆస్థానమండపం, పద్మావతి అతిథిగృహాల ప్రాంతాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు తదితర చోట్ల మొత్తం భద్రత బలగాలు, ఆక్టోపస్ దళాలు రంగంలోకి దిగేస్తాయి. దీంతో ఎక్కడా ఎలాంటి ఆపదలేదని తెలుసుకున్న తరువాత వెనక్కుమల్లుతుంటాయి. అలాంటిది ఇప్పుడు ఓ డ్రోన్ ఆలయపైభాగాన్ని చిత్రీకరించడం, ఆ వీడియోలు రెండు రోజులుగా సామాజికమాధ్యమాల్లో వెలుగుచూడటంతో తిరుమల భద్రతపై మరోసారి కలవరపడుతున్నారు.పోలీసుశాఖ పరంగా జిల్లా ఎస్‌పి పర్యవేక్షణలో తిరుమలకే ప్రత్యేకంగా అదనపు ఎస్పీ, డిఎస్పీ, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు సుమారు 200మంది వరకు ఉంటారు. ఇక ప్రత్యేకంగా ఆలయం పరిసరాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు అంతా ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి బలగాల నిఘాలో ఉంటాయి.

ఆలయానికి నాలుగువైపులా అత్యాధునిక సిసి కెమెరాల వ్యవస్థ, ఇంకా రక్షణకుటీరాల్లో షిఫ్టుల వారీగా ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి బలగాలు మొహరించి ఉంటారు. వీరంతా నిరంతరం డేగకళ్లతో ఎటువైపు నుంచి ఎవరు వస్తున్నారు, వెళుతున్నారు, చేతుల్లో భారీ వస్తువులు, అత్యాధునిక పరికరాలు కలిగి వున్నారా?అనేది గమనించాలి. పైగా సిసికెమెరాల నిఘాలో సమాచారం గుర్తించాలి. కానీ నిఘావ్యవస్థ కూడా చిన్నచిన్న తప్పిదాలతో ఉదాసీనంగా వ్యవహరిస్తుందనడానికి డ్రోన్ కెమెరా చిత్రీకరణ నిదర్శనం. ఇంతవరకు బాగానే ఉన్నా ఆలయంలోపల పరిసరాలు కూడా డ్రోన్‌లో చిత్రీకరించారంటే ఎంతవరకు భద్రత వ్యవస్థ అప్రమత్తంగా ఉందనేది లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీనిపై చేతులుకాలాక ఆకులుపట్టుకున్న చందంగా సామాజిక మాధ్యమాల్లో డ్రోన్‌తో చిత్రీకరణ వీడియో హల్‌చల్‌తో టిటిడివర్గాలు కలవరపడుతుండటం కొస మెరుపు. తరచూ ఆలయంలోపల స్వామివారి హుండీలో కానుకలకు కన్నంవేయడం, జేబుదొంగల సంచారం వంటివి కూడా వెలుగుచూస్తుంటాయి.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:21/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 123164
2nd Prize Rs.7000/- 17262
3rd Prize Rs.3500/-
00016 01817 22776 29823 40023
51402 57240 82876 86713 91912
4th Prize Rs.200/-
0140 0275 0692 0971 1780 2571 4569
6228 6376 9814
5th Prize Rs.100/-
0294 0449 0753 1469 3052 5074 7022
8153 8697 9830
6th Prize Rs.50/-
0018 2363 4482 5176 6973 7949 9226
0072 2392 4607 5237 7045 8008 9309
0176 2574 4657 5260 7096 8137 9369
0198 2586 4731 5370 7186 8252 9526
0435 2649 4748 5437 7192 8396 9555
0671 2910 4794 5683 7333 8433 9664
0788 3046 4839 5931 7434 8490 9745
1163 3442 4841 6064 7453 8618 9771
1413 3499 4869 6127 7620 8681 9946
1819 3650 4937 6188 7624 8723 9947
1847 3681 4943 6214 7769 8736
1856 3998 4945 6361 7772 8852
2018 4061 5012 6554 7790 8856
2126 4234 5119 6583 7851 8963
2361 4340 5120 6907 7857 9143

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 841592
2nd Prize Rs.7000/- 17367
3rd Prize Rs.3500/-
08277 14616 24747 37668 39798
41367 59698 72919 86708 87746
4th Prize Rs.200/-
1323 1955 4455 4600 6036 7515 8273
9112 9570 9638
5th Prize Rs.100/-
0053 1402 3200 3541 4413 5140 5586
7194 8219 8975
6th Prize Rs.50/-
0082 1477 2972 4231 5804 7411 8914
0195 1489 3053 4485 5854 7507 8989
0226 1572 3102 4767 6053 7796 9040
0316 1620 3220 4803 6199 7835 9117
0469 1628 3245 4836 6210 7865 9262
0473 1671 3311 4893 6333 7872 9280
0610 1965 3366 4926 6532 8146 9290
0700 1998 3524 4944 6535 8152 9614
0743 2124 3704 4991 6789 8173 9618
1008 2396 3718 4998 6942 8276 9787
1231 2402 3767 5234 6953 8331
1366 2510 3837 5427 7007 8700
1432 2725 3867 5577 7085 8754
1440 2806 3959 5693 7329 8825
1451 2837 4140 5742 7358 8909

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:21/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 568347
2nd Prize Rs.7000/- 16624
3rd Prize Rs.3500/-
05492 18967 40635 43706 48291
58457 76195 81220 91494 97214
4th Prize Rs.200/-
1068 1647 2699 3487 5485 5722 5864
5871 6379 9379
5th Prize Rs.100/-
1152 1171 1294 1909 2707 3251 4560
8068 8978 9135
6th Prize Rs.50/-
0028 2658 3667 4671 6696 7872 8902
0126 2743 3727 4919 6776 7910 9152
0457 2825 3886 4997 6781 7950 9156
0698 2928 4075 5038 6800 7999 9250
0795 3018 4078 5056 6970 8128 9291
0878 3102 4331 5066 6980 8140 9460
0910 3120 4345 5199 7112 8383 9568
0916 3138 4350 5225 7203 8413 9693
1340 3233 4361 5460 7219 8517 9746
1563 3255 4394 5697 7238 8590 9973
1625 3312 4404 5800 7328 8593
1845 3465 4445 6088 7373 8668
2020 3534 4534 6103 7460 8677
2439 3601 4609 6314 7714 8745
2492 3607 4651 6689 7749 8801

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 948926
2nd Prize Rs.7000/- 86772
3rd Prize Rs.3500/-
06338 07627 33087 35208 40871
41821 50880 68951 72208 87047
4th Prize Rs.200/-
0041 0886 3197 3540 4590 6718 7375
8346 8993 9060
5th Prize Rs.100/-
1492 1622 2829 3065 4968 5870 6442
6646 8067 9700
6th Prize Rs.50/-
0057 1592 3466 4642 5393 7137 8566
0090 1649 3582 4828 5805 7198 8679
0154 1813 3589 4837 5955 7289 8749
0165 1861 3967 4839 6003 7316 8791
0242 1979 4052 4855 6093 7418 8825
0280 2004 4059 4877 6128 7504 8888
0295 2011 4069 4882 6351 7534 8923
0325 2176 4111 4906 6481 7579 9169
0430 2282 4122 5015 6521 7607 9598
0492 2345 4193 5059 6743 7843 9614
0595 2427 4268 5087 6856 8073
0736 2474 4283 5263 6919 8110
1207 2768 4377 5296 6941 8156
1340 3217 4523 5325 7005 8210
1371 3294 4585 5341 7050 8220

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:21/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 392385
2nd Prize Rs.7000/- 23803
3rd Prize Rs.3500/-
03161 13058 28430 31658 36898
40030 75027 83863 92403 93521
4th Prize Rs.200/-
0320 1078 2577 3697 4124 4278 4907
7553 7915 9623
5th Prize Rs.100/-
0910 1962 2134 3047 3733 6374 7465
8170 8589 8621
6th Prize Rs.50/-
0013 1619 2665 4167 5546 7133 8826
0171 1825 3141 4284 5697 7318 8840
0195 1882 3302 4370 5720 7329 9101
0249 1934 3392 4473 5785 7364 9180
0279 1943 3395 4474 5838 7382 9187
0299 1955 3593 4682 5988 7489 9374
0667 2068 3611 4690 6053 7504 9460
0748 2074 3613 4741 6056 7614 9614
0774 2116 3627 4747 6103 7674 9629
1159 2207 3763 4882 6157 8064 9846
1230 2268 3845 5035 6341 8091
1259 2334 3997 5303 6807 8524
1552 2335 4067 5308 6987 8532
1589 2465 4075 5371 7079 8636
1602 2573 4125 5451 7126 8692

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 827914
2nd Prize Rs.7000/- 24023
3rd Prize Rs.3500/-
24520 40336 41411 42404 47504
71178 79454 80620 86191 89475
4th Prize Rs.200/-
0617 2220 2942 3358 5393 5551 6834
7971 9395 9712
5th Prize Rs.100/-
0063 0567 0971 3549 4494 4501 5111
6861 7296 9662
6th Prize Rs.50/-
0367 2050 3660 5417 6721 7721 9307
0576 2252 3673 5479 6723 7785 9357
0803 2269 3800 5601 6897 7888 9379
0876 2364 3871 5625 6904 7914 9400
0912 2369 3920 5743 6923 8032 9438
1146 2567 3923 5787 6966 8060 9683
1172 2829 4100 5914 6967 8165 9864
1371 3075 4243 5925 6995 8385 9890
1389 3104 4390 6047 7131 8421 9930
1500 3112 4442 6127 7359 8475 9959
1590 3136 4528 6524 7404 8578
1797 3202 4848 6555 7472 8608
1824 3485 5099 6613 7476 8802
1867 3582 5183 6637 7520 8945
2028 3609 5338 6666 7671 9055

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:21/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 711781
2nd Prize Rs.7000/- 40913
3rd Prize Rs.3500/-
03996 18765 22718 26421 29546
53940 60740 61647 88878 95482
4th Prize Rs.200/-
1616 3593 3792 3804 4234 4429 4939
6439 8826 9053
5th Prize Rs.100/-
0193 0492 1821 1941 3035 3419 5194
5213 6229 8127
6th Prize Rs.50/-
0139 1747 2987 4400 6097 8033 9313
0535 1782 3077 4519 6664 8095 9335
0601 1796 3107 4709 6678 8135 9342
0695 1824 3119 4781 7033 8153 9431
0719 1872 3160 4837 7115 8154 9489
0772 1999 3333 4875 7341 8230 9590
0833 2079 3367 4964 7376 8509 9623
0939 2172 3410 4982 7410 8563 9656
0942 2238 3504 5330 7412 8570 9760
1042 2351 3512 5345 7515 8718 9975
1147 2404 3789 5549 7552 8757
1208 2527 3831 5924 7668 8791
1281 2746 3911 6054 7728 8897
1347 2783 4000 6067 7756 9014
1638 2788 4086 6086 7971 9283

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 946760
2nd Prize Rs.7000/- 98264
3rd Prize Rs.3500/-
11007 11698 30058 32088 32742
34118 49444 74733 80935 82338
4th Prize Rs.200/-
2034 2614 3675 4536 4918 5965 6916
7608 7803 8391
5th Prize Rs.100/-
0217 0653 2164 2256 3689 4766 6895
7177 8058 9797
6th Prize Rs.50/-
0002 1942 3087 4822 6788 8035 9163
0187 1994 3213 4840 6792 8247 9179
0249 2292 3229 4911 6853 8615 9268
0741 2299 3330 4931 6899 8657 9504
0751 2301 3353 4999 6917 8698 9665
1139 2365 3433 5135 6994 8770 9740
1215 2385 3522 5148 7046 8796 9896
1265 2405 3747 5344 7184 8825 9932
1338 2413 3922 6142 7354 8918 9945
1352 2515 3989 6191 7493 8921 9968
1376 2643 4348 6341 7633 8962
1408 2655 4564 6400 7681 9039
1770 2815 4740 6469 7781 9048
1844 2816 4755 6708 7792 9088
1929 2909 4770 6722 7919 9120

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:21/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 739534
2nd Prize Rs.7000/- 27362
3rd Prize Rs.3500/-
18821 27445 31050 33032 39605
65217 73510 76778 81967 89450
4th Prize Rs.200/-
0196 0651 1466 1806 3351 4445 5075
5701 6089 9246
5th Prize Rs.100/-
1042 2594 4842 5629 7035 7202 8065
8329 8912 9371
6th Prize Rs.50/-
0111 2217 3629 4904 5933 6834 8724
0154 2228 3821 4930 6015 6847 8887
0382 2325 4071 4974 6046 7366 8925
0554 2377 4222 5011 6158 7518 9045
0714 2394 4267 5021 6268 7554 9163
0738 2400 4388 5125 6435 7760 9319
0975 2678 4496 5163 6451 7897 9379
1329 2699 4532 5196 6453 8059 9381
1340 2738 4560 5258 6566 8156 9881
1714 3148 4664 5283 6583 8213 9910
1850 3149 4708 5296 6603 8279
1912 3196 4711 5444 6605 8348
2016 3292 4716 5673 6616 8365
2156 3331 4768 5744 6642 8490
2181 3359 4779 5895 6657 8658

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 532666
2nd Prize Rs.7000/- 37667
3rd Prize Rs.3500/-
16404 26582 44763 47257 49571
75361 79470 83832 87120 90558
4th Prize Rs.200/-
2124 2167 2248 4817 5580 5653 6229
6691 6946 8894
5th Prize Rs.100/-
0854 2171 3203 3294 3994 4643 6650
7286 7306 7654
6th Prize Rs.50/-
0029 1362 2707 3779 6435 8335 9330
0038 1615 2731 3811 6445 8356 9539
0061 1755 2732 4048 6548 8478 9753
0259 1768 2914 4133 6559 8479 9754
0337 1811 2934 4559 6661 8514 9794
0373 1848 3005 4574 6681 8521 9797
0379 1920 3019 4693 7008 8564 9873
0676 2232 3074 4768 7067 8644 9906
0715 2250 3078 4877 7412 8711 9907
0765 2298 3139 5402 7672 8764 9998
0883 2325 3304 5607 7918 8836
1000 2478 3331 5694 8002 9032
1155 2569 3577 5913 8042 9061
1170 2639 3608 6128 8069 9148
1333 2701 3750 6258 8274 9244

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:21/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 657639
2nd Prize Rs.7000/- 81128
3rd Prize Rs.3500/-
13672 24319 35191 46407 57206
57921 68622 79741 81544 92600
4th Prize Rs.200/-
0874 1258 2275 2995 3001 4133 8853
9194 9265 9376
5th Prize Rs.100/-
0151 4212 5005 5465 6087 6112 7122
7364 7507 7972
6th Prize Rs.50/-
0140 1415 3341 4360 6292 7552 8964
0310 1536 3392 4377 6381 7558 9095
0422 1711 3438 4434 6649 7670 9122
0461 1715 3449 4584 6779 7673 9255
0496 1767 3535 4591 6809 7744 9259
0502 1876 3556 4789 6882 7890 9336
0590 1982 3612 5012 6954 7958 9478
0637 2125 3712 5358 7037 8184 9597
0802 2276 3796 5475 7086 8219 9861
0804 2278 3893 5560 7139 8308 9938
0960 2322 4016 5607 7194 8431
0968 2681 4051 5618 7197 8541
1047 2809 4062 5710 7222 8696
1262 3229 4179 5784 7319 8743
1271 3284 4257 5926 7486 8842

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 967134
2nd Prize Rs.7000/- 78891
3rd Prize Rs.3500/-
12902 23880 34289 45256 56538
67353 67796 78503 89542 91551
4th Prize Rs.200/-
0470 0744 0776 2024 2475 3971 6416
7903 9017 9863
5th Prize Rs.100/-
0861 1191 1569 1966 2666 5435 5866
7926 9547 9629
6th Prize Rs.50/-
0054 1589 3398 4806 6908 8093 9272
0163 1690 3451 5059 7168 8167 9453
0413 1895 3544 5304 7238 8183 9461
0416 1910 3552 5367 7244 8344 9499
0678 2096 3629 5558 7248 8597 9599
0721 2103 3787 5586 7271 8673 9697
0725 2112 3906 5618 7485 8874 9742
0743 2290 4128 5828 7492 8883 9787
0903 2581 4182 5850 7535 8909 9790
1070 2616 4274 5961 7587 8935 9984
1080 2665 4288 5972 7636 9032
1095 2986 4319 6030 7925 9094
1307 3227 4411 6266 7979 9138
1395 3301 4474 6524 8005 9190
1445 3378 4781 6742 8012 9266

## తెలుగు భాషలోనూ
# స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి21:** స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు శుభవార్త. ఇక నుంచి అన్ని ప్రాంతీయ భాషల్లోనూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. హిందీ,ఆంగ్లంతో పాటు మరో 13 భాషల్లోనూ ఎస్ఎస్‌సీ పరీక్షలు నిర్వహించనున్నారు. తెలుగు భాషలోనూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. భిన్న భాషలు,భిన్న సాంప్రదాయాలున్న దేశంలో ఫెడరల్ స్ఫూర్తి ఫరిడవిల్లాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన కృషికి ఫలితం దక్కింది. సిఎం కెసిఆర్ డిమాండ్ మేరకు ఇక నుంచి అన్ని ప్రాంతీయ భాషల్లో కేంద్రం పోటీ పరీక్షలు నిర్వహించనుంది. పోటీ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని గతంలో కేంద్రాన్ని సిఎం కెసిఆర్ కోరారు. 2020,నవంబర్ 18న ప్రధాని మోడీకి సిఎం కెసిఆర్ లేఖ రాశారు. రైల్వేలు,డిఫెన్స్,బ్యాంకులు తదితర కేంద్ర ప్రభుత్వ,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా చేపట్టే ఉద్యోగ నియామక పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

కేవలం హిందీ,ఇంగ్లీష్ భాషల్లో మాత్రమే నిర్వహించడం సరికాదని,భిన్న భాషలున్న దేశంలో ఆయా రాష్ట్రాల స్థానిక భాషల్లోనే పరీక్షలు నిర్వహించి, దేశ వ్యాప్తంగా నిరుద్యోగులు నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాని మోదీని చేసిన డిమాండ్‌కు కేంద్రం స్పందించింది. సిఎం కెసిఆర్ డిమాండ్ మేరకు హిందీ,ఇంగ్లీష్‌తో పాటు రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపరిచిన అన్ని భారతీయ భాషల్లో పోటీ పరీక్షలు నిర్వహించాలని,కేంద్ర స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకున్నది. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ చొరవతో కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు,వారి వారి రాష్ట్రాల్లో జరిగే గ్రూప్ 1,2,3,ఎస్ఐ,కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షల కోసం అయ్యే ప్రిపరేషన్, ఈ నిర్ణయం ద్వారా,కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది.

## మహిళా ఉద్యోగులకు మాతృత్వపు సెలవుల్ని
# యేడాదికి పెంచిన సిక్కిం ప్రభుత్వం

**గాంగ్‌టక్, జనవరి 21:** జనాభాను పెంచేందుకు సిక్కిం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు వరాల జల్లు కురిపించింది. మాతృత్వపు సెలవులను యేడాదికి పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ వెల్లడించారు. అంతేగాక మహిళా ఉద్యోగులు ప్రసవించిన తర్వాత యేడాదిపాటు వారి చిన్నారుల బాగోగులు చూడటానికి ఇంటి వద్ద ఓ ఆయాను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం 40 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న మహిళల్ని రిక్రూట్ చేస్తామని తెలిపారు. ఆయాలకు నెలకు రూ.10 వేల చొప్పున ప్రభుత్వమే ఇస్తుందన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు భారీగా పడిపోయిందని, దానిని పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సిందేనని తమాంగ్ స్పష్టం చేశారు. ఒకరికంటే ఎక్కువమంది పిల్లలను కనే మహిళా ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. సిక్కింలో ప్రస్తుత జనాభా 7 లక్షలకంటే తక్కువే.

# ఆదాయం పెంపు

≫ కార్యక్రమాల అమలుపై మౌఖిక ఆదేశాలు జారీ చేసారు. .ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో సిఎం జగన్ పలు పర్యాయాలు ప్రస్తావించారు. ఈ సందర్భంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు.రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలవరీ చేస్తున్నామన్నారు.రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు. అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందన్నారు. ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళ్లామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓగొప్ప పాలనా వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉదో ్యగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లును ఏర్పాటు చేసామన్నారు.

పోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.81వేల మంది,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా వారి తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు.వాహనమిత్ర,రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా,అమ్మఒడి,ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చోదుడు, చేయూత, కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు,ఆస్పత్రుల్లోను "నాడు,నేడు", వైస్సాఆర్ చేదోడు,జగనన్నతోడు,వైఎస్సాఆర్ ఆసరా,బడుగు వికాసం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్దితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.

బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,రాష్ట్రంలో ఆయా ప్రాంతాల నీటి ప్రయోజనాల దృష్ట్యా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి,పల్నాడు కరువు నివారణ పథకం,రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు పనులు వేగవంతం కావాలన్నారు. ఆరు ప్రాధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2,వంశధార,నాగావళి అనుసంధానం చేస్తామన్నారు.వెలుగొండ ఫేజ్-1,అవుకు టన్నెల్-2,సంగం బ్యారేజీ,నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు..రివర్స్ టెండరింగ్, జ్యూడిషియల్ ప్రివ్యూ గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష ద్వారా రూ.4వేలు కోట్లుకుపైగా ఆదా చేసామన్నారు.చదువే నిజమైన ఆస్తి,సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు, ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.రాజ్యాంగం,చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది. ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు భరోసా, చేయూత,అమ్మఒడి,ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు.పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు.ఇందులో చైర్మన్లు.డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు.అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

# 9వ నిజాంగా మహ్మద్ అజ్మత్ అలీఖాన్
## వారసుని ప్రకటించిన రాజవంశీకులు

**హైదరాబాద్,జనవరి 21 ప్రభాతవార్త** :ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ ఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్ పెద్ద కుమారుడు మహ్మద్ అజ్మత్ అలీఖాన్ అజ్మత్ జాను ఆసఫ్ జాహి రాజవంశం తొమ్మిదివ అధిపతిగా నిజాం కుటుంబ సభ్యులు ఎన్నుకున్నారు. హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బహదూర్ మనుమడు ఆజమ్ జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ము కర్రం జా బహదూర్ టర్కీలోని ఇస్తాంబుల్‌లో జనవరి 14వ తేదీన మరణించిన విషయం విధితమే.కాగా ఎనిమిదివ నిజాం ముకర్రం జా బహదూర్ తాను బతికిఉన్న సమయంలో పెద్ద కుమారుడైన మహ్మద్ అజ్మత్ అలీ ఖాన్ అజ్మత్ జాను ఆసఫ్ జాహి రాజవంశానికి తొమ్మిదివ అధిపతిగా చేయాలని తెలిపారు.

కాగా చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌లోని పట్టాభిషేకం హాల్‌లో జరిగిన సమావేశంలో శుక్రవారం రాత్రి నిజాం కుటుంబ సభ్యులు,ట్రస్టీలు కలిసి ముకర్రం జా బహదూర్ వారసుడిగా మహ్మద్ అజ్మత్ అలీఖాన్ అజ్మత్ జాను ఆసఫ్ జాహి రాజవంశం తొమ్మిదివ అధిపతిగా ప్రకటించారు.తొమ్మిదివ అధిపతిగా ఎన్నుకోబడిన మహ్మద్ అజ్మత్ అలీ ఖాన్ అజ్మత్ జా ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ ఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్,ఎస్రా దంపతుల పెద్ద కుమారుడు.

## వారం - వర్జ్యం

22-1-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాషాఢ
పాడ్యమి రా.12-49
ఉత్తరాషాఢ ఉ.7-54 త.శ్రవణం తె.06-13
వర్జ్యం ఉ.11-37 ల 01-06
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్య ప్రస్తావనలుంటాయి. ప్రయాణం లాభిస్తుంది. గృహ యోగం.

**వృషభం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**మిథునం:**కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.దుర్వ్యసనాలకు దూరంగా వుంటే మంచిది.

**కర్కాటకం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** నూతన వాహన యోగం. కుటుంబంలో ఐక్యత లోపిస్తుంది.

**ధనుస్సు:** సామాన్య ధన లాభ సూచన. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**మకరం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**కుంభం:** చోర భయం పొంచి వుంది కనుక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**మీనం:** వృత్తి కళాకారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 'ఏపి జెన్కో ప్రైవేటీకరణ విరమించాలి'

**ముత్తుకూరు(నెల్లూరు), జనవరి21, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని ఏపీ జెన్కో ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు ఆందోళన చేపట్టి నేటికి ఏడాది దాటింది.ఈ సందర్భంగా శనివారం ఉద్యోగులు,కార్మికులు జెన్కో గేటు వద్ద మానవహారం నిర్వహించారు.ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్‌చేస్తూ వారు ఆందోళన బాట పట్టారు.జేఏసి,పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు,ఉద్యోగుల ఆందోళన గమనించి ప్రభుత్వం ప్రైవేటీకరణను విరమించాలని కోరారు. త్వరలో ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే మహాపాద యాత్ర నిర్వహిస్తామని వెల్లడించారు.21వేల కోట్ల ప్రజల ఆస్తిని ఆదానీ కంపెనీకి అంకితం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.సీపిఐ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ సంవత్సరం రోజుల పాటూ ఆందోళన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

## నిగ్గు తేలుస్తాం!



### డ్రోన్‌చిత్రీకరణ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తాం: సివిఎస్‌ఒ నరసింహకిశోర్

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత భద్రతనడుమ ఉన్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంపై డ్రోన్ కెమెరా పంపి ఆలయాన్ని చిత్రీకరించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పరిశీలిస్తామని టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్ తెలిపారు.

డ్రోన్‌తో చిత్రీకరించిన వీడియో వాస్తవం కాదని ప్రకటన చేసినా, కొంతవరకు అనుమానంతో పరీక్షించనున్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడం సాధ్యంకాదని అన్నారు. అయితే శనివారం సాయంత్రానికి ఈ వీడియోఘటనపై టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**అవాస్తవాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు:**

డ్రోన్‌తో తిరుమల శ్రీవారి ఆలయాన్ని చిత్రీకరించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న వీడియో నిజం కాదని,ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి రెండుమూడు రోజుల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. శ్రీవారి ఆలయంపై ఎలాంటి విమానాలు, డ్రోన్లు తిరిగేందుకు అవకాశం లేదని, ఆగమశాస్త్రాల ప్రకారం నిషేధించబడిందని తెలిపారు ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒకసంస్థ సోషల్‌మీడియాలో వీడియోలు ప్రసారం చేస్తోందని, డ్రోన్ ద్వారా చిత్రీకరించారా?పాత ఫోటోలను మార్ఫింగ్ చేసి 3డి విధానంలోకి మార్చారా అనేది ల్యాబ్‌లో తెలుస్తుందన్నారు.

**కేసు నమోదు చేశాం: తిరుమల సిఐ జగన్మోహన్‌రెడ్డి**

తిరుమల ఆలయంపై డ్రోన్‌కెమెరాను వినియోగించి ఆలయాన్ని చిత్రీకరించారనే ఆరోపణలపై టిటిడి విజిలెన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. తదుపరి సంబంధిత వ్యక్తులపై విచారణ చేపట్టనున్నామన్నారు.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మొదటి గుండెమార్పిడి ఆపరేషన్ విజయవంతం

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో గుండెమార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం కావడంపట్ల టిటిడి అధికారులు, యాజమాన్యం ఆస్పత్రి వైద్యుల పనితీరును అభినందించారు. ఇప్పటివరకు ఆస్పత్రిలో చిన్న పిల్లలకు గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు మాత్రమే నిర్వహించారు. ఉచితంగానే టిటిడి ఈ అత్యాధునిక వైద్యసౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి వెయ్యిమంది పిల్లలకు ఆపరేషన్లు చేశారు. తాజాగా అన్నమయ్యజిల్లా చిట్వేలుకు చెందిన విశ్వేశ్వరయ్య(15)కు గ్రీన్‌ఛానల్ ద్వారా గుండెను తీసుకువచ్చి గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం చేయడంతో శనివారం ఆస్పత్రిని జెఇఒ సదాభార్గవి వైద్యులను అభినందించారు.

## పారదర్శకంగా పథకాలు అమలు: మంత్రి రోజా

**పుత్తూరురూరల్, జనవరి 21 ప్రభాతవార్త:** పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామని పార్టీలు, కుల, మతాలు చూడడం లేదని మంత్రి రోజా అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని వేపగుంట సచివాలయ పరిధిలో ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళుతూవారికి ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి సంక్షేమం అందకపోతయే ప్రసక్తే లేదన్నారు. అందుకే ఏ ఇంటికి వెళ్లినా కూడా అందరూ సంతోషంగా స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, పుత్తూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ భాస్కర్‌యాదవ్, వేపగుంట సర్పంచ్ గిరిజా ప్రసాద్, ఎంపీడీవో ఇందిరమ్మ, నాయకులు నరసింహులు, సుదర్శనం, లక్ష్మణ్‌మూర్తి, రాజా, బుజ్జి, గోపియాదవ్, వడివేలు, షణ్ముగం, దేవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు ఇంకారాని పోలీసుశాఖ అనుమతులు

### మరో పక్క ఏర్పాట్లలో టిడిపి శ్రేణులు!

**కుప్పం, జనవరి 21 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ ఈనెల 27న కుప్పం నుంచి యువగళం పాదయాత్రను లాంఛనంగా ప్రారంభించనున్న విషయం విదితమే. 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్ల మేర ఈ పాదయాత్రను నారా లోకేష్ రాష్ట్రంలోని 123 నియోజకవర్గాల్లో చేపట్టబోతున్నారు. ప్రస్తుతం యువనేత నారా లోకేష్ పర్యటనకు సంబంధించి ఉత్కంఠత నెలకొంది. ఈనెల 12వతేది తెలుగుదేశం పార్టీ శ్రేణులు నారా లోకేష్ పాదయాత్ర చేపట్టనున్న చిత్తూరు జిల్లాలో అనుమతులు కోరుతూ పలమనేరు, పూతలపట్టు పోలీసు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించారు. మరో పక్క రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య సైతం ఇదివరకే డిజిపిని కలసి నారా లోకేష్ పాదయాత్రకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో రహదారులపై ర్యాలీలు, బహిరంగసభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమల్లో తెచ్చిన జిఒ నెం 1ను ఈనెల 23వతేది వరకు హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈవిషయంగా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టు తీర్పుపై తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది. ఇదిలా ఉండగా నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి ఇంకా అనుమతులు రాకపోవడంపై దేశం శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవని, చట్టాలకు లోబడి నారా లోకేష్ పాదయాత్రకు అనుమతులు మంజూరు చేయాలని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా పాదయాత్రకు అనుమతులు పోలీసు అధికారులు ఎప్పుడి స్తారనే ఉత్కంఠత నెలకొంది. మరోపక్క నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి కుప్పంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టడంలో నిమగ్నమయ్యారు. కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు కూతవేటు దూరంలో సుమారు యాభై ఎకరాలు గల ఓ ప్రైవేట్ స్థలంలో నారా లోకేష్ బహిరంగసభకు సంబంధించి ఏర్పాట్లు చేపడుతున్నారు. సభావేదిక ప్రాంగణాన్ని జెసిబి యంత్రాలతో చదును చేస్తున్నారు. అలాగే నారా లోకేష్ పాదయాత్ర జయప్రదానికి మండల స్థాయిలో పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు.మరో పక్క పాదయాత్ర ప్రారంభం సందర్భంగా రాష్ట్రస్థాయి తెలుగుదేశం పార్టీ కీలక నేతలు, శాసనసభ్యులు, మాజీ మంత్రులు హాజరుకానున్నారు. ఏది ఏమైనా యువనేత నారా లోకేష్ కుప్పం నుంచి చేపట్టబోయే పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారబోతుందనడంలో సందేహం లేదు.

## అభ్యుదయ మూర్తి బాదం మాధవరావు ఇకలేరు

### విద్యాభివృద్ధికి అనేక సేవలు అందించిన బాదం



**పిఠాపురం,జనవరి 21, ప్రభాతవార్త :** కార్యదీక్షుడు, కృషీవలుడు అభ్యుదయవాది బాదం మాధవరావు శనివారం ఉదయం అనారోగ్యం కారణంగా కాకినాడలో ఆయన స్వగృహంలో మృతిచెందారు. బాదం మాదవరావు 1938 డిసెంబరు 25న అప్పారావు గుప్తా, అప్పలరాజు దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు.మాధవరావుకు 9 మంది సోదరులు, ముగ్గురు సోదరీమణులున్నారు.బాదం మాధవరావు తన స్వగ్రామమైనా పిఠాపురంకు, పరిసర ప్రాంతాలకు ఎనలేని సేవలు అందించారు. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు రూ.కోటి వ్యయంతో 5 ఎకరాల ఖాళీ స్థలంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల,100 సంవత్సరాలకు పైబడి శిదిలావస్థకు చేరిన శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ భవనాన్ని నిర్మించారు. అంతేకాకుండా పట్టణ పరిధిలో అనేక హిందూ దేవాలయాలను పునరుద్ధించి అవసరమైనా వసతులను ఏర్పాటు చేసారు.విద్యాభివృద్ధికి అనేక సేవలు అందించిన బాదం మాధవరావుది దాతృత్వంకు నిదర్శనం. ఆయన మృతికి సంతాపంతెలియజేస్తూ పట్టణంలో స్కూల్‌కు, గ్రంథాలయాలకు, సత్రాలకు సెలవు ప్రకటించారు.

## తై అమావాస్య భక్తులకు పండగ




భరద్వాజతీర్థంలో స్వామి అమ్మవార్లకు గంధం అభిషేకం

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం తై అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్భంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.వరాలు కురిపిస్తారు.శనివారం ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇఒ వికె సాగర్‌బాబు హాజరు కాగా స్వామి అమ్మవార్లను చక్కగా ఆలంకరించి సన్నిధి వీధి గుండా ఊరేగింపుగా భరద్వాజ తీర్థంలోని భరద్వాజేశ్వరాలయం వద్దకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని చేర్చారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలతో బోయిలు మోసుకుంటూ స్వామి అమ్మవార్లను చేర్చి అక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఉత్సవం ప్రాధాన్యతను స్థల పురాణంలో పేర్కొన్నట్లు వేదపండితులు అర్ధగిరి వివరించారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రతి ఉత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది.ఈ నేపథ్యంలో శనివారం జరిగిన తై అమావాస్య ఉత్సవంలో భరద్వాజ తీర్థంలో షోడషాభిషేకాలు నిర్వహించిన తరువాత స్వామి అమ్మవార్లను ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రతిష్టించి నైవేద్యాలు సమర్పించారు. తరువాత పట్టణంలో ఊరేగింపుజరిపారు.ఉత్సవాల్లో భాగంగా హాజరైన భక్తులకు ఆలయం తరఫున సామూహిక భోజనాల్ని అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇఒతోపాటు పట్టణప్రముఖులు హాజరయ్యారు. ఏర్పాట్లను డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, లోకేష్‌రెడ్డి,హరియాదవ్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం, పిఆర్‌ఒ వెంకటస్వామి, లక్ష్మయ్య ఎఇఇలు పర్యవేక్షించారు.ఈ సందర్భంగాలోబావిలో భక్తులసందడి చోటుచేసుకుంది. ఉత్సవం జరుగుతున్నంత సేపు కైలాసగిరి పర్వత పంక్తులు వేద మంత్రాలతో మార్మోగాయి.

## ఆలయాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### శివరాత్రి సమీక్షలో ఎమ్మెల్యే బియ్యపు




శివరాత్రి సమీక్ష తరువాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ, ఛైర్మెన్, ఇఒ

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త:** 'మాటల మాయ మాకు తెలియదు. అవసరానికి హామీలు ఇచ్చి హైదరాబాదుకు పయనమవటం మాకు చేత కాదు. మాది చేతల ప్రభుత్వం. చేసేదే చెబుతాం. చెప్పింది చేస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి' అన్నారు. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనంలో 'శివరాత్రి సమీక్షా సమావేశం' ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో జరిగింది, ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో జరిగిన చర్చల్లో ఆలయ ఇఒ వికెసాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పాల్గొన్నారు. సమావేశం తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ గతం కన్నా భిన్నంగా ఈ ఏడాది శివరాత్రి నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.గతంలో రెండు శివరాత్రులు తాము చేపట్టిన సంస్కరణలతో భక్తులు రెట్టింపు అయ్యారు. ఈ ఏడాది మరెన్నో కొత్తకొత్త అలంకారాలను చేపట్టుటకు అధికారులకు సూచించామని మధుసూధనరెడ్డి వివరించారు.

**రూ.18కోట్లతో రోడ్డు:రూ.7కోట్లతో భూగర్భ విద్యుత్ లైన్:**

శ్రీకాళహస్తి పట్టణ అభివృద్ధి దేవాలయం అభివృద్ధి ఒకదానితో ఒకటి ముడిపడి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చెబుతూ తాము కోరిందే తడవు ముఖ్యమంత్రి అనుమతులిస్తున్నారని వివరించారు. గతంలో తాము గిరిప్రదక్షిణకు సంబంధించి సిమెంటు రోడ్డు నిర్మిస్తామని చెబితే కొందరు నాయకులేదో చెబుతారులే అని నవ్వుకున్నారు.కానీ ఈ ఏడాదిలో రూ.18కోట్లతో సిమెంటు రోడ్డు నిర్మించాము. మరి కొంత మిగిలి ఉంది దానిని కూడా శివరాత్రి తరువాత నిర్మిస్తామన్నారు. అలాగే నాలుగుమాడావీధుల్లో భూగర్భ విద్యుత్ కేబుల్‌ఏర్పాటు రూ.7కోట్లతో జరుగుతున్నాయి. కైలాసగిరి రోడ్డు పక్కన ఒక్కొక్క కిలోమీటర్‌కు ఒక్కొక్క రకం పూల మొక్కలను నాటాలని ఆదేశించామన్నారు. అలాగే రోడ్డుపక్కన చక్కటి వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటుకు ఆదేశించామన్నారు. ఇక కైలాసగిరి భూముల పరిరక్షణలో భాగంగా చుట్టూ గోడనిర్మాణం చేపట్టి రక్షించుకుంటామన్నారు.మొదట గోడే దేవాదాయశాఖ మంజూరు చేసింది. అయితే రోడ్డును ప్రాధాన్యతా క్రమంలో నిర్మించామన్నారు.

**రూ.7కోట్లతో స్వర్ణముఖి ఆధునీకరణ:**

కాగా తాము గెలిచిన తరువాత స్వర్ణముఖి ఆధునీకరణ, సుందరీకరణ పనులు మహాశివరాత్రి నాటికి పూర్తి చేయాలని భావించాము. కానీ వర్షాలతో పనులు పూర్తి కాలేదన్నారు.శివరాత్రి ఆయిన తరువాత స్వర్ణముఖి నదీ తీర ప్రాంతాం సర్వాంగ సుందరంగా మారుతుందన్నారు.అంతేకాక స్వర్ణముఖి తీరాన్ని తీర్చిదిద్దుటకు ముఖ్యమంత్రిని కోరిన వెంటనే రూ.33కోట్లు మంజూరు చేసారని వివరించారు. శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరుని సన్నిధిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అందరి ఇళ్ల పండగ అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన 'రెడ్డి వివరించారు. ఈ పండగను రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

ఈసారి శివరాత్రికి ప్రత్యేకాలంకా రాలుంటాయన్నారు. ఉత్సవాల్లో సమయ పాలన, లైటింగ్, శివరాత్రి పర్వదినాన అదనపు సెక్యూరిటి, ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయని వివరించారు.ఒకసారి క్యూలైన్లో ఎంటర్ అయితే దర్శనం తరువా తనే బయటకువచ్చేవిధంగా తీర్చిదిద్దుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.

## ధర్మకర్తలే దారితప్పితే?



### శ్రీశైల క్షేత్రంలో మల్లన్న ఆదాయానికి గండి!

### కలకలం రేపుతున్న ఆడియో!

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి21,ప్రభాతవార్త:** శివ...శివా... శ్రీశైల మల్లన్న నీ చెంత ఇదేమి చోద్యం స్వామి. సేవా చేస్తామని నీవద్ద ప్రతిజ్ఞచేసి దళారుల దందాలకు తెరలేపడం ఎంత వరకు సబబు స్వామి.శ్రీశైలంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వ మా ధర్మకర్తల మండలి నియమించిందని ఆధ్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి ప్రకటిస్తూంటే అందుకు విరుద్ధంగా మల్లన్న ఆదాయంకు గండికొట్టే విధంగా అక్రమార్జనేద్యేయంగా ధర్మకర్తలతీరు దాపురించడం శ్రీగిరిక్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ధర్మకర్తల్లో ఎవ్వరి తీరు వారిది అన్నట్లుగా దేవస్థానం ఆదాయంకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించడం ఇదేక్కడి తీరు అని క్షేత్రంలో విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. ఒకరేమో టెండర్లు మా వూరి వారికి రావాలి,మరోకరెమో మొము చెప్పినవారికి ఉద్యోగం ఇవ్వాలి,మరోకరేమో మల్లన్నస్వామి పేరుతో దర్శనాలు చెయించుకోని అక్రమార్జన పోందాలి, మరోకరేమో నా రెకమెండెషన్ అమలు పరచాలి అని మల్లన్న స్వామి దగ్గర లోగుట్టు వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.ఇందుకు సాక్ష్యత్తు ఓ ఉదాహరణగా శ్రీశైలం ధర్మకర్తల మండలి సభ్యురాలు బురుగురెడ్డి పద్మజా తన దగ్గర అటెండర్‌గా వ్యవహరించే నాయక్‌తో చరవాణిలో సంభాషిస్తున్న అడియో కలకలం రెపింది. స్వామిఅమ్మవార్ల అబిషేకా దర్శనాలు చెయించుకుంటే మనకు కొంత సోమ్ము వస్తుంది కదా అనే అడియె సోషల్ మీడియోలో వైరల్‌గా మారింది.శ్రీశైలం మల్లన్న చెంత ధర్మం ప్రకారం నడచి మల్లన్న ఆదాయంకు కృషి,అబివృద్దికి నాందిపలుకుతామని చేసిన ప్రమాణాలకు తూట్లు పోడుస్తూ శ్రీశైలం దర్మకర్తల తెరచాటు అడియో లీకులపై స్థానికులను, భక్తులను కలవరపెడుతున్నాయి. ధర్మకర్తలు ఆయా విబాలల్లో తనిఖీల పెరుతో సందర్శించి దేవస్థాన ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారనే గుసగుసలు ఉద్యోగుల్లో గుప్పుమంటున్నాయి.దర్మకర్తలు సేవాభావంతో పనిచేయాల్సింది పోయి ఇటువంటి కార్యకలపాలకు పాల్పడటం గమనార్హం.శ్రీగిరి క్షేత్రంలో ఇటివలి కాలంలో ధర్మకర్తల మండలి ఆద్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి లడ్డూ తయారిలో రమారమి రూ.42 లక్షలమేర అవినీతి, అక్రమాలు జరిగాయాని వెల్లడి పరచిన నేపథ్యాంలో ఆదికాస్త మరువక మునుపే మరో వివాదం సభ్యురాలు దర్శనాల ఆదాయంపై అడియో లీకులు క్షేత్రంలో దుమారం రెపుతున్నాయి. దేవస్థానం వర్సెస్ ధర్మకర్తల మండలి లోగుట్టు వివాదాలు ఇంకేన్ని వెలుగు చూస్తాయో వెచి చూడాల్సి ఉంది.

## వైఎస్సార్సీ అసలు పార్టీనే కాదు

### జనసేన నేత నాగబాబు



కర్నూలులో నిర్వహించిన వీర మహిళల సమావేశంలో మాట్లాడుతున్న నాగబాబు

**కర్నూలు జనవరి, 21, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అసలు పార్టీనే కాదని.. దౌర్జన్యాలు, అరాచకాలకు చిరునామా అని.. జనసేన నేత నాగబాబు విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఎవరితో పొత్తులు పెట్టుకుంటుంది? ఎవరు ఎక్కడ పోటీ చేస్తారనేది.. అధినేత పవన్ ప్రకటిస్తారని స్పష్టం చేశారు. పవన్‌పై పోటీ చేస్తానన్న అలీ వ్యాఖ్యలపై స్పందించడం.. దండగని అన్నారు. కర్నూలులో నిర్వహించిన వీర మహిళల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కర్నూలులో జనసేన పార్టీ వీర మహిళలు మరియు జన సైనికుల సామూహిక సమావేశంలో హాజరైన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు నాగబాబు, చిలకం మధుసూదన్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టీసి వరుణ్, పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింత సురేష్ బాబు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రేఖ గౌడ్, రాయలసీమ వీర మహిళ ప్రాంతీయ కమిటీ సబ్యురాలు హసీనా బేగం, జనసేన నాయకులు హర్షద్, చల్ల వరుణ్, తేన రాజు ,మల్లయ్య, వెంకప్ప, లక్ష్మన్న, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి విధానంతో ముందుకు వెళ్తున్నారన్నది పవన్ త్వరలోనే చెబుతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50:50 ఎన్నికల్లో పోటీ చేసే చాన్స్ ఉందనిచెబుతున్నారుగా... అనేప్రశ్నకు.. నాగబాబు.. ముందు అవ్వాలిగా, ఎలయన్స్ నుంచి సమాచారం వస్తే కదా ఎవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్నది తెలుస్తుంది..దాని గురించి మాట్లాడుకోవాలి.. ఏమీ సమాచారం రాకముందే మనం కానీ, నేను కానీ మాట్లాడుకోవడం కరెక్ట్ కాదన్నారు.

## ఫ్లెక్సీల నిషేధంతో లక్షలాది మంది రోడ్డున పడ్డారు

### ఇచ్చిన సడలింపులు, హామీలైనా నెరవేర్చండి : నారా లోకేష్



**మంగళగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసమంటూ ప్రత్నామ్నాయం చూపకుండా ఫ్లెక్సీలు నిషేధం విధించడంతో లక్షలాది మంది కుటుంబాలతో నడిరోడ్డున పడ్డారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు.ప్రింటింగ్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యజమానులు, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఫ్లెక్సీలు తయారు చేసే యూనిట్లపై ఆధారపడి జీవిస్తున్న వారితో కనీసం చర్చించకుండా ఆగమేఘాలగా ఫ్లెక్సీలపై నిషేధం విధించినట్లు జీవో నెంబర్ 65 తీసుకురావడం అనాలోచిత చర్యేనన్నారు.లక్షలాది మంది జీవనం ప్రశ్నార్థకమై ప్రభుత్వ పెద్దలకు తమ గోడు వెళ్లబోసుకోగా సడలింపులతోనూ, కొన్ని హామీలిస్తూ జీవో నెంబర్ 75విడుదల చేశారని, సర్కారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే సడలింపు గడువు ముగిసిపోయిందని, ఫ్లెక్సీ పరిశ్రమలపై ఆధారపడిన లక్షలాది మంది బతుకులు త్రిశంకుస్వర్గంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఫ్లెక్స్ ప్రింటర్‌ను క్లాత్ ప్రింటర్ మిషన్‌గా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీ మరచిపోవడంతో బ్యాంకర్లు లోన్లు ఇవ్వడం లేదన్నారు. ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని, మిషన్లు అప్‌గ్రేడ్‌కు అవకాశం లేదని,ఇటువంటి పరిస్థితుల్లో నిషేదానికి మరింత సమయం ఇవ్వాలని కోరుతున్న ఫ్లెక్స్ యూనియన్ డిమాండ్‌ని సానుకూలంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు.మానవతా దృక్పథంతో ఆలోచించి మీరిచ్చిన హామీ మేరకు మిషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవడానికి బ్యాంకు రుణాలు ఇప్పించి,ఫ్యాబ్రిక్ క్లాట్ అందుబాటులోనికి తెప్పించి దీనికి తగిన శిక్షణిచ్చిన తర్వాతే ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం విధిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు.

## అక్రమాలను బైటపెడితే అరెస్టు చేస్తారా?

### తప్పు చేయకపోతే భయమెందుకు?: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పోలీసులను అడ్డంపెట్టుకొని అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు చేసి ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో కనగానపల్లి మండలం తూంపల్లెలో మంత్రి ఉషశ్రీ చరణ్ రిసార్టు నిర్మిస్తున్న ప్రాంత పరిశీలనకు టిడిపి పిలుపునిస్తే నాయకులను గృహనిర్భంధాలకు పాల్పడటం అమానుషం అన్నారు. కళ్యాణదుర్గాన్ని కబ్జాల నగరంగా మార్చారు. సాక్షాధారాలతో సహా మంత్రి అవినీతిని భయటపెట్టిన టిడిపి నాయకులను అక్రమ అరెస్టులుచేస్తారా? అని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే ఎందుకు భయపడాలి? అక్రమ అరెస్టులు చేయించారంటే తప్పుచేశారని ఒప్పుకున్నట్లే? అని ధ్వజమెత్తారు.

ప్రజాధనాన్ని దోచుకునే హక్కు వైఎస్సార్సీ నాయకులకు ఎవరిచ్చారు? రాత్రింబవళ్లు కష్టపడుతున్న రైతులకు నీళ్లు ఇవ్వడం చేతగాదుకానీ స్విమ్మింగ్ ఫూల్స్‌కు మాత్రం నీళ్లు ఇస్తారా? అని గట్టిగా నిలదీశారు.రైతుల త్యాగాలను సొమ్ము చేసుకుంటున్న మంత్రిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

ఇక జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ఉన్న అగ్నిమాపక కేంద్రాలు ఇప్పటికీ పాత కాలపు పద్ధతులనే అనుసరిస్తుండడంతో ప్రమాదాలు జరిగిన సమయంలో వెంటనే వాటిని నిలువరించలేకపోతున్నాయి. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు అగ్నిమాక విభాగం అధికారులది కీలకపాత్ర అనడంలో సందేహం లేదు. అయితే అగ్నిమాకవిభాగం నేటికీమారిన కాలానికి అనుగుణంగా విదేశాల్లో వున్నట్లుగా సాంకేతికతను అందిపుచ్చుకోలేకపోతోంది. ఉదాహరణకు తీసుకుంటే మంటలను ఆర్పేందుకు నీటితో పాటు గ్యాస్‌నుకూడా వాడడం ఇటీవలకాలంలో బాగా పెరిగింది. ఈ తరహాయంత్రాలు హైదరాబాద్‌లో ఒక్కటే వుండడం అదికూడా తరచూ మొరాయిస్తుండడంతో భారీ ప్రమాదాలు సంభవించినపుడు ఈవిభాగం అధికారులకు ఎటూపాలు పోవడంలేదు. హైదరాబాద్ వంటినగరంలో గ్యాస్‌తో మంటలను ఆర్పేయంత్రాలు కనీసంపదైనా వుండాలని అధికారులంటున్నారు. ఇవి కాస్త ఖరీదైనవే అయినా మారినపరిస్థితుల్లో ఇవిఎంతగానో ఉపయోగకరంగావుంటాయని వారంటున్నారు. ఈ విషయంలో నిధులలేమి అగ్నిమాపక విభాగాన్ని పీడిస్తోంది. ఇక అగ్నిమాపక యంత్రాలకు వెంటవెంటనే నీటిని సమకూర్చుకోవడం కూడా కష్టంగా మారుతోంది. గతంతో పోలిస్తే వాటర్ వర్క్స్ విభాగంనుంచి నీటినితీసుకునే వెసులుబాటువున్నా వాటర్‌వర్క్స్ రిజర్వాయర్లు దూరంగా వుండడం, చాలా సమయాలలో అనుమతులు ఆలస్యమవుతుండడం సమస్యగా మారుతోంది. నగరంలో ఇప్పుడున్నఅగ్నిమాపక కేంద్రాలకు తోడుగా మరో 30 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిపుణులు కోరుతున్నారు. అలాగే వసతుల్లేని గోదాములు నగరంలో ఆరువేలకు పైగా వుండడం విచిత్రంగా పేర్కొనాలి. ఇదే సమయంలో అగ్నిమాపకకేంద్రాలలో సిబ్బంది కొరత తీవ్రంగా వుంది. వీటిని వెంటనే భర్తీ చేసి అదనపు సిబ్బందిని మంజూరు చేయడం వల్ల అగ్ని ప్రమాదాల సమయంలో వేగంగా స్పందించేందుకు వీలుంటుందని ఆయా ప్రాంతాల ప్రజలు అంటున్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న అగ్ని ప్రమాదాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. జనావాసాల మధ్య టింబర్, రసాయన డిపోలు, స్క్రాప్ గోదాములు, బాణా సంచా దుకాణాలు, ఫ్యాక్టరీలు పెద్ద సంఖ్యలో వుండడం, వీటికి ఆనుకుని అనేక మార్కెట్లు నెలకొనడంతో చిన్నపాటి ఘటనలు కూడా భారీ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇదివరకు అగ్నిప్రమాదం అంటే చిన్నపాటి ఆస్తి నష్టం వరకే వుండగా నేడు పదుల కోట్ల రూపాయల ఆస్తినష్టంతో పాటు పదులసంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితి నెలకొంది. 2002లో బేగంబజార్‌లో ప్రధాన రహదారిపై గల శాంతిఫైర్ వర్క్స్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో 13 మంది మరణించిన ఘటన మొదలుకొని తాజాగా రాంగోపాల్‌పేట్‌లో జరిగినభారీ అగ్ని ప్రమాదం వరకు నగరంలో అనేక ఉదంతాలు ఆయా ప్రాంతాల ప్రజలను భయకంపితులను చేయగా ఎన్నో కుటుంబాల్లో విషాధాన్ని నింపాయి. హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు ప్రతీయేటా పెరుగుతూనే వుండడం ఒక ఎత్తయితే బేగంబజార్, బోయిగూడ, రూబీ హోటల్, రాం గోపాల్ పేట్ తరహాలో భారీ ఘటనలు తరచూ జరుగుతున్నా వీటిని నివారించలేకపోవడంలో సర్కారీ విభాగాలు వైఫల్యం చెందడం మరోఎత్తుగా చెప్పాలి. హైదరాబాద్ వరకు వస్తే గడచిన 10 నెలలో మూడు భారీ అగ్ని ప్రమాదాలు సంభవించగాఈ దుర్ఘటనల్లో 22 మంది దుర్మరణం చెందారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ ఇప్పుడు అంతర్జాతీయ నగరంగా రూపాంతరం చెందుతోంది. నైజాం నవాబుల కాలం నుంచి అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మరింతవేగంగా దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ముఖ్యంగా దేశ, విదేశాలకు చెందిన లక్షలాది మంది విద్యాధికులకు ఐటి రంగంలో ఉపాధి కల్పిస్తున్న హైదరాబాద్ నగరం నేడు ప్రపంచంలోని అగ్రనగరాలలో ఒకటిగావుంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన లక్షలాదిమంది వలసకూలీలకు కూడా భాగ్య నగరం కూడు, గుడ్డ అందిస్తూ నీడనుకూడా ఇస్తోంది. దేశంలోని ఇతరనగరాలతో పోలిస్తే హైదరాబాద్ నగరం వాతావరణం సమతుల్యంగా వుండడం, తాగునీటి కొరతలేకుండా వుండడం, శాంతిభద్రతల సమస్యలు లేకపోవడం వంటి అంశాలు భాగ్యనగరానికి బాగా కలిసివచ్చిన అంశం. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర జనాభా నాలుగు కోట్లమంది కాగా హైదరాబాద్‌తోపాటు శివార్లలో సుమారు కోటీ 75లక్షల మంది నివసిస్తున్నారు. ఇదే సమయంలో నిత్యం 25 లక్షల మంది ఇక్కడ రాకపోకలు సాగిస్తున్నారు. నగరంలో వందలసంఖ్యలో ఐటి



కంపెనీలతోపాటు వేలసంఖ్యలో ఫ్యాక్టరీలు వుండడంవల్ల విద్యాధికులతో పాటు వలసకూలీలకు ఉపాధి లభిస్తోంది. ఇదే సమయంలో అసంఘటిత రంగంలోవున్న టింబర్ డిపోలు, స్క్రాప్ గోదాములు, బాణా సంచాదుకాణాలు వేలసంఖ్యలో వుండగా వీటిలోనూ లక్షలమంది ఉపాధి పొందుతున్నారు. ఇందులో టింబర్ డిపోలు, స్క్రాప్ గోదాముల వరకువస్తే ఇవిఇప్పట్లో ఏర్పాటైనవి కావని చెప్పాలి. స్వాతంత్ర్యం రాక ముందు ఇప్పటి రాణిగంజ్ వద్ద రైలుపట్టాల పక్కనకొన్ని టింబర్ డిపోలుండేవి. అప్పట్లో బొగ్గుతో నడిచే రైలు ఇంజన్లు వుండడం, వీటిలో బొగ్గునింపే సమయంలో నిప్పురవ్వలుఎగిసిపడి రాణీగంజ్‌వద్ద రైలుపట్టాల పక్కనే గల టింబర్ డిపోలలో అనేకమార్లు అగ్నిప్రమాదాలు సంభవించి పెద్దఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి. దీంతో డిపోల వ్యాపారులు నాటి పాలకులతో తమసమస్యలను చెప్పుకోగా అప్పట నైజాంసర్కారు రైలుపట్టాల పక్కన వున్నటింబర్ డిపోలను ఇప్పటి బోయిగూడ వద్దగల ఖాళీస్థలానికి తరలించింది. అప్పట్లో బోయిగూడవద్ద ఏర్పాటైన టింబర్ డిపోలు నేటికీ ఎలాంటి మౌలిక వసతులు లేక కొనసాగుతుండగా, వాటి పక్కన స్క్రాప్ దుకాణాలు కూడా వెలియడం గమనార్హం. నగరంలో మొత్తంమీద 6200వరకు టింబర్, స్క్రాప్ డిపోలున్నట్లు అధికారుల అంచనా. ఇది పదివేలకు పైగా వుంటుందని అనధికారవర్గాలు చెబుతున్నాయి. ఇకవీటితోపాటు వెయ్యివరకు వున్న చిన్నాపెద్ద బాణాసంచా దుకాణాలు, పదివేలకుపైగా వున్న ఫ్యాక్టరీలు, అంతకు రెట్టింపు సంఖ్యలో నగరం మధ్యన అక్రమబహుళ అంతస్తుల భవనాలలో ఏర్పాటైన వాణిజ్య సంస్థలు వీటికి అదనంగా చెప్పాలి. నిబంధనల ప్రకారం పారిశ్రామికవాడలతోపాటు గోదాములు, డిపోలలో అగ్నిప్రమాద నివారణకు పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సి వున్నా ఎక్కడా ఈఏర్పాట్లు కానరా వడం లేదనేది బహిరంగరహస్యమే. ఇరుకైన చోట్ల గోదాములు, డిపోలు, బాణాసంచా దుకాణాలు, ప్రమాదకర రసాయనాలు కలిగిన వాణిజ్యసంస్థలు వుండడం, వీటిపక్కనే కాలనీలు, మార్కెట్లు వుండడంతో అనుకోని ప్రమాదం ఏదైనాజరిగితే దానికి బాధ్యులెవరన్న దానికి సర్కారీవిభాగాలే సమాధానం చెప్పాలి. ఉదాహరణకు రాంగోపాల్‌పేట్‌లోగల మినిస్టర్స్ రోడ్డుపైగల ఓఅంతస్తుల భవనంలో గురువారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదాన్నే తీసుకుంటే ఈప్రమాదంలో చెలరేగిన మంటలను ఆర్పేందుకు అగ్నిమాపకశాఖ అధికారులకు 12గంటల సమయం పట్టింది. ఇదే సమయంలో నగరంలోని అన్ని ఫైర్ స్టేషన్లకు చెందిన ఫైరింజన్లను ఇక్కడవాడారు. ఇదే సమయంలో ఈ ప్రమాదం కారణంగావెలువడ్డ పొగకారణంగా చుట్టుపక్కనగల పలుబస్తీల ప్రజలను ఖాళీచేయించాల్సి వచ్చింది. ఇదే ప్రాంతంలోని కిమ్స్ ఆసుపత్రిలోని రోగులు సైతం ఇబ్బందులకుగురయ్యారు. రాంగోపాల్‌పేట్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటల తీవ్రతపెరగడానికి, గంటల తరబడి నల్లటి పొగ సమీపంలోని బస్తీలను కమ్మేయడానికి ప్రమాదం జరిగిన వాణిజ్యసంస్థలో పెట్రోకెమికల్స్, ప్రమాదకర రసాయ నా లు నిలువుండడం కారణంగా తేలింది. వాస్తవానికి టింబర్, స్క్రాప్ డిపోలు, రసాయనాలు, పెట్రోకెమికల్స్ వంటి వస్తువులు కలిగివున్న సంస్థలకు విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. వీటివల్ల అనుకోని ప్రమాదంసంభవిస్తే దీని తీవ్రత ఎక్కువగా వుండే వీలుండడంతో విశాలమైన ప్రాంతాల అవసరం వుంది.

నగరంలోని ప్రముఖ వాణిజ్యమార్కెట్‌లలో ఒకటిగా వున్న ఉస్మాన్‌గంజ్ మార్కెట్, బేగంబజార్, మలక్‌పేట్‌మార్కెట్, సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లలో గతంలో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. బేగంబజార్‌లో వున్న అనేక బాణాసంచా దుకాణాలలోనూ అనేకమార్లు అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఇందులో 2002లో శాంతి ఫైర్ వర్క్స్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 12 మంది మరణించడం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇటువంటి దుర్ఘటనే గత సెప్టెంబర్ నెలలో సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్‌లో జరిగి ఎనిమిది మంది మరణించారు. ఈఘటనల తరువాత నగరంలో ఇరుకుగా వున్నచోట్ల మండే స్వభావం కలిగిన వస్తువులు కలిగి వున్న గోదాములు వుండకుండా చూడాలని అధికారులు నిర్ణయించినా ఇది ఆచరణలో అమలుకాలేదు. నిబంధనల ప్రకారం బాణాసంచా దుకాణాలు, గోదాములు, మండే స్వభావం కలిగిన రసాయనాలు వుండే గోదాములకు విశాలమైన ప్రదేశం వుండాలి. కానీ నగరంలో ఇవి ఎక్కడా లేవనిచెప్పాలి. ఈ విషయంలో బల్దియాతో పాటు పోలీసు విభాగాలు ఏంచేస్తున్నాయనే దానికి సమాధానం లేకుండా పోయింది. ఒక్క బాణాసంచా దుకాణాలు, మండే స్వభావం కలిగిన రసాయనాలు వుండే గోదాములే కాదు టింబర్ డిపోలు, స్క్రాప్ గోదాముల్లోనూ ఇటువంటి పరిస్థితులే వున్నాయంటే అతిశయోక్తికాదు. హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో స్క్రాప్ దుకాణాలు, గోదాముల్లో తరచూ పేలుళ్లు జరుగుతూ ఒకరిద్దరు మరణించడం పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం వీటికి ప్రతీయేటా లైసెన్స్ రెన్యూవల్ చేయాల్సి వుంది. రెన్యూవల్ సమయంలో అన్ని విభాగాల అధికారులు ఒకటికి పదిమార్లు తనిఖీ చేశాకే ఎన్ఓసి జారీ చేయాల్సి వుంది. కానీ నగరంలోని ఏ గోదాములోనూ కనీస మౌలిక వసతులు లేకపోయినా ప్రతీ ఏడాది లైసెన్స్ మాత్రం ఠంచనుగా రెన్యూవల్ అయిపోతుంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందనేది అందరికి తెలిసిందే. మామూళ్ల మత్తులో అందరు అధికారులు అంతా ఓకే....అనేస్తున్నారని ఆయా ప్రాంతాల ప్రజలు చెప్పుకుంటున్నారు. ●

# 'ఉచిత' మాయ!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల వేడి పెరుగుతోంది. కాంగ్రెస్, బిజెపి, స్థానిక పార్టీలు సహా అన్ని రాజకీయ పక్షాలకు చెందిన నేతలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. కొత్తకొత్త ప్రణాళికలతో ప్రజల ముందుకు వస్తున్నారు. తాము ప్రకటించేదేదైనా ఇతర పార్టీలకంటె భిన్నంగా, గొప్పగా ఉండాలన్నదొక్కటే వారి తాపత్రయం. ఒకరు పది అంటే మరొకరు 20అనడం, వారు గోడ ఎక్కిస్తామంటే వీరు చెట్టెక్కిస్తామనడం. ఎవర్ని చూసినా కనిపిస్తున్నది ఇదే. సాధ్యాసాధ్యాలను పక్కనపెట్టి, సమాజానికి కలిగే ప్రయోజనాలను విస్మరించి, ఆకర్షణీయంగా ప్రకటనలు చేయడం ఒక్కటే అందరిలో కనిపిస్తోంది. తాజాగా కర్ణాటకలో కాంగ్రెస్, బిజెపిలు చేస్తున్న ప్రజాకర్షక ప్రచారం చూస్తుంటే స్వర్గాన్ని నేలకు దింపుతున్నట్లే అనిపిస్తుంది. గతవారం మూడు ఈశాన్య రాష్ట్రాలు మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూలు విడుదల కావడంతో, కర్ణాటకలోనూ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఈ రాష్ట్రంలో ఎన్నికలకు మరో మూడు నెలల వ్యవధి ఉందికానీ, నేతలు ప్రచారంలో పోటీలుపడడం మొదలుపెట్టేశారు. అధికారం నిలబెట్టుకోవాలని బిజెపి భావిస్తుంటే గత వైభవాన్ని తిరిగిపొందాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ పోటీలో రెండు పార్టీలవారుఉచితమో, అనుచితమో పట్టించుకొనకుండా, 'ఉచిత' ప్రకటనలు మాత్రం హోరెత్తించేస్తున్నారు. హామీలు ఎంతవరకు వెళ్తున్నాయంటే స్వర్గంలోకూడా సీట్లు రిజర్వు చేయిస్తామనేంతవరకు ఆశలు కల్పిస్తున్నారు. ఏదోవిధంగా ఓట్లను ఆకర్షించడం అన్నదొకటే వాటి లక్ష్యం. చివరికి ఆ హామీలను బడ్జెట్‌లో కూడా చేరుస్తామంటూమరో అడుగు ముందుకు వేశారు ముఖ్యమంత్రి బొమ్మయ్. ఇంటి క్షేమాన్నినిరంతరం కాంక్షించేగృహిణులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందనీ, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడం కోసం వారందరికి ఆర్థికసహాయం అందిస్తామనీ, ఫిబ్రవరి 17నఅసెంబ్లీకి సమర్పించే బడ్జెట్‌లో దానికి అవసరమైన నిధులు కూడా కేటాయిస్తామనీ ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడంతో కాంగ్రెస్‌లో కంగారు మొదలయింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీప్రకారం ప్రతి గృహిణికి దాదాపు మూడువేల రూపాయలు ప్రతినెల లభించే సూచనలున్నాయి. అంటే గృహిణులు తమచిల్లర ఖర్చులకు ఇక భర్తపైనో, కుమారులపైనో ఆధారపడనక్కరలేదన్నమాట. గృహిణుల ఓట్లు ఆకర్షించడానికి ముఖ్యమంత్రి పెద్ద ఎరనేవేశారు. ఆయన ఆ ప్రకటన చేయగానే కాంగ్రెస్‌అగ్రనేత ప్రియాంకగాంధీ కర్ణాటక ప్రచారానికి వచ్చి, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి గృహిణికి నెలకు రెండువేల 'బహుమతి'గా ఇస్తామంటూ ప్రకటించారు.



ప్రియాంక గాంధీ

ప్రభుత్వం ప్రకటించిన సాయం అమలైనా, కాంగ్రెస్ ప్రకటించిన 'బహుమతి' అమలైనా సంవత్సరానికిదాదాపు45వేలకోట్ల రూపాయలు ఖర్చవుతుందని ఆర్థిక నిపుణుల అంచనా. అంటే అంతటి భారీ మొత్తం అనుత్పాదక కార్యక్రమాల ప్రవాహంలో కొట్టుకుపోతుందన్నమాట. ఓపక్క ఉచితాలుఅలా ప్రకటించవద్దని ప్రధాని మోడీ, సుప్రీంకోర్టు కూడా చెబుతుంటే, సాక్షాత్తుముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత ఆ ఉచితాలే అనూహ్యమైనరీతిలో ప్రకటించడం విచిత్రంగా కనిపిస్తుంది. తమను గెలిపిస్తే రాష్ట్రంలోని అన్నికుటుంబాలకు 200యూనిట్లవిద్యుత్ ఉచితంగా ఇస్తామంటూ కాంగ్రెస్ మరోవాగ్దానంకూడా చేసింది. కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే గృహిణుల ఖాతాల్లోకి సంవత్సరానికి 24వేల రూపాయలు అలా జమ అయిపోతాయన్నమాట. గృహిణుల ఓట్లను ఆకర్షించడంలో సఫలమైతే, ఆగృహిణి ఓటుతోపాటు ప్రతి కుటుంబం నుంచి మరో రెండు, మూడు ఓట్లు కూడా తమ ఖాతాలోపడే అవకాశం ఉంటుందనే అంచనాతో కావచ్చు. అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా ఈ వినూత్న ఆకర్షణపథకానికి తెరతీశాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల సాధించిన విజయం కాంగ్రెస్‌లో మరింత ఉత్సాహాన్ని పెంచినట్లుగా ఈ ప్రచార్భాటాన్ని చూస్తే అర్థమవుతుంది. ' నా నాయకి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించి కాంగ్రెస్ ఈ ఉచిత హామీలు ఇచ్చుకుంటూవెళ్తోంది. 'మహిళా సాధికారత' అనే చక్కని పేరు పెట్టి దానికింద ఇలాంటి సంక్షేమ పథకాలను వారు ప్రకటించడం గమనించవలసిన అంశం. మహిళలు వారికాళ్లపై వారు నిలబడేట్లు చేయగలిగితే ఎవరైనా హర్షిస్తారు. వారికోసం ప్రకటించిన 33శాతం రిజర్వేషన్లు చట్టసభల్లోకూడా అమలు చేస్తే అంతా సంతోషిస్తారు. కానీ అతి ముఖ్యమైనవన్నీ వదిలేసి ఈ 'ఆకర్షణ' పథకాలు మాత్రమే ప్రకటించడం చూస్తే వాటివల్ల సాధికారత ఎలా సాధ్యమవుతుందో అంతుపట్టని విషయం. ఇక విద్యార్థులకు ముఖ్యంగా స్కూలు పిల్లలకు కూడా ట్యాబ్‌లు పంపిణీ చేయడం, మొబైల్‌ఫోన్లు పంపిణీ చేయడం మరింత విస్తుగొలుపుతుంది. ట్యాబ్‌లకు అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉన్నా భారీసంఖ్యలో వాటిని తెప్పించి ఇస్తుంటారు. కమిషన్లు ఆశించి అటువంటి పథకాలు రచిస్తారో, లేక విద్యార్థులకు నిజంగా ప్రయోజనమో అర్థంకాని విషయం. విద్యార్థులకు సంవత్సరమంతా వారికవసరమైన నోట్‌పుస్తకాలు ఉచితంగా సరఫరాచేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కానీ వాటికంటె ట్యాబ్‌లకే నాయకులు ప్రాధాన్యం ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అన్నభాగ్య, క్షీరభాగ్య అంటూ మరికొన్ని ఉచిత పథకాలను కూడా ప్రియాంక గాంధీ ప్రకటించారు. ఉచిత పథకాలను ఇలా ప్రకటిస్తూ వెళ్తే చివరికి అన్ని ప్రభుత్వ సర్వీసులు ఉచితాలయిపోతాయి. ఆ భారమంతా మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఎందుకంటే ఏ నాయకుడుగాని, ఏ పార్టీగాని తమ సొంత డబ్బు ఒక్క పైస కూడా ఏ పథకానికి ఖర్చు చేయరు కదా! అటువంటప్పుడు ప్రజలకు రెండు ఇచ్చినాలుగు తీసుకోవడమే అవుతుంది. ఈ ఉచితాలు ముదిరితే ఎన్ని సమస్యలకైనా దారితీస్తాయి. ●

# ఎన్నికలకు ముందే 'కివీస్'కు కొత్తప్రధాని!

న్యూజిలాండ్

**గన్ని మోహన్**

ద్వీపకల్పదేశంగా ఉన్న న్యూజిలాండ్‌లో రాజకీయ అస్థిరతనుంచి గట్టెక్కేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. ఐదేళ్లపదవీకాలం పూర్తిచేసుకుంటున్న తరుణంలోనే సంస్కరణల పరంగా ముందుకుపోవాల్సిన తరుణంలో ప్రస్తుత ప్రధానిజెసిండా ఆర్డర్న్ రాజీనామా అక్కడిపాలకులను కుదిపేసింది. 37 ఏళ్లవయసులోనే ప్రధానిగా పదవినిచేపట్టిన సమర్థవంతంగాపాలన అందించిననేతగా జెసిండాకు పేరుంది. పార్టీ వార్షిక సమావేశంలో జెసిండా తననిర్ణయాన్ని ప్రకటించడంతో అధికార లేబర్‌పార్టీ ఇపుడు కొత్తనేతను అన్వేషించుకునేపనిలో పడింది. కేంద్ర వామపక్ష సామాజిక సమీకరణాలతో ప్రజాస్వామ్యబద్ధంగా నడిచేపార్టీగా లేబర్‌పార్టీకిపేరుంది. ఇపుడు జెసిండా కూడా ఆపార్టీ ప్రతినిధిగానే ప్రధానిగాకొనసాగారు. అయితే 2023లో జరిగే ఎన్నికల్లో జెసిండా నేతృత్వంలోని లేబర్‌పార్టీ ప్రధాన ప్రతిపక్షం నేషనల్ పార్టీకంటే కొంత వెనుకబడింది. దేశాన్ని సంస్కరణల దిశగా నడిపించాలని ఆదేశ ప్రజలు కోరుకుంటున్నారు. అయితే సంస్కరణలకు ఇది సమయంకాదని అందువల్ల ఎన్నికలకు ముందుగానే తాను రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నట్లు జెసిండాప్రకటించారు. వాస్తవానికి ఆమె పదవీకాలం వచ్చేనెల ఏడవతేదీవరకూ ఉంది. ఎన్నికలు ముగిసి కొత్తప్రధాని వచ్చేంతవరకూ తాను కొనసాగుతానని చెప్పిన జెసిండా స్థానంలో ఇపుడు కొత్తప్రధాని అభ్యర్థిగా జెసిండా కేబినెట్‌లోని విద్యామంత్రి క్రిస్ హిప్కిన్స్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. జెసిండా స్థానంలో 44 ఏళ్ల హిప్కిన్స్ లేబర్‌పార్టీ సహచరుల నుంచి మద్దతు కూడగడుతున్నారు. అయితేఇది కేవలం లాంఛనప్రాయమేనని ప్రధానిగా ఎన్నిక ఖాయమన్న వార్తలు కూడా ఉన్నాయి. అధికార బదిలీ రానున్న కొద్దిరోజుల్లోనే జరిగిపోతుందన్న భావనలో లేబర్‌పార్టీ ఎంపీలున్నారు. రాజధాని వెల్లింగ్టన్‌కు సమీపంలోని కుగ్రామంలో పుట్టిపెరిగిన హిప్కిన్స్ ప్రధానిగా బాధ్యతలుచేపట్టడం తనకెంతో గర్వకారణమని, దేశ ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా వ్యవహరిస్తానని చెప్పుకొచ్చారు. హిప్కిన్స్‌తోపాటు లేబర్‌పార్టీలో మరికొందరి పేర్లు వచ్చినా వీరంతారేసులో వెనుకబడినట్లు స్పష్టం అయింది. సార్వత్రిక ఎన్నికలకుముందు హిప్కిన్స్ పదవి చేపడితే ప్రధానిగా కేవలం ఎనిమిది నెలలు మాత్రమే ఉంటారు. అభిప్రాయసేకరణతో లేబర్‌పార్టీ ప్రధానప్రతిపక్షంకంటే వెనుకబడటంతో ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ తప్పదన్న భావన లేబర్‌పార్టీలో వ్యక్తం అవుతోంది. నేషనల్‌పార్టీ కన్సర్వేటివ్స్ పార్టీగాపేరుంది. కరోనావైరస్ ఉధృతి ఉన్నకాలంలో హిప్కిన్స్ పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. 37ఏళ్లవయసుతో ప్రపంచంలోనే అత్యంత పిన్న వయసు ప్రధానిగా పేరు తెచ్చుకున్న జెసిండా కరోనా కట్టడి, సామూహిక కాల్పుల ఉదంతంపై అమలుచేసిన కార్యాచరణతో తన సమర్థ తనుచాటుకున్నారు. అయితే ఆమెకు రాజకీయ వత్తిళ్లు ఎక్కువయ్యాయి. అమెకు ఎక్కువగా ప్రాణహాని హెచ్చరికలు కూడా అందాయి. పెరుగుతున్న ఒత్తిడి కారణంగా నేరాజీనామాచేసిన జెసిండాస్థానంలో ఇపుడు హిప్కిన్స్ వస్తున్నారు. విద్యాశాఖతోపాటు పోలీస్, పౌరసేవల విభాగాలను కూడాపర్యవేక్షించిన హిప్కిన్స్ అధికారసభాపక్షనేతగా కొనసాగారు. రాజకీయంగా వచ్చే సమస్యలకు ట్రబుల్‌షూటర్ అన్న పేరుంది. ఇతరప్రజాప్రతినిధులు సృష్టించే సమస్యలనుంచి పార్టీని గట్టెక్కించడంలో హిప్కిన్స్ సమర్థుడన్న పేరుంది. 15ఏళ్లుగా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న హిప్కిన్ ఇపుడు ప్రధాని పదవికి అన్నివిధాలా అర్హుడని లేబర్‌పార్టీ భావిస్తోంది. ఎన్నికల సంవత్సరంలో కొత్త బాధ్యతలుచేపడుతున్న హిప్కిన్స్ ముందు అనేకసవాళ్లున్నాయి. న్యూజిలాండ్‌లో నిరుద్యోగం 3.3శాతంమాత్రమే. కానీ ద్రవ్యోల్బణం మాత్రం 7.2శాతంగా ఉంది. కివీస్



క్రిస్ హిప్కిన్స్

రిజర్వుబ్యాంకు బెంచ్‌మార్క్ వడ్డీరేట్లను 4.25 శాతానికిపెంచింది. ద్రవ్యోల్బణం కట్టడిచేయడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధానలక్ష్యం. కట్టడిచేయలేని పక్షంలో ద్వీపకల్పదేశం ఆర్థిక మాంద్యంలోకి వెళ్లకతప్పదని ఆర్థికనిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్తప్రధాని క్రిస్ హిప్కిన్స్‌కు ఇపుడు దేశ ఆర్థికవ్యవస్థను చక్కబెట్టడమే ప్రధాన కర్తవ్యం. అంతేకాకుండా ఎన్నికల సంవత్సరం కావడంతోప్రజలను అంటే ఓటర్లను లేబర్‌పార్టీవైపు ఆకర్షితులనుచేసేందుకు అవసరమైన కార్యాచరణను కూడా సిద్ధంచేయాలి. మరోవైపు పెరుగుతున్న ప్రతిపక్ష ప్రాబల్యానికి బ్రేకులు వేయడంతోపాటు ఉన్న పార్టీలో అసంతృప్తులను కూడాబుజ్జగించి తనవైపునడిపించాల్సిన గురుతరబాధ్యత హిప్కిన్స్‌పై ఉంది. అంతేకాకుండా దేశ ఆర్థికవ్యవస్థను తమపార్టీ సరిదిద్దగలదన్న నమ్మకాన్ని ప్రజల్లోపెంచాలి. ఆదిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనాఉంది. పన్నురాబడులతోపాటు పన్నుమినహాయింపులు, ఉచితాలు వంటివి ఇపుడు ప్రపంచదేశాల్లో సర్వసాధారణం అయిపోయాయి. అభివృద్ధిచెందిన దేశాలనుంచి అభివృద్ధిపథంలోనడుస్తున్న దేశాల్లోకూడా ఈ ఉచితాల బెడద ఎక్కువయిందనే చెప్పాలి. ఈతరుణంలో దక్షిణపసిఫిక్ మహాసముద్రంలోని ఈ ద్వీపకల్పదేశంలో రానున్న ఎన్నికలు ఇపుడు అధికార లేబర్‌పార్టీకి అటు ప్రతిపక్షంలో ఉన్న నేషనల్ పార్టీకి కూడా ప్రతిష్ఠాకంగానే మారుతున్నాయి. ఆస్ట్రేలియా, తోంగా, ఫిజీ ద్వీపకల్పదేశాల సరిహద్దులను పంచుకుంటున్న న్యూజిలాండ్ ఇపుడు ఎన్నికల సంస్కరణలతో కొత్తప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. ఈలోపే మహిళాప్రధాని జెసిండా రాజీనామాతో ఇపుడు అత్యవసరంగా పార్టీ పట్టు కోల్పోకుండా కొత్తప్రధానిని నామినేట్ చేసుకోవాల్సి వచ్చింది. గతప్రధాని కేబినెట్‌లో కీలకశాఖలు నిర్వహించిన హిప్కిన్స్ పాలనానుభవంతో ప్రపంచదేశాల్లో ద్వీపదేశ ప్రతిష్టను ఇనుడింపచేయగలిగితే రానున్న ఎన్నికల్లో కూడా ఆయనే మళ్లీ ప్రధాని అవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# పాఠశాల విద్యాలక్ష్యాలు- ముందున్న సవాళ్లు

**మల్లాడి శ్రీనగేష్**

సుస్థిర అభివృద్ధి లక్ష్యం ప్రకారం 2030 సంవత్సరాంతానికి సమ్మిళిత, సమానమైన నాణ్యమైన విద్య అందరికి అందించడం, తద్వారా అందరికీ అభ్యసనా అవకాశాలు అనేది ప్రధానలక్ష్యం. ఈ లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలి. ఈ లక్ష్యాలదిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం, పూర్తి నిబద్ధతతో పాఠశాలవిద్యకు కొత్తరూపును తీసుకురావడం ప్రధాన లక్ష్యం. 21వ శతాబ్దంలో రూపొందించిన నూతన విద్యావిధానం ప్రధాన ఉద్దేశ్యమైన దేశంలో అభివృద్ధి అవసరాలకు కావలసిన విద్యను, నైపుణ్యాలను పెంపొందించడం, సృజనాత్మకతను, ఆలోచింపచేసే చదువును అందించి అందరికి అభివృద్ధిఫలాలను అందేలా చేసి భారతావనిని భాగ్యసీమగా తీర్చిదిద్దడం అనేది ప్రధానాంశం. అయితే కొవిడ్ విపత్తువల్ల భారత దేశంలో సుమారు 32కోట్ల మంది విద్యార్థులు అభ్యసనకు దూరమైనట్లు యునెస్కో 2020నివేదిక ప్రకారంవెల్లడైంది. వీరిలో 15.8కోట్లమంది బాలికలు, 16.2కోట్ల మంది బాలురు అనితెలిసింది. వీరిలో 86 శాతం మంది సెకండరీ విద్యనభ్యసించేవారని, 10శాతం మంది విద్యార్థులు మధ్యస్థాయి తరగతులు కాగా పూర్వప్రాథమిక విద్యనభ్యసించేవారు నాలుగుశాతం మంది పిల్లలు అని నివేదిక వెల్లడించింది. అసర్ నివేదిక 2019 ప్రకారం దేశంలో 96.7 శాతం మంది బాలలుపాఠశాలల్లో చేరగా 25.7శాతంమంది ఇంకా బడి బయట ఉన్నట్లు తెలిసింది. అయితే సుమారు32.9శాతం మంది బాలికలు సెకండరీ విద్యకు రాకుండా ముందే పాఠశాలను మానేస్తున్నట్లు యుడైస్ 2016-17 ప్రకారం తెలిసింది. వరల్డ్ డెవలప్‌మెంట్ నివేదిక 2018 ప్రకారం సర్వే నిర్వహించిన 12 దేశాల్లో భారత దేశం గురించి ప్రస్తావిస్తూ సుమారు 60శాతం 3వ తరగతి చదివే పిల్లలు కనీసం రెండు అంకెల తీసివేత కూడా చేయలేని పరిస్థితిలో ఉన్నారని, ఐదవ తరగతిలో అయితే 50 శాతం మంది పిల్లలు రెండంకెల తీసివేత కూడా చేయలేకపోతున్నారని వెల్లడించింది. దశాబ్దాలు గడుస్తున్నా, పాఠశాలల్లో 100 శాతం మంది పిల్లలను బడికి తీసుకురాగలిగినా, విద్యాహక్కుచట్టం ద్వారా నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు అమలు, ప్రణాళికలు 2010నుండి అమలు జరుగుతున్నా ప్రాథమికస్థాయి విద్యార్థులు తరగతి స్థాయి అభ్యసనా సామర్థ్యాలు సాధించలేని స్థితిలో ఉన్నారనేది గమనార్హం. పిల్లలు కనీస సామర్థ్యాలు అనగా చదవడం, రాయడం చేయలేని స్థితిలోఉండడం వలన పిల్లలకు పాఠ్యాంశాలు బోధించినప్పటికీ భాషా సామర్థ్యాలను, అభ్యసనా ఫలితాలను సాధించడం చాలాకష్టతరం. ఈ పరిస్థితుల నుండి పిల్లలను తీర్చి దిద్దడానికి విద్యార్థుల్లో మౌలిక సామర్థ్యాల సాధన కోసం జాతీయ విద్యావిధానం 2020 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అనగా మౌలిక భాష, గణితంలో సామర్థ్యాల సాధన కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నది. ఈ ప్రక్రియలో పటిష్టంగా పని చేయడానికి ప్రత్యేకంగా నేషనల్ మిషన్ ఆన్ ఫౌండషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అనే ఒక శాఖను ఏర్పాటుచేశారు. దీనిఉద్దేశ్యం 2026-27 వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరేనాటికి అవగాహనతో చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలు సాధించడంతోపాటు కనీస జీవన నైపుణ్యాల పరిజ్ఞానాన్ని కలిగించడం ఒక ప్రధాన భూమికగా ఎఫ్.ఎల్.యెన్ మిషన్ తన ఉద్దేశ్యంగా తెలియపరచింది. దీనికి పాఠశాలయాజమాన్యాలు సంసిద్ధం కావాలని సూచించింది. ఈ మిషన్‌ద్వారా అందేఫలాలు ప్రాథమిక పాఠశాల పిల్లలు వారి వయసు, తరగతి, సబ్జెక్టుస్థాయి విద్యా సామర్థ్యాలను సాధించడానికి మార్గం సుగమం అవుతుంది. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాల సాధనకు ఒక బలమైన కారణం గ్రామీణ, పేద పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా అవకాశాలు అరుదైన అంశంగా ఉంది. ఎందుకనగా అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ఒక ప్రధాన భూమిక అయినప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం తగిన శిక్షణ ఇచ్చినప్పటికీ సమయం, వారికున్న అదనపు బాధ్యతల నిర్వహణ పూర్వ ప్రాథమిక విద్యవైపు ఎక్కువ సమయాన్ని వెచ్చించడం ఒక పెద్దసవాలుగా మారింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతపిల్లలు పూర్వప్రాథమిక విద్యానుభవం లేకపోవడం, ఒకేసారి 1వ తరగతిలో ప్రవేశించడం అనేదిఎంతమాత్రం



పునాది లేని చదువుగా పరిణమించి ప్రాథమిక స్థాయిలో తరగతి వారీ సామర్థ్యాల సాధన ఒక పరీక్షగా పరిణమించింది. ఇది ఉపాధ్యాయులకు కూడా అలవికాని స్థితిలా ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా పునాది స్థాయి విద్యపటిష్టంగా ఉండాలని నూతన విద్యా విధానం ఐదుసంవత్సరాలు నిడివిగల అనగా పూర్వ ప్రాథమిక లేదా బాలవాటిక లేదా అంగన్‌వాడీ విద్యగా, ప్రిపరేటరీ అనగా సంసిద్ధతా దశగా విభజించారు. ఈ స్థాయిలకు సంబంధించి కరికులం, బోధనాశాస్త్ర వ్యూహాల్లో తగిన మార్పులు అనివార్యం. అందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను, రాష్ట్రస్థాయి కరికులం ఏర్పాటు అనగా స్థానికతను జోడించి వాస్తవాలకు, నిత్య జీవనానికి దగ్గరగా ఉండేలా కరికులాన్ని అనగా పాఠ్య ప్రణాళికలను తయారు చేయడం అనేది చాలా కీలకం. సాధారణంగా పైస్థాయి నుండి పాఠ్యప్రణాళికలు రూపొందించబడేవి. కానీ నూతన విద్యావిధానం 2020 పాఠ్య ప్రణాళికలను కిందిస్థాయి నుండి స్థానికతను జోడించి రచించేలా పూర్తి వెసులుబాటు కల్పించింది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి నూతన ఒరవడిని దిద్దడానికి చాలా సమయం పడుతుంది. దీనికి ప్రభుత్వ ప్రయత్నాలు తగిన వనరులను సమకూర్చడం, పటిష్టమైన కార్యాచరణ దానిఅమలు వంటి కీలక ఘట్టాలు మాత్రమే నూతనవిద్యావిధాన రూపకల్పనకు ఒక స్థిరమైన రూపం ఏర్పడుతుంది. నూతన విద్యావిధానం పాఠశాల విద్యా సవాళ్లకు సమాధానం ఏర్పరస్తుందని తల్లిదండ్రులు, సమాజం ఎంతో ఎదురు చూస్తోంది. అయితే విధాన రూపకల్పన ఎంత ముఖ్యమో దానికి పటిష్టమైన కార్యాచరణ అత్యవసరం. మును పటి సవాళ్లు- కొవిడ్ తర్వాత తోడైన సమస్యలు ప్రభుత్వ యంత్రాంగాలకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు మరింత పెను సవాళ్లుగా పరిణమించాయి. ఈ మధ్యనే మే 2022లో విడుదలైన నేషనల్ అచీవ్మెంట్ సర్వే నివేదిక 2021 ప్రకారం ప్రతివిద్యార్థి ప్రగతి జాతీయ స్థాయిలో ప్రతి సబ్జెక్టులో పై తరగతికి వెళ్తున్నకొద్దీ పిల్లల విద్యాసామర్థ్యాల శాతం ఎక్కువ శాతం తగ్గినట్లు వెల్లడైంది. అనగా సరాసరి విద్యార్థి స్థాయి ప్రగతి నిర్దేశించిన ప్రగతి ఊచికలో మూడవ తరగతి గణితంలో సాధించిన ప్రగతి 306గా తెలిసింది. ఇక ఐదవ తరగతి గణితంలో మరింత తక్కువ సాధించారు. అనగా 284.గా, ఎనిమిదో తరగతిలో 255కాగా పదవ తరగతిలో 220 స్థాయికి ప్రగతి తగ్గినట్లు నాస్ నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం మౌలిక సదుపాయాలు తగినంత శాతం కల్పించినట్లు నివేదిక వెల్లడించినప్పటికీ ఈ సౌకర్యాలు పాఠశాలల పిల్లల నమోదు, బడికి హాజరయ్యే పిల్లలందరికీ సరిపోతున్నాయా లేదా, నిరంతర మంచినీటి సౌకర్యం ఉందా లేదా మరుగుదొడ్ల నిర్వహణకు సరిపడినంత నీటి సరఫరా, ఇచ్చిన మౌలిక సదుపాయాను మెరుగ్గా వినియోగించుకునేలా పిల్లల్లో ప్రవర్తనా ప్రభావాల్ని అలవరచాలి. అలవరచుకునేలా వారికి చైతన్యాన్ని కలిగించాలి. తద్వారా మౌలిక సదుపాయాలను సంరక్షించుకోవడమే కాదు తగిన ప్రగతి సాధించడానికి ఈ ప్రక్రియలు పాఠశాలకు ప్రగతి మార్గాలనందిస్తుంది. నాణానికి మరొక ముఖ్యమైన కోణం సుస్థిరాభివృద్ధిసూచికల్లో ప్రధానమైన, కీలకాంశం ఏమనగా నాణ్యమైన, సమ్మిళిత విద్య. ఈ దిశగా ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు చేపట్టాలి. విద్యావ్యవస్థకు కొత్త ఊపిరి తేవాలి. బోధనా సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వివిధ సామాజిక నేపథ్యమున్న విద్యార్థులందరికీ నాణ్యమైన, సమానవిద్యను అందించడంలో అనగా కుల, వర్గ, మత, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన బోధనావ్యూహాలను రచించి విద్యార్థులందరినీ సుశిక్షితులుగా తీర్చిదిద్దాలి. అందుకు ప్రభుత్వాలు నిధులు, విధులు కార్యాచరణలు ముమ్మరంచేయాలి. ప్రతిఅవకాశాన్ని అందిపుచ్చుకుని మరింత ఉత్సాహంతో పిల్లలకోల్పోయిన విద్యాసామర్థ్యాలు పునరుద్ధరించడానికి తగిన వ్యూహాలురచించాలి. ప్రభుత్వం, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు కలసికట్టుగా కృషిచేయాలి. భారంలేని చదువుతోపాఠశాల పిల్లలనుచక్కదిద్దాలి. అందుకు అందరిసహకారం అవసరం. అప్పుడే అనుకున్నఫలితాలు సాధించడం చాలాసులభం. ఈ ప్రయత్నంలో అందరూభాగస్వామ్యంతో ముందుకు సాగితేనేసుస్థిరాభివృద్ధిసూచికలో పొందుపరిచిన ఫలితాలు సాధించడం సులభమవుతుంది. బాలల భవిష్యత్తుకు ఓచక్కటి భరోసాకలుగుతుంది. ●

## మూడు ఈశాన్యరాష్ట్రాల ప్రజలకు ప్రధాని అవతరణదినోత్సవ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 21:** మూడు ఈశాన్యరాష్ట్రాల అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ శనివారం ఆరాష్ట్రాలకు శుభాకాంక్షలు తెలిపారు. త్రిపుర, మణిపూర్, మేఘాలయ రాష్ట్రాలు జనవరి 21వ తేదినే అవతరించాయి. త్రిపుర, మణిపూర్ రాష్ట్రాల్లో అభివృద్ది వేగవంతం అవుతోందని, మేఘాల ప్రజలు విభిన్నరంగాల్లో రాణిస్తున్నారని మోదీ పేర్కొన్నారు. మణి పూర్ రాష్ట్రంలో గడచిన కొన్నేళ్లుగా అన్ని రంగాల్లోను అభ్యున్నతి కనిపిస్తోందని, ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నట్లు భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. భారత అభివృద్ది పథంలో మణిపూర్ మరింత క్రియాశీలకంగా అవుతుందన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో త్రిపుర అభివృద్దిలో పలు మార్పులు వచ్చాయని, వ్యవసాయంనుంచి పరిశ్రమలు, విద్య, ఆరోగ్యరంగాలవరకూ ఎంతో పరివర్తన చెందిందని అన్నారు. ఇక మేఘాలయ పరంగా చూస్తే మరింతగా సంస్కృతిపరంగా వికసిస్తోందని సంగీతం, క్రీడల్లో మేఘాలయ మరింత చురుకుగా ఉందన్నారు. విభిన్నరంగాల్లో మేఘాలయ పౌరులు రాణిస్తున్నారని, రానున్న సంవత్సరాల్లోకూడా మేఘాలయ మరింత ప్రగతిని సాధించగలదని ప్రధాని ఆకాంక్షించారు.

## జమ్మూలో రోడ్డు ప్రమాదం
### ఐదుగురి మృతి, 15మందికి గాయాలు



**కతువా, జనవరి 21:** జమ్మూకాశ్మీర్ కతువా జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, 15మంది గాయపడ్డారు. ధనూ పెరోల్ ప్రాంతంలో ఓ టెంపో లోయలోకి పడటంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో చనిపోయినవారి మృత దేహాలను స్థానికులతో కలిసి పోలీస్, సహాయక బృందాలు బయటకు తీశాయి. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. కౌగ్ నుంచి ధనూ పెరోల్‌కు ప్రయాణీకులతో వెళ్తున్న టెంపో 150 మీటర్ల లోతైన లోయలోకి జారి పడింది. దాంతో, అందులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఐదుగురు చనిపోగా, మిగతా వారిని బిల్లావర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పొగమంచు వల్ల దారి సరిగ్గా కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది.

## 'వందేభారత్'పై మరోసారి రాళ్ల దాడి



**పాట్నా, జనవరి 21:** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై మరోసారి రాళ్ల దాడి జరిగింది. తాజా రాళ్ల దాడి బీహార్‌లోని కతిహార్ జిల్లాలో జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన రాళ్ల దాడిలో రైలు అద్దం పగిలింది. అయితే, ఈ ఘటనలో ప్రయాణీకులెవరికీ గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. న్యూజల్పాయిగురి నుంచి శుక్రవారం సాయంత్రం 3 గంటలకు వందేభారత్ రైలు బయలుదేరింది. సాయంత్రం4.25 సమయంలో బీహార్‌లోని దకోలా, టెల్టా స్టేషన్ల మధ్య రాళ్ల దాడి జరిగిందని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో సి 6 బోగీలో ఓ అద్దం పగిలిందని తెలిపారు. ఈ ఘటనపై దకోలా రైల్వే పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. డిసెంబర్ 30న ఈ రైలు ప్రారంభం కాగా రెండు రోజుల్లోనే వరుసగా రెండు రాళ్ల దాడి ఘటనలు జరిగిన విషయం తెలిసిందే. వాటిలో ఒకటి బెంగాల్‌లో జరగగా, మరొకటి బీహార్‌లో జరిగింది. ఇప్పుడు మూడోది కూడా బీహార్‌లోనే జరగడం గమనార్హం. ఇటీవల సికింద్రాబాద్, విశాఖ వందే భారత్ రైలుపైనా ప్రారంభానికి ముందే విశాఖలో కొందరు రాళ్లు రువ్విన ఘటన జరిగింది.



## జమ్మూలో జంట పేలుళ్లు , 9మందికి గాయాలు
### రాహుల్ యాత్రకు మరింత భద్రత

**శ్రీనగర్,జనవరి 21:** జమ్మూలోని నర్వాల్‌లో శనివారం ఉదయం జంట పేలుళ్లు జరిగాయి. ఈ పేలుళ్లలో 9మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ట్రాన్స్‌పోర్టునగర్ యార్డ్ నెంబర్ 7లో 15 నిమిషాల వ్యవధిలో రెండు పేలుళ్లు జరిగాయి. మొదటి పేలుడు 10..45 సమయంలో జరిగింది. మరమ్మతుల కోసం తెచ్చిన ఓ వాహనంలో మొదటి పేలుడు జరిగినట్లు జస్వేందర్‌సింగ్ అనే ప్రత్యక్ష సాక్షి తెలిపారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటనా ప్రాంతంలో భద్రతా బలగాల పర్యవేక్షణలో ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. పేలుడు జరిగిన నర్వాల్ ప్రాంతం రోజంతా రద్దీగా ఉంటుందని, అక్కడ వాహనాల క్రయవిక్రయాలు జరుగుతాయని స్థానికులు తెలిపారు. పేలుళ్ల వెనక ఏదైనా ఉగ్ర సంస్థ ఉన్నదా..? అన్నది ఇంకా తేలలేదు. జమ్మూలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర జరుగుతుండటంతో అప్రమత్తమైన పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం భారత్ జోడో యాత్ర జమ్మూకు 60 కిలోమీటర్ల దూరంలో చద్వాల్ వద్ద కొనసాగుతోంది. శుక్రవారం యాత్ర ప్రారంభించిన రాహుల్ శనివారం బ్రేక్ ఇచ్చారు. తిరిగి ఆదివారం యాత్ర ప్రారంభం కానున్నది. జనవరి 30 వరకెల్లా యాత్రను పూర్తి చేయాలని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. భద్రత దృష్ట్యా యాత్రను ఏ మార్గంలో నిర్వహించాలనేది అధికారులకే కాంగ్రెస్ వర్గాలు వదిలేశాయి. అయితే, రెండు, మూడు మార్గాలను కాంగ్రెస్ నేతలు సూచించారు.

# బ్రిజ్‌భూషణ్‌పై రెజ్లర్ల ఆరోపణలు నిరాధారం
### క్రీడాశాఖకు రెజ్లింగ్ సమాఖ్య వివరణ



**న్యూఢిల్లీ, జనవరి 21:** భారత రెజ్లింగ్ సమాఖ్య క్రీడాకారులపై లైంగిక వేధింపులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలను ఖండించింది. అంతేకాకుండా ఇవన్నీ అవాస్తవాలని అన్ని ఆరోపణలను తిరస్కరించింది. తమ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై వచ్చిన ఆరోపణలు నిరాధారమని ఖండించింది. యాజమాన్య లోపాలు, నిర్వహణలోపాలు, ఏకపక్ష నిర్ణయాలు ఉండనే ఉండవని డబ్ల్యుఎఫ్ఐ స్పష్టం చేసింది. సమాఖ్యను ఒక నిర్దిష్టమైన రాజ్యాంగంప్రకారం నిర్వహిస్తామని, ఎన్నికయిన కార్యవర్గం నిబంధనలకు లోబడి వ్యవహరిస్తుందని ఏలాంటి ఏకపక్ష నిర్ణయాలు, నిర్వహణ లోపాలు ఉండవని ఏ ఒక్క వ్యక్తిపైనే ఆధారపడి పనిచేయదని అది అధ్యక్షుడయినా మరెవ్వరయినాసరే సమాఖ్య నిబంధనలకు లోబడి మాత్రమే వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపింది. సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై వినేష్ పొగట్, బజరంగ్‌పూనియా, సాక్షి మాలిక్, రవిదహియాలు ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలపై క్రీడా మంత్రిత్వశాఖ నోటీసులు జారీచేసి 72 గంటల్లోపు వివరణ ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన సమాఖ్య ఎలాంటి వేధింపులు ఉండవని, ఆరోపణలు అర్థరహితమని వెల్లడించింది. అంతేకాకుండా ఈ రెజ్లర్లు సమాఖ్య తమ వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూస్తూ తమను వేధిస్తోందని ఒలింపిక్స్‌కు వెళితే మాకు ఫిజియోకాని కోచ్‌కాని లేరని, మా వాణిని వినిపిస్తే మమ్మల్ని బెదిరించారని రెజ్లర్లు పేర్కొన్నారు. ఒలింపిక్ పతక విజేత పూనియా మాట్లాడుతూ సమాఖ్య పాలకవర్గాన్ని రద్దుచేసి కొత్త కార్యవర్గంతో భర్తీచేయాలని కోరారు. ఏ ఒక్క యువతి అయినా తనపై ఆరోపణలకు ముందుకువస్తే తాను ఉరేసుకుంటానని ఆరుసార్లు ఎంపి అయిన సింగ్ చెప్పారని, అయితే ఇద్దరు బాలికలు ఇపుడు ముందుకు వచ్చారని ఆధారాలతో ఉన్నారని పూనియా గుర్తుచేసారు. నిరసనకారులకు బిజెపి నేత, కుస్తీ క్రీడాకారిణి బబితా ఫొగట్‌మద్దతు కూడా లభించింది. కేంద్ర క్రీడామంత్రి అనురాగ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఢిల్లీలో తాను నిరసన చేస్తున్న క్రీడాకారులను కలుస్తానని చెప్పారు. రెండు సార్లు ప్రపంచ పతక విజేత, మూడుసార్లు కామన్వెల్త్ ఛాంపియన్ వినేష్ ఫొగట్ మా డిమాండ్లను పట్టించుకోని పక్షంలో పోలీసులను సంప్రదిస్తామని ఇప్పటి వరకూ ఇద్దరు బాలికలమేనని ఇపుడు ఐదారుగురు బాలికలు ముందుకువచ్చి ఆధారాలు బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికీ తమ డిమాండ్లను పట్టించుకోనిపక్షంలో పోలీసులను సంప్రదించి ఆదిశగా ముందుకు పోతామని హెచ్చరించారు.

# ఈశాన్యంపై ఫోకస్ పెంచిన టిఎంసి అధినేత్రి
### మూడు రాష్ట్రాల ఎన్నికలకు వ్యూహాలు షురూ

**కోల్‌కత్తా, జనవరి 21:** ఈశాన్యప్రాంతంలోని మూడురాష్ట్రాల్లోఎన్నిక నగారా మోగడంతో ఈశాన్యంలో కీలకం అవుతున్న తృణమూల్‌కాంగ్రెస్ ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతోంది. టిఎంసి సుప్రీమో, బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈమేరకు ఎన్నికల వ్యూహాలనుప్రారంభించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఐకమత్యంతో ఉండాలన్న ఏకైకనినాదంతో పోరాడి గెలిచారు. రెండేళ్ల తర్వాత ఇపుడు ఆమె తప్పని తెలుసుకున్నారో ఏమో కానీ ఇపుడు మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల్లో తమ పార్టీ పట్టును పెంచాలని నిర్ణయించారు. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి ఓటమి చవిచూసింది. పార్టీ అంతర్గత వ్యూహాలు కేవలం పశ్చిమ బెంగాల్‌కే పరిమితం అయ్యాయి. రాష్ట్రం బయట కేడర్‌ను పెంచుకోలేక పోయింది ఇపుడు జాతీయ స్థాయికి ఎదగాలన్న ఆకాంక్ష పార్టీలో పెరిగింది. అందుకు ఈశాన్యం రూటును ఎంచుకుంది. తూర్పువైపునే ఉన్న పార్టీ ఇపుడు ఈశాన్యరాష్ట్రాల్లో ఓటుబ్యాంకును పెంచుకోవడంద్వారా జాతీయ పార్టీ ముద్రపొందాలనిచూస్తోంది త్రిపురలో బెంగాలీజనాభా ఎక్కువమందే ఉంటారు. ఈరాష్ట్రం ఈఏడాదిఎన్నికలకు వస్తోంది. అలాగే మేఘాలయ, నాగాలండ్ రాష్ట్రాల్లోకూడా ఎన్నికలు జరుగుతాయి. ఫిబ్ర వరి, మార్చి నెలల్లో జరిగే ఎన్నికల్లో ఓటుబ్యాంకునుపటిష్టంచేసుకోవడంతోపాటు గణనీయంగా స్థానాలు గెలుచుకునేదిశగా మమతా ప్రణాళికలున్నాయి. ఇక మిజోరమ్ ఎన్నికలు ఈ ఏడాదే తర్వాత జరగనున్నాయి. ఈసారి టిఎంసి మేఘా ల యపై ఫోకస్ పెంచింది. లోక్‌సభ మాజీ స్పీకర్ తనయుడు ముకుల్ సంగ్మా మేఘాలయలో ప్రనముఖనేతగా కొనసాగుతున్నారు. టిఎంసి తర పున ఇపుడు మేఘాలయలో కీలకం అవుతున్నారు. ఇందుకు మమతా మేనల్లుడు అభిషేక్ పావులు కదిపారు. టిఎంసిలో ఇపుడు మేఘాలయకు చెందిన భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు టిఎంసిలో చేరారు. మేఘాలయలో ఇపుడు టిఎంసి నంబర్‌టూ స్థానంలో ఉంది. దివంగత పిఎ సంగ్మా మమతాకు రాజకీయాల్లో సమకాలికుడు. ముందు టిఎంసిలో చేరి ఆ తర్వాత ఎన్‌సిపిలో చేరి మళ్లీ టిఎంసికే వచ్చారు. ఇపుడు అభిషేక్ జూనియర్ సంగ్మాతో మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. టిఎంసికి ఈ తీరు ఎంతో లాభదాయకమని అంచనా. అయితే టిఎంసి రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ స్థానం ఆక్రమిస్తుందా బిజెపికి లాభిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిలీన లసిఎం కేజ్రీవాల్ అక్కడ వేగంగాప్రచారం చేసారు. ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పూర్తిగా క్షీణించి బిజెపికి అనూహ్య మెజార్టీని తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ ఈ అంశాన్ని బాహాటంగానే వెల్లడించింది. ఇక త్రిపులో కూడా టిఎంసికి అంచనాలుభారీగానే ఉన్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువ ఉంది. ముఖ్యమంత్రిగా బిప్లబ్‌కుమార్‌దేవ్ హయాంలో అసమ్మతిపెరిగింది. పార్టీ కాంగ్రెస్‌పరంగా సుదీప్‌రాయ్‌బర్మన్ టిఎంసిలో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. బిజెపిని ఢీల్చే సమర్థత ఆయనకే ఉందని టిఎంసి విశ్వసిస్తోంది. అయితే సుదీప్ టిఎంసిలో చేరేందుకు ఇష్టంగా లేరు. బిజెపినుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆయన ఇపుడు కాంగ్రెస్, సిపిఎం, గిరిజనపార్టీ, టిప్రా మోతాలతో కలిసి ఎన్నికల అవగా హనకు వస్తున్నారు. ఇక నాగాలండ్ పరంగాచూస్తే టిఎంసికి అంతగా ఆలోచనలేనట్లే ఉంది. టిఎంసి వర్గాల కథనం ప్రకారం ప్రస్తుతం మేఘాలయ, త్రిపురలపైనే ఫోకస్ పెట్టినట్లుతెలుస్తోంది.



# షారూక్ ఎవరు..పఠాన్ ఏమిటి?
### అసోం సిఎం ప్రశ్నలతో అవాక్కయిన మీడియా



**గువాహతి, జనవరి 21:** షారూఖ్‌ఖాన్ ఎవరు? ఆయన గురించి నాకేమి తెలియదు. అతని సినిమా పఠాన్ అంటున్నారు ఆవిషయమే తెలియదు అని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమాధానం మీడియాను ఆశ్చర్యానికి గురిచేసింది. మీడియా సమావేశంలో ప్రతినిధులు బజరంగ్‌దళ్ కారకర్తలు పఠాన్ సినిమాపై తీవ్రస్థాయి నిరసనలు వ్యక్తం చేస్తున్నారన్న ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. నగరంలోని నారెంగిలో భజరంగ్‌దళ్ కార్యకర్తలు నిరసనలపై అడిగినప్రశ్నలకు ఆయన వింతైన సమాధానం ఇచ్చారు. హిందూ ఆతివాద సంస్థల నేతలు ఈ చిత్రం పోస్టర్లను చింపివేసారు. నారెంగిలోని ధియేటర్‌వద్దకు చేరుకునన కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఖాన్ ఎవరో తనను ఇప్పటి వరకూ కల వలేదు. నన్ను సంప్రదించలేదు. బాలివుడ్‌నుంచి అనేకమంది తనను సం ప్రదిస్తుంటారు. ఇక ఈ సమస్య అంటారా తనను కలిస్తే తాను ఈ సమ స్యను పరిశీలిస్తానని చెప్పారు. శాంతిభద్రతలను ఉల్లంఘిస్తే చర్యలు తప్ప కుండా ఉంటాయని కేసులు నమోదుచేస్తామని చెప్పారు. బాలివుడ్ మెగాస్టార్ షారుక్‌ఖాన్ ఆయన సినిమా పఠాన్ చిత్రాలు దీపికాపదుకోణె కాషాయం బికిని ధరించి బేషరమ్ రంగ్ పాటలో పాల్గొనడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఆర్ఎస్ఎస్ భజ రంగ్‌దళ్ సంస్థలు నిరసన ప్రదర్శనలుచేసాయి. సినిమాను ప్రదర్శించనీయబోమని హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే.

విశ్వహిందూపరిషద్‌కు చెందిన నాయకులు కూడా ఈచిత్రాన్ని నిషేధిం చాలని కోరారు. దీనిపై మీడియా ప్రతినిదులు అస్సాం సిఎంతో మాట్లాడుతూ షారూఖ్ ఖాన్ బాలివుడ్ సూపర్‌స్టార్ అని చెప్పారు. దీనిపై సిఎం స్పందిస్తూ తమకు అస్సామీస్‌కు సంబంధించి మాత్రమే తెలుసని, హిందీచిత్రాలగురించి కాద న్నారు. అస్సామీచిత్రం డాక్టర్ బెజ్ బారువా పార్ట్2ను దివంగత నిప్పన్ గోస్వామిపై చిత్రీకరించారని, సత్వరమే విడుదలవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చూడాలని ఆయన కోరారు.

## రేప్‌బాధితురాలి వైద్యపరీక్షల్లో కావాలనే జాప్యం!
### 12 గంటలపాటు పోలీసులతోపాటే వైద్యకేంద్రంలో నిరీక్షణ

**కియోంఝర్(ఒడిశా), జనవరి 21:** రాష్ట్రంలోని కియోంఝర్‌జిల్లాలో జరిగిన సామూహిక అత్యాచారం బాధితురాలికి వైద్యపరీక్షలకోసం పోలీసులు బాధితురాలితోపాటు 12 గంటలపాటు వేచి ఉండాల్సి వచ్చింది. 37 ఏళ్ల బాధిత మహిళను పోలీసులు తమ వ్యాన్‌లో స్థానిక ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు ఆమెకు పరీక్షలునిర్వహించేందుకు తిరస్కరించారు. ఆమెపై అత్యాచారం జరిగిన ప్రాంతం మరొక కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రంపరిధిలోకి వస్తుందని, తమ పరిధి కాదని వాదించి తిరస్కరించారు. దీనితోపోలీసులు ఆ మహిళను ఇతర ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. మహిళా డాక్టర్ లేకపోవడంతో బాధితురాలు పోలీస్ వ్యాన్‌లోనే వేచి ఉండాల్సి వచ్చింది. దీనితోపోలీసులు మళ్లీ ఆమెను మొదటి ఆసుపత్రికే తీసుకుని వచ్చారు. డాక్టర్లు ఉదయం నుంచి వేచి ఉన్న ఆమెకు రాత్రి 9.30 గంటలప్రాంతంలో ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. రాత్రివేళల్లో పూర్తిస్థాయి పరీక్షలు చేయడం వీలుపడదని అందువల్ల మరుసటిరోజు రమ్మన్నారని బాధితురాలు చెప్పింది. మరుసటిరోజు అంటే 12 గంటల తర్వాత ఆమహిళకు పూర్తి వైద్యపరీక్షలునిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యులులేని ఆసుపత్రికి పంపించారని, చెప్పుకోలేని సమస్యలు కూడా ఎదుర్కొన్నట్లు ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఉద్దేశ్యపూర్వకంగానే వైద్యపరీక్షల్లో జాప్యంచేసారని చెప్పలేమని అయితే బాధితురాలు 12 గంటలపాటు వేచి ఉండాల్సి వచ్చిందని చెప్పారు. 40 కిలోమీటర్ల దూరంలోని ప్రభుత్వ ఆసుపత్రినుంచి బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఉదయం తొమ్మిది గంటలకు తీసుకువస్తే రాత్రి 9.30 గంటలకు పరీక్షలుచేసారని, ఉద్దేశ్యపూర్వకంగానే ఇలా జరిగిందని అన్నారు. కియోంఝర్ సిఎంఒ కిశోర్‌చంద్ర ప్రుష్టిని సంప్రదిస్తే ఆయన శెలవులో ఉన్నారు. ఇతర సీనియర్ అధికారులు స్పందించేందుకు నిరాకరించారు. ఈనెల 18వ తేదీ ఈమహిళపై సామూహిక అత్యా చారం జరిగింది.

## నేపాల్- భారత్‌సరిహద్దులో బస్సు ప్రమాదం
### 60 మందికి గాయాలు

**ఖాట్మండు, జనవరి 21:** నేపాల్‌తో భారత్‌సరిహద్దుకు 500 మీటర్ల దూరంలోజరిగిన బస్సు ప్రమాదంలో 60 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. నేపాల్‌లోని త్రివేణిధామ్‌ను సందర్శించి భారత్‌కు తిరిగి వస్తున్న ప్రయాణీకుల బస్సు అదుపు తప్పి ఒక గోతిలోపడి తల్లకిందులు కావడంతో బస్సులో ప్రయాణీకులు గాయపడ్డారు. నేపాల్‌నుంచి సు మారు 70 మంది భక్తులు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌జిల్లా పిపిగంజ్, కంపిర్‌గంజ్‌ప్రాంతంనుంచి త్రివేణిధామ్ సందర్శనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈప్రమాదం జరిగింది. భారత్ నేపాల్ సరిహద్దుల్లోని తుథిబరి సరిహద్దు వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. నేపాల్ పోలీసులు వెంటనే ఈప్రాంతానికి చేరుకుని గాయపడిన వారిని పృథ్వీచంద్ జిల్లా ఆసు పత్రికి తరలించారు. నేపాల్‌లోని నవాల్ పరాసి జిల్లా కేంద్రంలో ఈ ఆసుపత్రికి వెనువెంటనే తరలించి చికిత్సలు ప్రారంభించారు. యుపి మహరాజ్‌గంజ్ జిల్లాకలెక్టర్ నేపాల్ అధికారులతో మాట్లాడి సాయం కోరారు. అలాగే యుపినుంచి అధికారుల బృందాన్ని కూడా పంపించి గాయపడిన వారిని క్షేమంగా తీసుకువచ్చే ఏర్పాట్లుచేసారు.

## బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌కు జరిమానా విధించిన పోలీసులు



**లండన్, జనవరి 21:** బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్‌కు ఆ దేశ పోలీసులు జరిమానా విధించారు. కారులో సీటుబెల్ట్ ధరించనందుకు 100 పౌండ్ల ఫైన్ విధించినట్లు లంకాషైర్ పోలీసులు తెలిపారు. ఓ ప్రచార కార్యక్రమం కోసం ఇంగ్లాండ్ వాయువ్యప్రాంతంలో కారులో ప్రయాణిస్తున్న సమయంలో వీడియో చిత్రీకరిస్తుండగా రిషి సునాక్ సీటు బెల్టు తొలగించారు. ఆ వీడియో వైరల్ కావడంతో వివాదం మొదలైంది.ప్రధానిలాంటిబాధ్యతాయుత మైన పదవిలోఉన్నవ్యక్తి నిబంధనలు పాటించకపోవడం సాధారణ పౌరులకు తప్పుడు సందేశమిస్తుం దంటూ నెటిజన్లు విమర్శలు గుప్పించారు.దాంతో, బ్రిటన్‌ప్రజలకు రిషిసునాక్ క్షమాపణలు తెలిపారు. సీటు బెల్టు ధరించకుండా ప్రయాణించడం తప్పేనని ఒప్పుకున్నారు. ప్రతి ఒక్కరూ సీటుబెల్టు ధరించాలని సూచించారు. బ్రిటన్ చట్టాల ప్రకారం కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటుబెల్టు ధరించాలి. అత్యవసర వైద్యం పొందాల్సిన వ్యక్తి మినహా ప్రతి ఒక్కరూ ధరించాల్సిందే. ధరించనివారికి భారీగా జరిమానా విధిస్తారు. సీటుబెల్టు ధరించకుండా పట్టుబడ్డ అక్కడికక్కడే 100 పౌండ్లు ఫైన్ కట్టాలి. కోర్టుదాకా వెళ్తే 500 పౌండ్ల వరకూ జరిమానా ఉంటుంది.



## 93వయేట నాలుగో పెళ్లి చేసుకున్న అమెరికా వ్యోమగామి ఆల్డ్రిన్
### చంద్రుడిపై కాలుమోపిన రెండో వ్యక్తి

**వాషింగ్టన్, జనవరి 21:** చంద్రుడిపై కాలుమోపిన ముగ్గురు అమెరికా వ్యోమగాముల్లో రెండో వ్యక్తిగా పేరున్న బజ్ ఆల్డ్రిన్ తన 93వయేట నాలుగో పెళ్లి చేసుకున్నారు. అంటే..ఆయనకు అంతకుముందు మూడు వివాహాలు జరిగి, వారి నుంచి విడాకులు పొందారు. తన చిరకాల ప్రేయసి డాక్టర్ అంకా ఫౌర్‌ను తన పుట్టిన రోజే వివాహం చేసుకున్నానని ట్విట్టర్ ద్వారా ఆల్డ్రిన్ వెల్లడించారు. అంకా పౌర్‌కు 63 ఏళ్లు. ఆమె ఓ రసాయనిక కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. జనవరి 20న లాస్ ఏంజెల్స్‌లో తన కుటుంబసభ్యులు, సన్నిహితుల మధ్య నిరాడంబరంగా వివాహం జరిగిందని ఆల్డ్రిన్ పేర్కొన్నారు. తనకు ఈ వివాహం టీనేజీలో ఇంట్లోంచి వెళ్లిపోయి రహస్యంగా పెళ్లి చేసుకున్నంత ఉత్సాహాన్నిచ్చిందని ఆల్డ్రిన్ ట్వీట్‌చేశారు. ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. 1969 జులై 20న అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) చేపట్టిన మానవసహిత చంద్రమండల యాత్రలో పాల్గొన్న ముగ్గురిలో ఆల్డ్రిన్ కూడా ఒకరు. అపోలో 11వ్యోమనౌకలో తోటి వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైఖేల్ కోలిన్స్‌తో ఆల్డ్రిన్ చంద్రుడిపైకి వెళ్లారు. చంద్రుడిపై మొదటిసారిగా కాలుమోపిన ఆర్మ్‌స్ట్రాంగ్, తర్వాత 19 నిమిషాలకు ఆల్డ్రిన్ చంద్రుడిపై అడుగు పెట్టారు. చంద్రుడిపై కాలుమోపిన ఆ ముగ్గురు వ్యోమగాముల్లో ప్రస్తుతం జీవించి ఉన్న వ్యక్తి ఆల్డ్రిన్ ఒక్కరే అన్నది గమనార్హం.




## నాలుగేళ్లలో 42 మంది పాక్ జర్నలిస్టుల హత్య

**ఇస్లామాబాద్, జనవరి 21:** పాకిస్థాన్‌లో గడచిన నాలుగేళ్ల కాలంలో 42 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారని పాకిస్థాన్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ముర్తాజా జావేద్ అబ్బాసి సెనేట్‌కు తెలిపారు. మంత్రి ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంప్రకారం హత్యకు గురయిన 42 మందిలో 15 మందిని పంజాబ్‌లోను, 13మందిని ఖైబర్‌ఫఖ్తూన్‌క్వాలోను, 11 మందిని సింధుప్రాంతంలోను, మరో ముగ్గురిన బెలూచిస్తాన్‌లోను హత్యచేసినట్లు తెలిపారు. ఎక్కువ కేసుల్లో జర్నలిస్టులను కాల్చిచంపారని, అత్యధికంగా ఉగ్రవాదులే ఈ ఘాతుకాలకు పాల్పడ్డారని వారిలో ఇప్పటికీ కొందరి ఆచూకీ తెలియడంలేదన్నారు. పంజాబ్‌లో ఏడుగురు అనుమానితులను అరెస్టు చేసామని, ప్రస్తుతం వారిలో ఇద్దరు బెయిల్‌పై ఉన్నారన్నారు. ఐదుగురిపైనా విచారణ కొనసాగుతోందని, మరో ఎనిమిది మంది అనుమానితులు పరారీలో ఉన్నారన్నారు. నిందితుల్లో ఒకరిని కోర్టు విడుదలచేసిందని అబ్బాసి తెలిపారు. సింధ్‌ప్రాంతంలో నలుగురిని అరెస్టుచేసామని, మరో ఏడుగురు విచారణ ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఖైబర్‌ఫఖ్తూన్‌క్వాలో ఇద్దరు అనుమానితులపై కేసు కొట్టివేసినట్లు తెలిపారు. మరో నలుగురు విచారణ ఎదుర్కొంటున్నారని, ఒక అనుమానితుడు ఇప్పటికీ పరారీలో ఉన్నట్లు తెలిపాడు. అదేవిధంగా బెలూచిస్తాన్‌లో ఇద్దరు తప్పించుకున్నారని, ఒకరిపై విచారణ జరుగుతోందని, మరొకరి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సెనేట్‌సభ్యుడు జమాత్‌ఇస్లామి ఎంపి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రభుత్వం జర్నలిస్టుల పరిరక్షణలో విఫలం అయిందని నిందితులను సకాలంలో పట్టుకుని ఉంటే అర్షాద్ షరీఫ్ వంటివారు చనిపోయేవారు కాదని చెప్పారు. మంత్రి అబ్బాసీ మాట్లాడుతూ జర్నలిస్టులకు సరైన రక్షణ కల్పిస్తున్నామని, సకాలంలో జోక్యం చేసుకుని కఠిన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 130, మృతి ఒకరు
### దేశంలో మొత్తం బాధితులు 4,46,81,781

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి21:** భారత్‌లో కరోనావ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 130 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,81,781కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖవెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,111 మంది కోలుకోగా 1940మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,730కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,37,023కి చేరగా,79,88,488మంది వరకు కోలుకున్నారు. 1,48,420మందిప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా కేసుల సంఖ్య 68,29,399కి చేరింది.అందులో 67,56,582మంది కోలుకున్నారు.71,571మంది మరణించారు. కర్ణాటకలో పాజిటీవ్ కేసులసంఖ్య 40,72,643చేరింది.అందులో 40,32,204 మంది కోలుకున్నారు.40,309మందిమరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య35,94,593కిచేరింది. అందులో 35,56,501మంది కోలుకున్నారు.38,049 మంది మరణించారు.

## ప్రతి పదిలక్షలజనాభాలో 87వేల మందికి కరోనా
### ప్రపంచంలో 67.29 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు
### 67.42 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, జనవరి 21:** ప్రపంచదేశాల్లో కరోనా జాడ ఇప్పటికీ అంతరించిపోలేదు. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లరూపంలో జనాన్ని కాటేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 67.29 కోట్లమందికి కరోనాసోకి 67.42 లక్షలమంది చనిపోయారు. మరో 44,645 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.16 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ప్రతి పదిలక్షల జనాభాలో 87వేలమందికికరోనాసోకుతుంటే 865మందిచనిపోతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి.యూరోపియన్‌దేశాల్లో మొత్తం 24.42 కోట్లమందికికరోనాసోకి 19.98 లక్షలమందిచనిపోయారు. మరో 6808 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.72 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.91 లక్షలమందిచనిపోయారు. మరో 9353 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.36 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.24 లక్షలమందిచనిపోయారు. మరో 17,261 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.45 లక్షలమందిచనిపోయారు. మరో 10,276 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.54కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,52,588 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 2,58,439 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,54,120 మంది ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.38కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో 24,604 మందిచనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకుపైగా నమోదయితే మరో 1,69,654 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నట్లు నివేదికలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు వెళ్లాయి.



## దుర్గమ్మను దర్శించుకున్న తలశిల రఘురాం

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన అధిష్టాన దేవత దుర్గమ్మను దర్శించుకోవడానికి రాష్ట్ర సిఎం కార్యక్రమాల సమన్వయకర్త మరియు శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం రాగా ఆలయ ఈవో, వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఇవో అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. అలాగే ఆలయంలో నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, శ్రీ చక్ర నవావరణార్చన, లక్ష కుంకుమార్చన, చండీ హోమం తదితర పూజా క్రతువులు యథావిధిగా నిర్వహించారు. అదే క్రమంలో ధర్మపథం కార్యక్రమంలో శ్రీ సరస్వతి సంగీత నృత్య కళాశాల, మంగళగిరి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శనలో అల, మధురిమ, లహరి, బిందు యోషిత, ఆకర్ష, రూపిస్, గాయత్రి, తేజశ్రీ, తులసి, చైత్ర, విష్ణుప్రియ కార్తికేయ, హర్షిణి, వినూత్న, సాహితి, తేజస్విని తమ నృత్యంతో భక్తులను అలరించారు.

## నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తారా లేక రాజీనామా చేస్తారా..

### ముఖ్యమంత్రి జగన్‌కి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు డిమాండ్



**విజయవాడ, జనవరి 21, ప్రభాతవార్త :** రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ అభ్యర్థిగా బలపర్చబడిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు శనివారం స్థానిక విలాసపురం హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చదువుతున్న యువతకు, రాష్ట్రంలో వున్న గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఒక సాధారణ బలహీన వర్గానికి చెందిన వ్యక్తిగా స్థితిగతుల్ని అంచనావేసిన వ్యక్తిగా చెబుతున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన తీరు అందరికి అర్ధమవుతూనే ఉంది. చదు వుకున్న యువతకు ఉద్యోగాలు లేవు. ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు సక్రమంగా లేవు. శాంతిభద్రతలు నానాటికి క్షీణించడం గమనిస్తూనే ఉన్నాము. దళితులు మైనార్టీలు గిరిజనుల సంక్షేమం గురించి ముఖ్యమంత్రి చెప్పడమే గాని పూర్తిగా వారి యొక్క సంక్షేమాన్ని అందిలేరుగా నట్టి విరుస్తున్నారన్న విషయాన్ని విద్యావంతులు మేధావులు గ్రహించారన్నారు. కడప అనంతపురం కర్నూలు నియోజకవర్గంలోఉన్న యువతకు విద్యావంతులకు మేధావులకు ఉపాధ్యాయులకు విన్నవిం చుకునేది నవరత్నాలు కాపాడుకోవాలంటే అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాయలసీమ వెనుకబాటు తనానికి, రాయలసీమలో ప్రకృతి వనరులు దోచుకోవడానికి అధికార పార్టీ అవలంభిస్తున్న దౌర్జన్య పరిపాలన అధికార దుర్వినియో విధానం మేధావులు ఇప్పటికే గ్రహించారు కనుక ఈ పరిస్థితుల్లి అధిగమించడానికి సమర్థంగా ఎదుర్కొనేవారు కమ్యూనిస్ట్ బావజాలాలు గల పిడిఎఫ్ అభ్యర్థిగా ఉన్న నన్ను బలపరచి గెలిపించవలసి విన్నవించారు. ప్రతొక్క పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, మీ ఓటుతో బలపరచి శాసనమండలికి పంపాలని అన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు

## ఈ యేడాది నిరాడంబరంగా పరిటాల రవి వర్ధంతి

### అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మీ ప్రాంతంలోనే వర్ధంతి నిర్వహించుకోవాలి

### మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

**అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో:** మాజీ మంత్రి, దివంగత నేత కీ.శే.పరిటాల రవీంద్ర 24న 18వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ యేడాది నిరాడంబరంగా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ప్రతియేటా వర్ధంతి కార్యక్రమాన్ని స్వగ్రామం వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తుండేవారు. ఆ రోజు వేలాది మంది అభిమానులు తరలి రావడం, అన్నదానం ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కరోనా సమయం నుంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరాడంబరంగా వర్ధంతి నిర్వహిస్తున్నారు. ఈ సారి వర్ధంతి సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో మాజీ మంత్రి సునీత, పరిటాల శ్రీరామ్ కొందరు ముఖ్య నాయకులు, సన్నిహితులతో చర్చించారు. ఈ సారి కూడా వర్ధంతి కార్యక్రమాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని అందరూ సూచించారు. వచ్చే ఏడాది పెద్ద ఎత్తున నిర్వహిద్దామని సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిటాల రవి అభిమానులు, టిడిపి శ్రేణులు తన ప్రాంతంలోనే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. అభిమానులు, టిడిపి శ్రేణులు ఈ విషయాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆగ్నేయ రైల్వేలో భద్రతా పనులు, ఈస్ట్ కోస్ట్ రద్దు

**గుంతకల్లు రైల్వే, జనవరి 21 ప్రభాతవార్త:** ఆగ్నేయ రైల్వే, ఖరగ్‌పూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రతా, ఆధునీకరణ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా హైదరాబాద్-హౌరా షాలిమార్-హైదరాబాద్‌ల మధ్య తిరిగే ఈస్ట్‌కోస్ట్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మూడేసి రోజుల చొప్పున రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి హౌరా షాలిమార్ వెళ్లే నెంబర్ 18046 ఈస్ట్ కోస్ట్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 29,31, ఫిబ్రవరి 1 తేదీల్లో రద్దు చేశారు. అలాగే హౌరా షాలిమార్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 18045 ఈస్ట్ కోస్ట్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 30, ఫిబ్రవరి 01, 02 తేదీల్లో రద్దు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.



షటిల్ బ్యాట్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్

## క్రీడల్లో రాణించండి.. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించండి

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త : యువత** క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, క్రీడల్లో ప్రతిభావంతులయ్యే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడల్లో రాణించటం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలను కూడా సులభంగా పొందే అవకాశాలుంటాయని నియోజకవర్గ యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన షటిల్ బ్యాట్మింటన్ పోటీలను శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, క్రీడల్లో కూడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అభినందించారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ వట్టెం మనోహార్, పార్టీ నాయకులు దువ్వల రామకృష్ణ, పెనుగంచిప్రోలు మండల సచివాలయాల కన్వీనర్ కనమాల శామ్యూల్, స్పోర్ట్స్ కన్వీనర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో తై అమావాస్య పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం తై అమావాస్య సందర్భంగా భక్తజనులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఏడాదిలో ఒక సారి వచ్చే ఆరోజు భక్తులు భోళాశంకరుని దర్శనానికి తహ తహలాడారు. రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునేందుకు భక్తులు గంటల కొద్ది నిరీక్షించారు. తై అమావాస్య శనివారం రావటమే అరుదు. అలాంటి పవిత్రమైన రోజు శ్రీకాళహస్తీ రాలయంలో ఎటు చూసినా భక్త జనసందోహం పోటు చేసుకుంది.అయితే ఆలయంలో ఎన్నో సంస్కరణలు చేపడుతున్నా అవి తూతూ మంత్రంగా మారింది. శనివారం తై అమావాస్య సందర్భంగా అర్ధరాత్రిలో దర్శనాలు యథావిధిగా సాగాయి. ఇక అర్ధరాత్రిలో దళారుల ఆగడాలు ఆగలేదు. శుక్రవారం రాత్రి నుండే శ్రీకాళహస్తిలో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయం 3గంటల నుండి స్వామికులతో పాటు తమిళనాడు, కేరళ, కర్నాటక నుండి వచ్చిన భక్తులు శనీశ్వరుని విగ్రహానికి అభిషేకాలు జరుపుకొనుటకు పోటీలు పడ్డారు.పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్య క్షేత్రంలో నవగ్రహ శాంతి పూజలు, రాహుకేతు దోష నివారణ పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకం భక్తుల్లో ఉంది. పురాణాల్లో పేర్కొనటమే కాదు. శ్రీకాళహస్తి దివ్య క్షేత్రంలో కాలుమోపితేనే తమ సమస్యలకు నివృత్తి లభిస్తుందని భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో తమిళనాడు నుంచి భక్తులు తండోపతండాలుగా వాయులింగేశ్వరుని దర్శన భాగ్యానికి పరితపిస్తున్నారు. శనివారం అమావాస్య కావటంతో రాహుకేతు దోష నివారణ పూజలతో పాటు శనీశ్వరునికి పంచలోహ అభిషేకాలు జరిగి ఉంటాయని భావిస్తున్నారు.అభిషేకాలు అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు భక్తులు తహతహలాడారు. స్వామి అమ్మవారి ఆలయం వద్ద అధికారులు ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. గతానుభవాలతో వచ్చిన భక్తులకు సుదర్శనం కోసం ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. వచ్చిన భక్తులు రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకొని సంతృప్తి చెందారు. ఆలయ పర్యవేక్షకులు టెంపుల్ ఇన్స్‌పెక్టర్లున్నా, సాక్షాత్తు ఆలయ కార్యనిర్వహణాధికారే పర్యవేక్షిస్తున్నా భక్తుల్లోని అసంతృప్తిని తొలగించలేక పోతున్నారు. కర్నాటక నుంచి స్పెషల్ బస్సుల్లో జనం రావటమే కాకుండా టూరిజం బస్సులు కూడా అధిక సంఖ్యలో కనబడుతున్నాయి. ఆలయంలో క్యూలైన్లు కట్టుదిట్టంగా ఉన్నా భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో వారి నామస్మరణతో దద్దరిల్లింది. క్యూలైన్లలో కనీసం మూడు నాలుగు గంటలు నిరీక్షించాల్సి రావటంతో భక్తులు తిప్పలు పడుతున్నారు.ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా రావటంతో విశేషంగా పూజలు జరిగాయి.



శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

**తీరని పార్కింగ్ తంటాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వాహనాల పార్కింగ్ వసూళ్ళకు టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్లకు అప్పగించారు. అయితే గతంలో వారికి పార్కింగ్ స్థలం చేపలేదు. మాస్టర్ ప్లాన్ పుణ్యమా అని నేడు సన్నిధివీధితో పాటు రాజగోపురం దిగువన, దిగువ సన్నిధివీధిలో పార్కింగ్ చేపట్టారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ధూర్జటి కళాప్రాంగణం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి జలవినాయక ఆలయం వద్ద పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఇక్కడే పార్కింగ్ ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా త్రినేత్ర అతిధి గృహం వద్ద పార్కింగ్‌కు గతంలో వచ్చిన వారు పట్టుబడుతున్నారు. నిత్యం సెక్యూరిటి సిబ్బందితో వాహనదారులు వివాద పడుతున్నారు.గతంలో స్థపద మండపం వరకు వాహనాల్ని అనుమతించే వారు. కానీ ప్రస్తుతం పార్కింగ్‌ను త్రినేత్ర వద్దకు కూడా అనుమతించటం లేదు. దాంతో వచ్చిన విఐపిలు కూడా వాహనాల్ని పార్కింగ్‌చేసుకొనుటకు తిప్పలు పడుతున్నారు.

**రికార్డు స్థాయిలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం తై అమావాస్య సందర్భంగా రికార్డు స్థాయిలో రాహుకేతు సర్పదోష నివారణ పూజలు జరుపుకున్నట్లు ఇఒ వికె సాగర్‌బాబు తెలిపారు. వచ్చిన భక్తులకు ఇఒ సూచనలతో భక్తు లకు సుదర్శనంతో పాటు సర్వ దర్శనానికి వారికి మంచినీటి సదుపాయం కల్పించినట్లు ఇఒ తెలిపారు.

# కర్నూలులోనే కెఆర్ఎంబి ఏర్పాటు చేయాలి

### ముఖ్యమంత్రి జగన్‌కు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి విజ్ఞప్తి

**అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో :** కృష్ణానది యాజమాన్య బోర్డును రాయలసీమలోని కర్నూలులోనే ఏర్పాటు చేయాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్) ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజ ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జెఎసి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రికి రాసిన లేఖను ఏవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి. రమణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తావించిన కృష్ణానది నీటి అంశాల నిర్వహణ కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులోనే ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. గోదావరి కేంద్ర స్థానం విషయంలో తెలంగాణ రాష్ట్రం, కృష్ణనది బోర్డు ఏర్పాటు అంశానికి సంబంధించిన ఏపి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే హక్కును విభజన చట్టం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల రాయలసీమ వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. విశాఖలో ఈ బోర్డు ఏర్పాటు చేయడం సరైంది కాదన్న చర్చ తీవ్రంగా జరుగుతోందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్నందున జలవనరుల వినియోగంలో పలు వివాదాలు తలెత్తుతున్నాయన్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్, రాయలసీమకు రావాల్సిన నీటి వాటా వినియోగం, వీటిపై ఆధారపడిన ప్రాజెక్టులు వంటి కీలక అంశాల పర్యవేక్షణకు కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలు కేంద్రంగా ఉండడమే సమంజసమన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోని పక్షంలో రాయలసీమ ప్రజలు అపార్థం చేసుకోవడం, ప్రభుత్వానికి నష్టం కలిగించడం జరుగుతాయని హెచ్చరించారు. కృష్ణ యాజమాన్యం బోర్డులు కర్నూల్‌లో ఏర్పాటు చేయాలని ఏవిఎస్ఎస్ డిమాండ్ మేరకు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు మద్దతు లేఖలు కూడా ఇస్తున్నారని, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇచ్చిన లేఖలను ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కృష్ణానది బోర్డు యాజమాన్య కార్యాలయాన్ని కర్నూలు కేంద్రంగా ఉండేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2016లో



కర్నూలులో కెఆర్ఎంబిని ఏర్పాటు చేయాలని సిఎం జగన్‌కు రాసిన లేఖను ప్రదర్శిస్తున్న ఏవిఎస్ఎస్, జెఎసి నాయకులు

సిద్దేశ్వరం అలుగు పోరాటం కసం ఉద్యమకారులు పూనుకున్నప్పుడు ఆపోరాటనికి ప్రజల్ని వెళ్లనీకుండా అడ్డుకున్న విషయం రాయలసీమ ప్రజలకు తెలుసన్నారు. నేడు సిద్దేశ్వరం, సంగమేశ్వరం దగ్గర నిర్మించ తలపెట్టిన ఐకాన్ బ్రిడ్జిని, బ్రిడ్జి కం బ్యారేజ్‌గా మార్చాలని డిమాండ్ చేస్తున్నావు, దానిని నిర్మిస్తున్నది కేంద్ర ప్రభు త్వమే కదా? మరి రవాణా శాఖ నుంచి జల విద్యుత్ శాఖకు మార్చి వారి అనుమతి పొందాల న్న విషయం నీకు తెలియనిదా..? అలాంటప్పుడు నీవు ఉంటున్న బిజెపిపై ఎందుకు ఒత్తిడి తేకూడదని కెవి.రమణ ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జెఎసి సెక్రెటరీ న్యాయవాది సి.హనుమన్న, జాయింట్ సెక్రెటరీ సీనియర్ జర్నలిస్టు కెపి.కుమార్, సభ్యులు లలిత కళాపరిషత్ చైర్మన్ గాజుల వెంకటసుబ్బయ్య, సాగునీటి నిపుణుల రిటైర్డ్ ఇంజినీర్ పాణ్యం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జీర్ణావస్థలోని దేవాలయాలకు త్వరలో ధూపదీప నైవేద్య నిర్వహణ పథకం

### ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో జీర్ణావస్థలోని దేవాలయాలకు ధూపదీప నైవేద్య నిర్వహణ పథకం అమలుపర్చనున్నట్లు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని అయ్యప్పనగర్‌లోగల గాయత్రి కళ్యాణ వేదికపై శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఉదయభాను ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గం నుండి మంగు చైతన్య శర్మకు మున్సిపల్ కౌన్సిల్‌లో కో-ఆప్షన్ పదవిని కల్పించటంపట్ల బ్రాహ్మణ సంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేస్తూ ఉదయభానును ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో 11 దేవాలయాలకు జీర్ణోద్ధరణ నిమిత్తం నిధులు కేటాయించటమే కాకుండా జగ్గయ్యపేట పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపం కూడా రూ.2.50 కోట్లతో నిర్మించనున్నట్లు ప్రకటించారు. తనకు మున్సిపల్ కో-ఆప్షన్ పదవిని కల్పించటంపట్ల మంగు చైతన్యశర్మ కృతజ్ఞతలు తెలిపారు. కాగా సభలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, బ్రాహ్మణ సమాజ పెద్దలు ఇవి జగన్నాధరావు, మాదిరాజు కేశవరావు, కోటేశ్వర రావు, భరద్వాజ్, మాడపాటి కిషోర్, సతీష్, కీసరరాంబాబు, కొడాలి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తగా నియమితులైన పట్టణ, మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్లను సత్కరిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**వైఎస్ఆర్‌సిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం:** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రమించాలని, రాష్ట్ర అభ్యున్నతి కోసం తమ ప్రియతమ నాయకులు వైఎస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చెయ్యాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు కళ్యాణమండపంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు, నూతనంగా నియమించిన సచివాలయ కన్వీనర్ల సమీక్షా సమావేశంలో ఉదయభాను ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నియోజకవర్గ యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు తదితర ముఖ్య నాయకులు సభలో పాల్గొన్నారు. ఉదయభాను ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సిఎం జగన్మో హనరెడ్డి నిరంతరం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రంలో కరోనా కష్టకాలం నుండి నేటి వరకు కూడా కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఇతరులకు అవకాశం ఇస్తే వాలంటీర్లు, సచివాలయాలను వారు రద్దుచేస్తారని, పనికి మాలిన కమిటీలను ఏర్పాటుచేసి గతంలోలా ప్రజల్ని పీడిస్తారని హెచ్చరించారు. ప్రజలతో మమేకమై వారి సాదక బాధలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కొత్తగా జగ్గయ్యపేట పట్టణ కన్వీనర్‌గా తుమ్మేపల్లి నరేంద్రరావు, జగ్గయ్యపేట మండలానికి దొంగల జానకిరామయ్య, వత్సవాయి మండలానికి చింతకుంట్ల వెంకటరెడ్డి, పెనుగంచిప్రోలు మండలానికి కన్నమాల శామ్యూల్, ఏటిపట్టు గ్రామాలకు దేవినేని నాగేశ్వరరావులను నియమించినట్లు ప్రకటించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఉదయభానును అత్యధిక మెజార్టీతో గెలిపిం చేందుకు ప్రతి కార్యకర్త కంకణధారులు కావాలని కోరారు. కాగా పట్టణ పార్టీ కన్వీనర్‌గా నియమి తులైన తుమ్మేపల్లి నరేంద్రరావును ఆర్యవైశ్య సంఘ నాయకులు కొత్తా పురుషోత్తం, సిహెచ్ కొండ తదితరులు అభినందిస్తూ సభలో సత్కరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాదు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నాయకులు ముత్తినేని విజయశేఖర్, బాజీ, బత్తుల రామారావు తదితర పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొ న్నారు. **కొసమెరుపు** మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సమావేశంలో పాల్గొనలేదు. రాఘవేంద్రకు ఆహ్వానం లేదని, అందువల్ల మనస్తాపంతో సభకు రాలేదని కార్యకర్తలు చెవులు కొరు క్కుంటున్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన రాఘవేంద్రకు సముచిత గౌరవం లభిం చటంలేదని ఆయన అనుయాయుల ద్వారా వ్యక్త మవుతోంది మరి.

## తెలంగాణలో 60 రోజులు రేవంత్ పాదయాత్ర

**హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త:** తెలంగాణలో ఫిబ్రవరి 6వ తేది నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభమవుతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 6వ తేది నుంచి మొదలయ్యే పాదయాత్ర 60 రోజులపాటుసాగుతుందన్నారు. భద్రాచలం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల నుంచి పాదయాత్ర ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. రాహుల్‌గాంధీ 3500 కిలోమీటర్లు 150 రోజులు పాటు కన్యాకఉమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర సాగిస్తున్నారన్నారు. బిజెపి కుట్రలను తిప్ప కొట్టేందుకు 150 కోట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఆయన జోడో యాత్ర మొదలు పెట్టారన్నారు. భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రతి గుండెకు చెరవేరడానికి హాత్ సే హాత్ జోడో యాత్ర, వాస్తవానికి జనవరి 26న కశ్మీర్‌లో రాహుల్‌గాంధీ యాత్ర ముగిస్తే అదే రోజు తెలంగాణలో యాత్రను మొదలు పెట్టాలని అనుకుంటున్నట్లు తెలిపారు. కానీ భద్రతా కారణాల చూపి జనవరి 26న కశ్మీర్‌లో రాహుల్‌గాంధీ జాతీయజెండా ఎగురవేయకుండా బిజెపి కుట్రచేస్తుందన్నారు. కశ్మీర్‌లో జెండా ఎగరేసి తీరాల్సిందేనని రాహుల్ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నెల 30న కశ్మీర్‌లో రాహుల్ జాతీయ జెండా ఎగరవేస్తారని అన్నారు. ఈకార్యక్రమానికి టిపిసిసి, సిఎల్‌పితో సహా తెలంగాణ ముఖ్య నాయకులంతా ముగింపు సభకు హాజరు అవుతారని అన్నారు. తరువాత ఫిబ్రవరి 1న కేంద్రం బడ్జెట్, ఫిబ్రవరి 3 నుంచి శానసభ సమావేశాలు, ఫిబ్రవరి 5న రాష్ట్ర బడ్జెట్ ఉండే అవకాశం ఉందని, ఈ దృష్ట్యా హాత్ సే హాత్ జోడో యాత్రను ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభి స్తున్నామన్నారు. ఫిబ్రవరి 6న హాత్ సే హాత్ జోడో కార్యక్రమనికి సోనియాగాంధీ, ప్రియాంకగాంధీగానీ ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తీర్మానించామన్నారు. ఈయాత్రంలో హాత్ సే హాత్ జోడో యాత్ర స్టిక్కర్, రాహుల్‌గాంధీ లేక, మోడి, కెసిఆర్ వైఫల్యాలపై చార్జ్‌షీట్ వంటి కార్యక్రమాలకు ఏఐసిసి కార్యక్రమాలు అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. జనవరి 26న రాష్ట్ర వ్యాప్తగా అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరిస్తారన్నారు. దీంతో హాత్ సే హాత్ జోడో యాత్ర లాంఛనంగా ప్రారంభమవుతుందన్నారు. ఈయాత్రను సమన్వయం కోసం పరిశీలకులను నియమించడం జరుగుతుందన్నారు. బాధ్యతగా పనిచేయని వారిని తప్పించి కొత్తవారికి బాధ్యతలు అప్పగిస్తాం అన్నారు యాత్రలో పాల్గొనని వారిపై కూడాచర్యలు ఉంటాయన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి దేవాన్ష్ చౌహాన్

## కేంద్ర పథకాలకు పేర్లు మార్చి అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**పుట్టపర్తిటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి వైకాపా ప్రభుత్వం తమ సొంత పథకాలుగా అమలు చేస్తున్నదని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవాన్స్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సాయి అరామం నందు శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్ రెడ్డి, అధ్యక్షతన పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎంతవరకు జిల్లాలో అమలు అవుతున్నాయో తెలుసుకోవాలని కేంద్ర ప్రభుత్వం హిందూపురం పార్లమెంట్‌కు ఇన్‌చార్జ్‌గా తనను నియమించిందన్నారు.

కలెక్టర్‌తో ప్రతినెలా సమీక్షా సమావేశం నిర్వహించి పథకాల అమలుతీరుపై సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సునీల్ దేవదాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, ప్రవాస్ యోజన జిల్లా కన్వీనర్ పార్థసారథి, ఉత్తమ్ రెడ్డి, జిఎం శేఖర్, వమిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమతి సురాతని, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిఅల్ల మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, కొండమరాజు, హరికృష్ణగౌడ్, బాగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



చెరువులో దొరికిన ఆధార్‌కార్డులు తదితరాలు

## పోస్టల్ డిపార్ట్‌మెంట్‌పై కలెక్టర్ సీరియస్

నాగసాల చెరువులో ఆధార్‌కార్డులు లభ్యంపై ఆరా

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 21, ప్రభాతవార్త:** జడ్చర్ల పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై మహబూబ్‌నగర్ కలెక్టర్ సీరియస్ అయ్యారు. ప్రజలకు చేరవేయాల్సి న వందలాది ఆధార్, ఏటీఎం కార్డులు, ఇతరత్ర విలువైన పత్రాలు చెరువులో వేయడంపై సర్వత్రా చర్చనీ యాంశమైంది. వివరాల్లోకి వెళ్తే..మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిధిలోని నాగసాల చెరువులో విలువైన వందలాదిగా ఆధార్, ఏటీఎం,కోర్టు సమన్లు, లైసెన్సులు, ఇతర విలువైన కార్డులు కుప్పకుపలుగా చెరువులో తేలియాడుతూ కనిపించడంపై సోషల్ మీడియాలో వీడియోలు, ఫోటోలు వైరల్ అయ్యాయి. ఈ విషయం కలెక్టర్ వెంకట్రావు దృష్టికి వెళ్లడంతో పోస్టల్ డిపార్ట్‌మెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎంతో విలువైన ఖర్చుతోతో వ్యయ ప్రయాసాతలో కూడు కున్న కార్డులను అలా నిరుపయోగంగా పారేయడంపై సీరియస్ అయ్యారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. దీంటో వెంటనే సంబంధిత పోస్టల్, రెవెన్యూ సిబ్బంది కార్డులను స్వాధీన పర్చుకున్నారు. పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంఘటనా స్థలానికి విచారణ చేపట్టా రు. పూర్తిస్థాయిలో విచారణచేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్య, వైద్యం, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** వచ్చే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రాధాన్యతా రంగాలకు అధిక నిధులు కేటాయించాలని, అదే సమయంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలుపై దృష్టి సారించాలని, అదే సమయంలో వాటి అమలులో ఉన్న లోపాలు, లొసుగులను ఎత్తి చూపుతూ వాటిని సరిదిద్దాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జిజి) సూచించింది. ఈ మేరకు రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల విషయమై ఆర్థిక మంత్రి హరీష్‌రావుకు ఎఫ్‌జిజి కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి రాసిన ఒక లేఖలో పలు సూచనలు, సలహాలు చేశారు. విద్య శాఖకు కేటాయిస్తున్న నిధులు జీతభత్యాలకే సరిపోవడం లేదని, మంచి నీరు, మరుగుదొడ్లు, ప్రహారీగోడలు వంటి మౌలిక సదుపాయాలు లేక విద్యాలయాలు శిధిలావస్థలో ఉన్నాయని, మన ఊరు-మన బడిలో ఒక బడిని కూడా బాగు చేయలేదని, వీటికి రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతానికి తగ్గకుండా నిధులు కేటాయించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, పరికరాలు, డాక్టర్ల కొరత వంటి వాటిని తీర్చాలని, ఇందుకు మొత్తం బడ్జెట్‌లో 10 శాతం తక్కువ కాకుండా కేటాయింపులు జరపాలని సూచించారు. అలాగే పంచాయితీలు, మున్సిపాలిటీలకు ఒక హక్కుగా అధిక నిధులు కేటాయించాలని, వాటికి విడుదల చేయాల్సి న బకాయిలను చెల్లించాలని అందుకు 25 శాతం శాతం నిధులు కేటాయించాలన్నారు. ఇక రైతు బంధు మంచి కార్యక్రమం అయినా దీన్ని చిన్న, సన్నకారు, మధ్య తరగతితో పాటు, 10 ఎకరాలు లోపు ఉన్న రైతులకు మాత్రమే వర్తింప చేయాలని, వ్యవసాయ పెట్టుబడికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని చెప్పారు. అలాగే నీటిపారుదల శాఖకు ఒక ఏడాది సెలవు ప్రకటించి, పెండింగ్, ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల డిపిఆర్‌లు, పెండింగ్ అనుమతులు తీసుకున్న తదుపరే పనులు మొదలు పెట్టాలన్నారు. దళిత బంధు ఒక చక్కటి కార్యక్రమమని, అయితే ఇందులో చాలా లోపాలు ఉండడంతో అనుకున్న ఫలితాలు రావడం లేదని, అక్రమాలు, లోపాలను సరిదిద్దాలని తెలిపారు. రంజాన్, క్రిస్మస్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బతుకమ్మ చీరలు వంటి ఉచితాలపై చేసే ఖర్చును నిలిపివేయాలన్నారు. పెట్రోలు, డీజిల్‌పై పన్ను తగ్గించాలని, మద్యం విచ్చలవిడి లభ్యతపై నిషేధం ఉండాలని, రైతు బీమాను నిలిపివేసి, పంటల బీమాను అమలు చేయాలని, ప్రభుత్వ భూములను అమ్మ రాదని, బడ్జెట్‌లో సంక్షేమ పథకాలపై 25 శాతం నిధులు ఖర్చు చేయాలని ఆర్థిక శాఖకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## నేడు ఎఇఇ పరీక్ష

ఉదయం, మధ్యాహ్నం నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షను నేడు(ఆదివారం) తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమి షన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్వహించనుంది. పరీక్షను 7 జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లోని 1540 ఏఈఈ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 3న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ నంబర్12/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షకు సంబంధించి 81,548 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో శనివారం సాయంత్రం వరకు 74,192 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఏఈఈ పరీక్షను నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. తిరిగి మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు 45 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రం లోని వెళ్లాల్సి ఉంటుందని కమిషన్ ప్రకటించింది. హాల్ టికెట్స్‌లో ఫోటో సరిగా లేకపోయినా.. బ్లర్‌గా ఉన్న అభ్యర్థులు గెజిటెడ్ అధికారితో మూడు ఫోటోలపై అటెస్టేషన్ చేయించుకొని పరీక్షకు హాజరుకావల్సి ఉంటుందని ప్రకటించింది. లేకపోతే పరీక్షకు అనుమతి ఇవ్వబోమని తెలిపింది.

## హాస్టల్ భవనంపైనుంచి దూకి ఇఫ్లూ విద్యార్థిని ఆత్మహత్య



అంజలి (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 21, ప్రభాత వార్త:** కుటుంబ కలహాలతో ఓ యూనివర్సిటీ విద్యార్థి హాస్టల్ భవనంపై దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్తె అంజలి 22) ఇఫ్లూ యూనివర్సిటీలో ఎం.ఏ. ఇంగ్లీష్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ఇదిలా ఉండగా హర్యానాలో ఉంటున్న అంజలి తల్లిదండ్రులు తరుచుగా గొడవలు పడుతుండే వారు. ఇటీవల కూడా ఆమె తల్లిదండ్రులు గొడవ పడ్డారని తెలిసింది. దీంతో అంజలి కలత చెంది మనోవేదనకు గురై తన సహచర విద్యార్థిర్థులు చూస్తుండగానే శుక్రవారం రాత్రి హాస్టల్ 4వ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. తోటి విద్యార్థులు వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. హాస్టల్ విద్యార్థులు ఇచ్చిన సమాచారంతో ఓయు పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసు పత్రికి తరలించారు. సమాచారాన్ని మృతురాలి తల్లిదండ్రులకు అందించినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడిన అంజలి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని తెలుస్తుంది. ఆమె మృతికి కారణమైన విషయాలపై పోలీసులు దర్యాప్తు చేయాలని విద్యార్థులు డిమాండ్‌చేశారు. కేసును ఓయు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన ట్రైనీ ఐపిఎస్‌లు

- సిటీ పోలీసు చరిత్ర, టెక్నాలజీ వాడకంపై యువ ఐపిఎస్‌లకు వివరించిన కొత్వాల్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న 74 బ్యాచ్‌కు చెందిన 195 మంది యువ ఐపిఎస్ అధికారులు శనివారం నాడు బంజా రాహిల్స్‌లోని పోలీ సు కమాండ్ కంట్రోల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా యువ ఐపిఎస్‌లకు సిటీ కొత్వాల్ ఆనంద్ స్వాగతం పలకడంతో పాటు 1847లో ఏర్పా టైన సిటీ పోలీసు విభాగం అప్పటి నుంచి మారుతూ నేటి వరకు ఎలా వచ్చిందనే అంశాలకు సంబంధించిన చరిత్ర గురించి వివరించారు. దీంతో పాటు పోలీసు కమా ండ్ కంట్రోల్ ఏర్పాటు, దీనివల్ల కలుగుతున్న ప్రయోజనాలు, సిసి టివిల ఏర్పాటు, వీటివల్ల కలుగుతున్న ప్రయోజనాలు, టెక్నాలజిని పోలీసులు ఏ విధంగా వాడుతున్నారనే అంశాలపై యువ ఐపిఎస్‌లకు ఆనంద్ సుదీర్ఘంగా వివరించారు. పోలీసుల విధుల్లో నేడు టెక్నాలజీ వాడకం అనేది తప్పనిసరిగా అయ్యిందని ఆయన అన్నారు. టెక్నాలజిని వాడడం ద్వారా శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, నేరగాళ్ల పట్టివేత, ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా హైదరాబాద్‌లో చేబట్టిన రోప్ ప్రాజెక్టు వంటి అంశాలను కూడా ఆయన వివరించారు. మతపరమైన సున్నిత అంశాలను ఎలా అధిగమించాలి, సోషల్ మీడియాలో వస్తున్న అడ్డగోలు పోస్టింగులను ఎలా నివారించ చాలనే వాటిపైనా కొ త్వాల్ యువ ఐపిఎస్‌లకు వివరించారు. దీం తో పాటు మహిళల భద్రతకు సంబంధించి సమర్థంగా పనిచేస్తున్న షి బృందాలు, భరోసా కేంద్రాల గురిం చి కూడా ఆయన తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నేరాల విషయంలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు సునీతారెడ్డి, చింతమనేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన ట్రైనీ ఐపిఎస్‌లకు సిటీ పోలీసు చరిత్ర, టెక్నాలజీ వాడకంపై యువ ఐపిఎస్‌లకు వివరిస్తున్న కొత్వాల్ ఆనంద్

## విద్యుత్ సంస్థల్లో పొంచి ఉన్న ఆర్థిక సంక్షోభం

- సాంకేతిక సామర్థ్యం అద్భుతంగా ఉన్నా.. ఆర్థికంగా వెనుకబాటు
- మీటర్ అమ్మకాలు పెంచి వృధా ఖర్చులు తగ్గించాలి
- ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి
- విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ల డైరీ ఆవిష్కరణలో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** సాంకేతిక సామర్థ్యంలో తెలంగాణ విద్యుత్ సంస్థలు దేశంలోని ఇతర డిస్కంల కంటే ముందున్నా.. ఆర్థికంగా వెనకబడి పోయాయని నష్టాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ఆయా పంపిణీ సంస్థల మనుగడే ప్రశార్థకంగా మారే ప్రమాదం ఉందని ఈనష్టాల నుంచి విద్యుత్ సంస్థలను గట్టెక్కించాలంటే మీటర్ సేల్స్ పెంచి అంతర్గత వృధా ఖర్చులు తగ్గించుకోవాలని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు అన్నారు. ఈమేరకు శనివారం చిక్కడపల్లి ఆర్టీసీ కళ్యాణమండపంలో తెలంగాణ విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.అశోక్, ప్రధాన కార్యదర్శి పి.అంజయ్యల ఆధ్వ ర్యంలో నిర్వహించిన విఏఓఏటీ 2023డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి టీఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి, ఎన్‌పిడిసిఎల్ సిఎండీ గోపాల్‌రావులతో కలిసి హాజరై డైరీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ "ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం, ట్రాన్స్ కో,జెన్‌కో సంస్థలు కొంత మెరుగ్గా ఉన్నా..పంపిణీ సంస్థలు మాత్రం నష్టాల్లో ఉన్నాయి. ప్రభుత్వం ఇప్పటికే అనేకవిధాలుగా సహకరించింది. అయినా నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. నష్టాల్లో ఉన్న సంస్థలను లాభాల భాట పట్టించాల్సి న బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉంది. లేదంటే సంస్థల మనుగడే కాదు ఉద్యోగుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం లేకపోలేదు. ప్రస్తుతం రోజుకోరకమైన సైబర్ క్రైం వెలుగు చూస్తుంది. విద్యుత్ సంస్థలకు ఈక్రైం సవాలు విసురుతుంది. ఇంజనీర్లు ,అకౌంటెంట్లు ఎప్పటికప్పుడు వృత్తినైపుణ్యం మెరుగుపరుచుకోవాలి. సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా చూడాలి. సాంకేతిక పరిజ్ఞానమే కాదు. ఆర్థిక వనరులు వారి చేతికి చిక్కకుండా చూడాల్సి న బాధ్యత ఉద్యోగులపై ఉంది. అకౌంటెంట్లు కేవలం అకౌంట్స్‌ను నిర్వహించడమే కాదు. బ్యాలెన్స్ షీట్‌ను మెయింటెన్ చేయాలి. సంస్థ ఖాతాలో నిల్వలు ఉన్నప్పుడే అవసరానికి ,అభివృద్ధి పనులకు బ్యాంకులు, ఇతర సంస్థ లు అప్పులు ఇవ్వడానికి ముందు వస్తాయి. విద్యుత్ సంస్థల నిర్వహణ ,విస్తరణ కోసం ఇప్పటి వరకు రూ.37వేలకోట్లు ఖర్చు చేశాం. ఉత్పత్తి సరఫరా వ్యవస్థలను పూర్తిగా ఆధునీకరిచంచడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా గృహాలు పరిశ్రమలకు ,రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఉద్యోగులు మరింత నిబద్ధతతో పనిచేసి వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేయాలి" అని సిఎండీ ప్రభాకర్‌రావు అన్నారు.




డైరీ ఆవిష్కరిస్తున్న సిఎండిలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, గోపాల్‌రావు, అంజయ్య తదితరులు

### ఆ డబ్బులు సొంతానికి వాడుకుంటే ఎలా?: ఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

వినియోగదారుల నుంచి వసూలు చేసిన విద్యుత్ బిల్లులను వెంటనే సంస్థ ఖాతాల్లో జమ కావడం లేదని వీటిని కొంతమంది సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి అన్నారు. వరుస డోర్‌లాక్‌లు, మీటర్ స్టకప్‌లు, బర్న్ వంటి అంశాలను ఈఆర్‌ఎలు మానిటరింగ్ చేయకుండా పరోక్షంగా సంస్థ నష్టాలకు కారణమవుతు న్నారన్నారు. వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లులకు సంబంధించిన మొత్తాన్ని సొంత అవసరాలకు వాడుకుంటే ఎలా ? ఈఆర్ఓ కేంద్రాల్లోని అకౌంటెంట్లు ఏంచేస్తున్నారు..? ఎప్పటికప్పుడు బిల్లులు ,ఇతర అంశాలను మానిటరింగ్ చేయాల్సి బాధ్యత మీపై లేదా ? ఈఆర్ఓ కోఆర్డినేటింగ్ మీటింగ్‌లో ఏం చర్చిస్తున్నారు? ఈచిన్న విషయాన్ని కూడా చెప్పాలా ? ఆన్‌బిల్డ్ సర్వీసులపై ఎదుకింత నిర్లక్ష్యం ?మీటరు రిలీజ్ చేసినప్పటినుంచి విధిగా బిల్లుంగ్ నమోదు చేయాల్సి ందేనని లేకుంటే సంస్థకు ఆర్థిక కష్టాలు తప్పవని సిఎండీ అన్నారు. అలాగే ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించని సర్వీసులను ఉపేక్షించ వద్దని సెక్షన్ల వారిగా సమీక్షలు నిర్వహించి .వృధా ఖర్చులు విద్యుత్ లీకేజీలను అరికట్టాల్సి న బాధ్యత అకౌంటెంట్స్ పై ఉందన్నారు. ఈకార్యక్రమంలో జెఎండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు నరసింహ్మారావు, టిర్‌కేరావు, తిరుపత్తిరెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు నాజర్ షరీఫ్, అనురాధ, పరమేష్, అనిల్, స్వామి, వీరస్వామి, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభంపై పిఆర్‌టియు హర్షం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బదలీలు, పదోన్నతుల ప్రక్రియపై ఉన్న నిషేధాన్ని తొలగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 91 విడుదల చేయడం పట్ల పీఆర్‌టీయూ టీఎస్ హర్షం ప్రకటించింది. జీవో నంబర్ 91 జారీ చేయడంతో రాష్ట్రంలో పదోన్నతుల ప్రక్రియకు మార్గం సుగమం అయిందని.. ఇందుకు తమ సంఘం తరపున హర్షం ప్రకటిస్తున్నట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఉత్తర్వులు వెలువరింప చేసిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, విద్యా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశ విదేశాల్లో సిటీ కళాశాల విద్యార్థుల్లేని రంగమే లేదు!

కళాశాల విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్




సదస్సులో కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్ ప్రసంగిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 21, ప్రభాతవార్త :** పూర్వ విద్యార్దులను కేవలం ఆర్థిక కోణంలోనే చూడకుండ విద్యార్దులలో జ్ఞాన వనరులను అభివృద్ధి చేసే విధంగా వారి నుంచి సేవలు అందుకోవాలని రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిత్తల్ అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాల అలుమ్ని కమిటి,ఐక్యూఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన నూతన విద్యా విధానం (2020) సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్దులు ప్రస్తుత విద్యార్దులకు మార్గ దర్శకులుగా, జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవటానికి కౌన్సిలర్లుగా దోహదపడాలని తెలిపారు.పూర్వ,ప్రస్తుత విద్యార్దులు ఎన్ని సార్లు కలుసుకుంటే అంత అనుబంధం పెరిగి ఆయా విద్యా సంస్థల అభివృద్ధి చెందుతాయని తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య యస్వీ సత్యనారాయణ అన్నారు.మట్టి కాళ్లతో,రబ్బరు చెప్పులతో సిటీ కళాశాలలో అడుగు పెట్టిన తాను ఉప కులప తిగా సాహితీ వేత్తగా ఎదగటానికి సిటీ కళాశాల సంస్థ పునాదులు వేసిందని ఆయన తెలియజేశారు. తాను సినీనటుడు కావటానికి ప్రధాన కారణం సిటీ కళాశాలలోని వాతావరణమేనని సినీనటుడు తిరువీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాలభాస్కర్,కన్వీనర్ డా.జె.నీరజ, సదస్సు సంచాలకులు డా.పావనీ, డా.రవిచంద్ర, డా.సీతారాం, డా.అయోధ్యరెడ్డి, డా.రజనీ, ఫర్హత్ నాజ్నిన్, డా.ఝాన్సీతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆధునిక సాంద్రత పద్ధతిలో సాగు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ పంటలను నూతన విధానంతో సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ సిద్ధమైంది. వీటిలో ప్రధానంగా పత్తి పంట సాగులో ఈ నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. చైనా దేశంలో అమలు చేస్తున్న ఆధునిక సాంద్రత పద్దతిని తెలంగాణలో అమలు చేయాలని నిర్ణయించారు. ఆధునిక సాంద్రత పద్దతిలో ఒక్కో ఎకరంలో 20 నుండి 30 క్వింటాళ్ల పత్తి దిగుబడి చైనాలో వస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ అదే స్థాయిలో పత్తి దిగుబడి తీసుకు రావాలని పట్టుదలతో అధికారులు ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ పత్తికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. దీంతో పత్తిలో అధిక దిగుబడులు సాధించేందుకు గాను ఆధునిక పద్దతిలో పత్తినిన సాగు చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాను ప్రయోగాత్మకంగా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలోనే వానాకాలం సీజనులో నల్లగొండ జిల్లాలో 1,356 ఎకరాలు, సూర్యాపేట్ జిల్లాలో 188 ఎకరాలు, భువనగిరి జిల్లాలో 300 ఎకరాల్లో అధిక సాంద్రత పద్దతిన పత్తిని సాగు చేశారు. ఈ పద్దతి ఇక్కడ విజయవంతం కావడంతో వచ్చే సీజను నుండి మరిన్ని జిల్లాలకు విస్తరించే యోచనలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

## నిషిద్ధ ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన నిషిద్ధ ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరు యువకులు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ఈ సిగరెట్లను చట్ట వ్యతిరేకంగా కాలేజి విద్యార్థులకు, టీనేజి కుర్రాళ్లకు విక్ర యిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 40 ఈ సిగరెట్లను రెండు సెల్‌ఫోన్లను, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చే శారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. బోయిన్‌పల్లికి చెందిన మహమ్మద్ అబ్దుల్ రజాక్ (19), మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ (18)లు పనీపాట లేకుండా తిరుగుతూ ఇటీవలే నిషిద్ధ ఈ సిగరెట్లను కాలేజి విద్యార్థులకు, టీనేజి కుర్రాళ్లకు అమ్మసాగారు. ఈ సిగరెట్లు మామూలు సిగరెట్లలా వుండవు. సిగరెట్ లైటర్ తరహాలో వుండి చూసేందుకు ఆకర్షణీయంగా వుంటుంది. ఇందులో ప్రమాదకరమైన నికోటిన్‌తో పాటు ఘా టైన వాసన, మత్తు కలిగించే రసాయన పదార్థాలు ద్రవ రూపంలో వుంటాయి. లైటర్ లేదా అగ్గిపెట్టె సహాయంతో వీటిని వెలిగించి పీల్చేందుకు అవకాశం వుంటుంది. చూసేందుకు ఇది బాగానే వున్నా ఒక్కసారి వీటికి అలవాటు పడ్డవారు ఆ తరువాత బానిసలుగా మారి, వ్యసనపరులై తమ జీవితాలను నాశనం చేసుకుంటారు. ఈ క్రమంలోనే వీటిని కేంద్రంతో పాటు రాష్ట్ర సర్కారు చాలా కాలం క్రితమే నిషేధించింది. అయినప్పటికీ వీటి తయారీ పలుచోట్ల జరుగుతునే వుంది. ముంబయిలో వీటి తయారీ ఎక్కువగా వుంటుండడం గమనార్హం. నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ రజాక్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్‌లు ముంబాయి నుంచి తక్కువ ధరకు వీటిని కొని హైదరాబాద్‌లో కాలేజి విద్యార్థులకు, టీనేజి కుర్రాళ్లకు 2500 రూపాయలకు అమ్మసాగారు. వీటి అమ్మకాల కోసం వీరిద్దరు సోషల్ మీడియాలో వపేస్ హైదరా బాద్ అనే పోస్టింగ్ వుంచి కాలేజి విద్యార్థులకు, టీనేజి కుర్రాళ్లను ఆకట్టుకుంటున్నారు. కాగా వీరి గోల్‌మాల్ వ్యవహారలపై సమా చారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం సాయంత్రం గాంధీ భవన్ పక్కనే గల షెజాన్ హోటల్ వద్ద దాడిచేసి ఇద్దరిని పట్టుకు న్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద 40 ఈ సిగరెట్లను జప్తు చేశారు. దీంతో పాటు రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని కూడా జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బేగంబజార్ పోలీసులకు అప్పగించారు.

## ఐదేళ్లు పూర్తయిన జిహెచ్‌ఎంలకు తప్పనిసరి బదలీలు చేయాలి

గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం వినతి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగబోయే బదలీల్లో 5 సంవత్సరాలు పూర్తయిన గెజిటెడ్ హెడ్మాష్టర్లకు తప్పనిసరి బదలీలు చేపట్టాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యా శాఖమంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి శనివారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ గంగారెడ్డి, కోశాధికారి తుకారాం వినతిపత్రం సమర్పించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఒక పాఠశాలలో ఉండే గరిష్ట కాలం పూర్వం వలే 5 సంవత్సరాలు కాకుండా.. 8 సంవత్సరాలని కొన్ని పత్రికలోలన వచ్చిందని.. దీంతో రాష్ట్రంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు 5 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వారికి బదలీలకు గతంలో లాగా అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. 8 సంవత్సరాలు కొనసాగిస్తే దూర ప్రాంతాల నుంచి దగ్గరి ప్రాంతాలకు బదలీ కోరుకునే ప్రధానో పాధ్యా యులకు అవకాశాలు సన్నగిల్లుతా యన్నారు.

## నార్కోటిక్ డ్రగ్స్ కేంద్రంపై పోలీసుల దాడి


- ముగ్గురి అరెస్టు.. పరారీలో మరొకరు
- 600 గ్రాముల డైజోఫామ్, ఒక కారు, మోటర్ సైకిల్, తయారీయంత్రం పరికరాలు, 60 డ్రమ్ముల కెమికల్స్ సీజ్
- వివరాలు వెల్లడించిన పటాన్‌చెరు సిఐ వేణుగోపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 21, ప్రభాతవార్త:** అక్రమంగా తయారు చేస్తున్న నార్కోటిక్ డగ్స్ కేంద్రంపైం పటాన్‌చెరు పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురికి అరెస్టు చేశారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో శనివారం సిఐ వేణుగోపాల్‌రెడ్డి, క్రైమ్ సిఐ బీసన్నలు వివరాలను వెల్లడించారు.
తిరుపతికి చెందిన మదన్ మోహన్‌రెడ్డి, గుంటూరుకు చెందిన గురువారెడ్డి, దుబ్బాక మండలం ధర్మాజీపేట చెందిన మనోహర్, నరేందర్ గౌడ్ లతో కలిసి మండలంలోని ఇస్నాపూర్ శివారులో గల కెఎస్ఎం జనరిక్ ఫార్మసిటికల్స్ లిమిటెడ్ పరిశ్రమ పక్కన గల షెడ్డులో ల్యాబ్‌లి వివిధ రకాల మత్తు పదార్థాలతో డైజోఫామ్- ఆల్ఫాజోలం పౌడర్‌ను తయారు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ రామనాయుడు సిబ్బందితో తయారి కేంద్రంపై దాడి చేసి మదన్మోహన్‌రెడ్డి, గురువారెడ్డి, మనోహర్‌లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారించాక నిషేదిక మత్తు పదార్థాలు తో డైజోఫామ్-ఆల్ఫాజోలం డ్రగ్స్‌ను తయారు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ల్యాబ్‌లో నంచి 600 గ్రాముల నకిలీ డైఫోఫ్లామ్-అల్ఫా జోలం, ఒక కారు, మోటర్ సైకిల్ తయారు చేయుటకు ఉపయోగించే నాలుగు యాంత్ర పరికరాలు, తయారు చేసేందుకు ఉపయోగించే 60 డ్రమ్ములు కెమికల్స్‌ను సీజ్ చేశారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మరొక నిందితుడు నరేందర్ గౌడ్ పరారిలో ఉన్నట్లు చెప్పారు.
పారిశ్రామిక ప్రాంతంలో మూతపడ్డ పరిశ్రమలపై నిఘ పెట్టనున్నట్లు చెప్పారు. ఈ దాడిలో ఏఎస్ఐ అశోక్, హెడ్ కానిస్టేబుల్ నరేష్, అమర్నాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.





మీడియా ముందు వివరాలను వెల్లడిస్తున్న పటాన్‌చెరు సిఐ వేణుగోపాల్‌రెడ్డి, క్రైమ్ సిఐ బీసన్న

# ఫారూఖ్‌ఖాన్ కండీషన్ !



బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ పఠాన్ చిత్రం జనవరి 25న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ సిద్ధమైంది.. దీపికా పడుకొనె, జాన్ అబ్రహం కూడ ఈ చిత్రంలో నటించారు.. ప్రస్తుతం పఠాన్ ప్రమోషనల్ కార్యక్రమాలతో చిత్రయూనిట్ బిజీగా.. ఈ క్రమంలో షారూఖ్‌ఖాన్ తన సోషల్‌మీడియా మాధ్యమంలోఎఎస్‌ఐ ఎస్ఆర్కే సెషనల్స్ లో పాల్గొన్నారు. ఇందులో తన ఫ్యాన్, నెటిజన్స్‌ను ఆయన ప్రశ్నలు చేయమన్నారు.. అందులో ఆయన కొన్నిఫన్నీ ప్రశ్నలకు, సమాధానాలు ఇచ్చారు. లాంటి ప్రశ్నల్లో ఓ ప్రశ్న దానికి షారూఖ్‌ఖాన్ ఇచ్చిన సమాచారం అందరి దృష్టిని ఆకర్షించింది.. ఓ అభిమాని షారూఖ్‌తో హాయ్ సర్ మూవీ రిలీజ్ అయినపుడు మీరు తెలుగు రాష్ట్రాల్లో మూవీ థయేటర్స్ కి వస్తారా అని ప్రశ్నించారు.. దానికి షారూఖ్ సమాధానం చెబుతూ తప్పకుండా.. అయితే నన్ను రామ్ చరణ్ తీసుకెళితేనే వస్తాను అని అన్నారు. షారూఖ్ ఇచ్చిన సమా ధానం.. అందులో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ గురించి ఆయన ప్రస్తావించటం అందరినీ అకట్టు కుంది.. ఇద్దరు సూపర్‌స్టార్స్ షారూఖ్ ఖాన్ , రామ్ చరణ్ వారి అభిమానులను సర్‌ప్రైజ్ చేయటం ఇదేమీ కొత్త కాదు.. జనవరి 10న పఠాన్ తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను రామ్‌చరణ్ తన సోషల్‌మీడియా మాధ్యమం ద్వారా విడుదల చేసియూనిట్‌కు అభినందనలు తెలిపారు. అపుడు షారూఖ్ స్పందించిన సోషల్‌మీడియాలో సెన్సేషన్ అయ్యింది.. అలాగే ఇపుడు కూడ ఆయన రామ్‌చరణ్ గురించి ప్రస్తావించటం ఇంటర్నెట్‌లో వైరల్‌అవుతుంది..

# చేయబోయే పాత్రే డ్రీమ్ రోల్‌గా భావిస్తా



**టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హెల్సమ్‌ఫ్యామిలీ ఎంటర్ టైనర్ రైటర్ పద్మభూషణ్.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలోటీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, లహరిఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు.. రైటర్ పద్మభూషణ్ ఫిబ్రవరి 3న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలోకీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు ఆశిస్ విద్యార్థి మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రంలో మీ పాత్ర గురించి చెప్పండి?**

రైటర్ పద్మభూషణ్ ఒక మధ్యతరగతి తండ్రిగా కన్పిస్తా.. ప్రతి తండ్రిలానే తన కొడుకు ఏదో సాధిస్తాడనే ఆశపడే తండ్రి పాత్ర ..తనకి ఒక ఫిక్స్ లైఫ్ స్టయిల్ ఉంటుంది.. ప్రతి రూపాయిని లెక్కపెట్టుకునే తండ్రి.. అయితే తనజీవితంలో ఏదో డిఫరెంట్‌గా జరుగుతుంది.. చివరల్లో ఒక అద్భుతమైన ట్విస్ట్ ఉంటుంది.. సినిమా చూసినవారు రివ్యూ ఇవ్వండి.. కానీ దయుంచి ఆ ట్విస్ట్‌ను మాత్రం రివీల్ చేయవద్దు.. చాలా మంచి హ్యూమర్ , ఎమోషన్ ఉంటుంది.చాలా నిజాయితీగా తీసిన చిత్రమిది..

**మీ కెరీర్‌లో చాలాపెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశారు కదా.. ఇపుడు కొత్తవాళ్లతో చేయటం ఎలా అన్పించింది?**

నేనుఎపుడూ పెద్ద సినిమా, చిన్న సినిమా అనిచూడను.. .వచ్చిన పాత్రను నచ్చిన పాత్రనిచేసుకుంటూ వెళ్లటమే నాకు తెలుసు... నా వరకూ తోటి నటులతో యాక్ట్‌చేస్తున్నపుడు నా పాత్రని ఎంత వరకూ న్యాయం చేస్తున్నాననే దానిపైనే దృష్టి ఉంటుంది తప్పితే చిన్నా పెద్ద ఆలోచన ఉండదు.

**సుహాస్‌లో మీరుపరిశీలించిన విషయాలు?**

సుహాస్ చాలా సింఉల్ చాలా సహజంగా ఉంటాడు.. తనకి మంచి భవిష్యత్ ఉంటుంది.. నాని , సుహాస్‌లో చాలా సిమిలారిటీస్ కన్పించాయి.

**ఈ బ్యానర్‌లో పనిచేయటం ఎలా అన్పించింది?**

అనురాగ్, శరత్ చాలా క్లియర్ విజన్ ఉన్న నిర్మాతలు.సినిమా అంటే వాళ్లకి ప్యాషన్.. మోడరన్ మైండ్‌సెట్‌లో ఉంటారు.. వాళ్లతో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. నా సోషల్ మీడియా ప్రయాణం మొదలుపెట్టినపుడు కూడ నాకుచాలా విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు..

**మీకు డ్రీమ్ రోల్స్‌ఉన్నాయా?**

డ్రీం రోల్ అంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండదు.. తర్వాత చేయబోయే పాత్రే డ్రీమ్ రోల్‌గా భావిస్తాను.. సినిమా అనేది దర్శకుడు.. రచయితకి సంబంధించినది.. నిర్మాత ఆ కలని నిజం చేస్తాడు.. దీనికి నటులు తోడవుతారు.. మంచి పాత్ర రావాలంటే అది దర్శకుడు. రచయితపైనే ఆధారపడి ఉంటుంది. నా వరకూ అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది.. మొదట్లో చాలా వరకు విలన్‌రోల్స్ చేశాను. .ఇపుడు నేను కోరుకునే పాత్రలు, సెంట్రల్ రోల్స్ చేయాలని ఉంది.. దర్శక రచయితలకు ఓ మంచి పాత్రను అడగటానికి నాకు మొహమాటం ఉండదు.. అయితే వాళ్ల మంచిపాత్రని ఇవ్వాలన్నా అది మనం చేయగలమని నమ్మకం కల్పించటం కూడ మన బాధ్యతే.

**మీరు సీరియస్ రోల్స్ చేశారు. ఈసినిమాలో రోహిణిగారు కాంబినేషన్‌లోకామెడీ సీన్స్ చేయటం ఎలా అన్పించింది?**

నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. ఈసినిమాను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను.. ఇందులో పాత్రలన్నీ చాలా అందంగా ఉంటాయి.. అందుకే ప్రేక్షకులకు చూపించాలని చాలా ఎక్స ‌యిటెడ్‌గాఉంది.

# ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'బుట్టబొమ్మ'
## కొత్త రిలీజ్ డేట్ ప్రకటన

కాస్త ఆలస్యంగా వచ్చినా ఆ ఆలస్యాన్ని మరిపించేలా వినోదాన్ని అందిస్తామని అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించేలా బుట్టబొమ్మ సినిమా ఉంటుంది చిత్ర నిర్మాతలు నమ్మకంగా చెబుతున్నారు.అయితే జనవరి 26న విడుదల కావాల్సిన ఈసినిమా కాస్త ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 4న విడుదల చేస్తున్నట్టు తాజాగా మేకర్స్ తెలిపారు. ఈ మేరకు యూనిట్ అధికారికంగా



ప్రచారచిత్రాన్ని కూడ విడుదలచేసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా బుట్టబొమ్మ. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో రూపొందుతున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్ దాస్, ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచారచిత్రాలకు ప్రేక్షకుల నుంచి వివేశ స ్పందన లభించింది.. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే నటుడు అర్జున్‌దాస్ ఈచిత్రం తెలుగు ప్రేక్షకులకు ఓకొత్త అనుభూతిని ఇస్తుందని చెప్పారు.. నాయిక అనిఖాసురేంద్రన్ సైతం ఈ సినిమా కలర్‌ఫుల్‌గా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందని అన్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాల ను అందించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ గత ఏడాద ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి డీజే టిల్లు చిత్రాన్ని నిర్మించింది.. 2022 ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం చిన్న సినిమాగా వచ్చి సంచలన విజయాన్ని అందుకుంది. ఈఏడాది ఫిబ్రవరిలో వస్తున్న బట్టుబొమ్మ కూడ ఆ విజయాన్నిపునరావృతం చేస్తుందని చిత్ర నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు.

# సంగీత దర్శకుడు రఘు కుంచె ఎమోషనల్ పోస్ట్

ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు రఘు కుంచెకు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.. ఆయన తండ్రి మరణంతోపెట్టిన ఎమోషనల్ పోస్ట్



వైరల్ అయ్యింది.. ' నాన్నకాలంచేయటానికి కొన్ని గంటల ముందునేను తెచ్చిన కొత్తబట్టలు వేసుకుని ఫ్యామిలీతో ఉల్లాసంగా గడిపి ,దూరంగా ఉన్నవాళ్లతో వీడియో కాల్‌లో పలకరించారు. మరునాడు పొద్దున్నే లేచి స్నానం చేసి పూజ చేసుకుని బ్రేక్ ఫాస్ట్ చేసి తన కిష్టమైన కుర్చీలోకూర్చొని భగవద్గీత చదువుతూ అలాగే శాశ్వత నిద్రలోకి జారిపోయారు..' అని పేర్కొన్నారు. ఈమేరకు తన తండ్రితో కలిసి ఉన్న ఫొటోను ఆయన పోస్ట్‌చేశారు..
పలువురు ప్రముఖులు, ఆయన ఫాలోవర్స్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

**నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనందప్రసాద్ నిర్మించిన సినిమా హంట్ మహేష్ దర్శకత్వం వహించారు. ఇందులో తమిళ హీరో భరత్ ప్రధానపాత్రలో నటించారు. బాయ్స్, ప్రేమిస్తే, యువసేన సినిమాతో తెలుగు ప్రేక్షకులకుకూడ చేరువైన ఆయన.తొలిసారి స్ట్రెయిన్ తెలుగుసినిమా చేశారు. ఇందులో ఆయనది పోలీసురోల్.. రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా భరత్ మీడియాతో ముచ్చటించారు.. ఆ ఇంటర్వ్యూ విశేషాలు..**

# ఎమోషన్ ఫ్రెండ్‌షిప్ అన్నీ ఉంటాయి..



**బాయ్స్, ప్రేమిస్తే,యువసేన చిత్రాలతో తెలుగులోనూ ఫేమస్ అయ్యారు.. మీరు? మరి తెలుగు చిత్రాల్లో నటించటానికి ఎందుకింత గ్యాప్ తీసుకున్నారు.?**

నా మెయిన్ స్ట్రీమ్ తమిళ్ సో.. అక్కడ సినిమాల మీదే ఎక్కువ కాన్‌సెంట్రేట్ చేశా... వరుసగా అవకాశాలు వచ్చాయి.. తమిళ సినిమాలతో బిజీగా ఉన్నా. దర్శకుడు మహేష్‌వచ్చి ఈ స్క్రిప్ట్ చెప్పటంతో కథ నచ్చి దాదాపు పనె ్నండేళ్ల తర్వాత తెలుగులో మూవీచేశా పైగా. సుధీర్‌బాబు నాకు మంచి ఫ్రెండ్ సిసిఎల్‌లోఇద్దరం కలిసి క్రికెట్ మ్యాచులు కూడ ఆడాం.. శ్రీకాంత్‌గారు కూడ సిసిఎల్ వల్ల కాస్త కాస్త క్లోజ్ సో.. అన్నీ కుదిరి ఈసినిమా ఓకేచేశా..

**హంట్ మూవీ కథ ఎలా ఉండబోతోంది? మీ పాత్ర ఏంటి?**

కథ మా ముగ్గురి చుట్టూ తిరుగుతుంది.. ఇందులో ఆర్యన్‌దేవ అనే ఐపిఎస్ ఆఫీసర్‌గానటించాను.. నేను తమిళంలోపోలీసుగా నటించిన కాళిదాసు మూవీ...నచ్చి డైరెక్టర్ మహేష్ ఈ రోల్ ఇచ్చాడు.. హంట్ యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషన్, ఫ్రెండ్ షిప్ అన్నీఉంటాయి. ఈసినిమా తెలుగులోనూ నా మార్కెట్‌కి హెల్ప్ అవుతుందున్న నమ్మకం ఉంది..

**ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు అవుతుంది.. నటుడిగా కాకుండా హీరోగా కెరీర్ పరంగా సంతోషంగా ఉన్నారా?**

కోలీవుడ్ పరంగా సంతృప్తిగానే ఉన్నా.. ఇండస్ట్రీలో మన ప్లేస్ ఎపుడు ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు సో..నటుడిగా ఫ్లాపులు,హిట్లతో కంటిన్యూగా ట్రావెల్‌చేస్తున్నా.. అయితే ప్రతి మూవీప్రాసెస్‌ను ఎంజాయ్‌చేస్తూ వస్తున్నా... ఒక నటుడిగా ఫ్లాపులు,, హిట్లతో కంటిన్యూగా ట్రావెల్ చేస్తున్నా.. అయితే ప్రతి మూవీ ప్రాసెస్‌నుఎంజాయ్ చేస్తూ వస్తున్నా.. ఒక నటుడిగా అదే నాకు ఇంపార్టెంట్

**తమిళ, తెలుగు, మలయాళం..ఇలా మూడు భాషల్లోనూ నటిస్తున్నారు.. వీటిల్లో మిగతా ఇండస్ట్రీలకీ టాలీవుడ్‌కి ఎంలాంటి తేడాలు ఫీలయ్యారు?**

స్టార్ట్,కెమెరా, యాక్షన్, ఏ భాష అయినా ఏ ఇండస్ట్రీ అయినా అంతే , తేడాలంటూ ఏమీ పెద్దగా ఉండవు. కానీ, గత అయిదారేళ్లుగా తెలుగు సినిమాల స్కోప్.. మార్కెట్ జరిగింది. సరికొత్త కంటెంట్‌తో లార్జన్ దేన్ లైఫ్ కథలు వస్తున్నాయి.. ఇక్కడ సినిమాలు మిగతా సౌత్ భాషల్లో అక్కడి సినిమాలు ఇక్కడా రీమేక్‌అవుతున్నాయి.. సో. ఒక ఇండస్ట్రీలో విజయవంతమైన చిత్రాలను మరో ఇండస్ట్రీ రీమేక్ చేస్తున్నది.

**మీ గతచిత్రాలతో పోలిస్తే..ఈసినిమా కోసం లుక్ బాగా చేంజ్ చేసినట్టున్నారు?**

తమిళ్ మూవీ కాళిదాసులో నాలుక్ చూసి డైరెక్టర్ మహేష్ ఈ మూవీలోనూ అలాగే ఉండాలనుకున్నారు.. ఆ సినిమా హిట్ కాబట్టి సెంటిమెంట్ కూడ వర్కవుటవుతుందని అదే లుక్‌తోనటించా.

**ఈసినిమా కోసం ఎక్కడెక్కడ షూట్ చేశారు? ఎలాంటి లొకేషన్స్‌లో చిత్రీకరించారు?**

కథ ప్రధానంగా హైదరాబాద్‌లోనే నడుస్తుంది.. కొన్నియాక్షన్ పార్ట్స్ హైదరాబాద్ సహా ఫారిన్‌లో కూడ షూట్‌చేశాం... కథకు నూటయ్యేలా స్క్రీన్‌ప్లేకు కనెక్టయ్యేలా యాక్షన్ సీన్స్ బాగా డిజైన్ చేశారు.

**భవ్య క్రియేషన్స్‌నిర్మాత ఆనంద ప్రసాద్ గురించి..?**

ఖర్చుకు వెనుకాడకుండా భవ్య క్రియేషన్స్ చాలా లావిష్.. రిచ్‌గా ఫీల్మ్ తీశారు. యాక్షన్ ఎపిసోడ్స్ కోసం ఫారిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌ను తీసుకువచ్చారు.ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలని ఆలోచించే నిర్మాత ఆయన.



# అందాల విందు

అతిలోక సుందరి దివంగత శ్రీదేవి కూతురుజాన్వీ కపూర్.. కుర్రకారు గుండుల్లో కలలరాణిగా నిలిచింది.. తక్కువ సమయంలో బాలీవుడ్ హాట్‌స్టార్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది..ఒకవిధంగా చెప్పాలంటే ఫొటోషూట్లతోనే ఆమెకు ఎనలేని క్రేజ్ సొంతమైంది.. తాజాగాఈభామ మరోసారి ఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డించింది..వైట్ శారీలో క్లీవేజ్‌షోతో ఆమె ఫొటోలు వైరల్‌అవుతున్నాయి.. అన్నట్టు ఈ సొగసరి త్వరలో తెలుగు మూవీ చేయనుందని టాక్. వచ్చేఏడాదిలో కచ్చితంగా టాలీవుడ్‌ఎంట్రీ ఉంటుందని భావిస్తున్నారు.

# 'కాంతారా పార్ట్2' లేటెస్ట్ అప్‌డేట్



కన్నడస్టార్ నటుడు రిషబ్ శెట్టి హీరోగా సప్తమి గౌడ హీరోయిన్ రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలోనే తెరకెక్కించిన రీసెంట్ భారీ హిట్ చిత్రం కాంతారా కన్నడ నుంచి నుంచి డబ్ అయ్యి తెలుగు సహా హిందీలో కూడ రిలీజ్ అయి ఓ డివోషనల్ బ్లాక్‌బస్టర్ గా నిలిచిన ఈచిత్రం గత ఏడాది వచిచన పలు బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇక ఈచిత్రం సక్సెస్‌తో అయితే మేకర్స్ తర్వాత పార్ట్2 కూడ అనౌన్స్‌చేశారు.. మరి ఇపుడు ఈచిత్రంపై కొన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ అయితే బయటకి వచ్చాయి.. ఈ చిత్రంపై పార్ట్2 ఉంటుంది. కానీ అది కొనసాగింపు సినిమాగా ఉండదట.. ఇది కాంతారాకి ప్రీక్వెనల్‌గా ఉంటుందని తెలుస్తోంది.. అలాగే ఈచిత్రాన్ని కూడ రిషబ్‌నే దర్శకత ్వం వహించగా, ఈసినిమాలో కూడ నటించనున్నాడట.. ఇక ఈచిత్రాన్ని పాన్‌ఇండియా స్థాయిలో ఒకేసారి వచ్చే ఏడాది సమ్మర్‌లో అయితే తీసుకొచ్చే ఉందని సమాచారం..

# సీనియర్ భామ కూతురు త్వరలో ఎంట్రీ

బాలీవుడ్ సీనియర్ స్టార్‌భామ రవీనాటాండన్...ఇపుడు కూడమంచి ఫాలోయింగ్‌ను కలిగిఉంది.. ఆమె పెద్దకూతురు రాషా టాండన్ అతి త్వరలోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టబోతున్నట్టు సమాచార.. హీరోయిన్‌గా పరిచయంఅవ్వటానికి రెండేళ్లుగా అందుకు కావాల్సిన కసరత్తులుచేస్తోందని తెలిసింది.. రాషా టాండన్ ఇప్పటికే కొన్ని కథలు విందని, ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమా కన్ఫర్మ్



అయ్యిందని టాక్ విన్పిస్తోంది.. తాజా సమాచారం ప్రకారం.. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ , సారా ఆలీఖాన్ జోడీగా నటించిన కేదార్నాధ్ సినిమా దర్శకుడు అభిషేక్ కపూర్ దర్శకత్వంలో రాషా టాండన్ హీరోయిన్‌గా పరిచయంకానుందని , ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయినట్టు తెలిసింది.. మరో టాక్ ఏంటంటే ఈమె నటించనున్న మూవీలో స్టార్ హీరో అజయ్ దేవగన్ కీలకపాత్రలో కన్పించనున్నారని తెలిసిది.. ఇదే మూవీతో అమన్ దేవగన్‌నుకూడ పరిచయం చేయాలనేభావనలో ఉన్నట్టు సమాచారం.. ఏదెలా ఉనాన ఈ ఏడాది సమ్మర్ కు ఈ మూవీపై క్లారిటీ రానుందని టాక్.

# మణిశర్మచే ' ఓ సాథియా' టైటిల్ సాంగ్

ప్రస్తుతం ఉన్న సినిమాలకు సంగీతం ఎంతగా ప్లస్ అవుతుందో తెలిసిందే.. పాటలు బాగుంటే, సంగీతానికి మంచి ఆదరణ లభిస్తే సినిమాలు హిట్‌అవుతాయని అంతా నమ్ముతుంటారు.. అలాంటి ఓ సినిమానే ఇపుడు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. మహిళా దర్శక, నిర్మాతలు కలిసి వస్తున్న



చిత్రం ఓసాథియా.. తన్విక జశ్విక క్రియేషన్స్ బ్యానర్‌పై చందన కట్టా ఓ సాథియా అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దివ్యా భావన దర్శకత్వం వహిస్తున్నారు. ఓ సాథియా సినిమాలో ఆర్యన్ గౌరి, మిష్టి చక్రవర్తి హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్యన్ గౌర, అంతకు ముందు జీ జాంబీ అనే చిత్రం చేశారు.. ఇపుడు ఆయనహీరోగా రెండో సినిమాగా ఓ సాథియా రాబోతోంది.. రాజ్యసభ సభ్యుడు , లెజండరీ రైటర్ విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా ఈసినిమా నుంచి విడుదలచేసిన ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు ఓసాథియా సినిమా నుంచి ఓ సాథియా అంటూ సాగేపాటకు సంబంధించిన లిరికల్ వీడియోను విడుదల చేశారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మచేతులమీదుగా రిలీజ్ చేసి ఈ పాట అందరినీ మెప్పించేలా ఉంది.. భాస్కరభట్ల సాహిత్యం, విన్ను అందించిన బాణీ, జావెద్ ఆలీ గాత్రం పాటను వినసొంపుగా మలిచాయి.. ఇక ఈ లిరికల్ వీడియోలోని విజువల్స్‌ఐ చూస్తేసినిమాను ఎంత రిచ్‌గా తీశారోఅర్థమవుతుంది.. ప్యూర్ లవ్‌స్టోరీగా రాబోతున్న ఈసినిమా మీద ప్రస్తుతం మంచి బజ్ క్రియేట్ అయ్యింది.. త్వరలోనేసినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

# చలికాలంలో వెచ్చదనం కోసం..

ఉష్ణ ప్రాంతం కాబట్టి ఎండ కాస్త ఎక్కువైనా భరించగలం, కానీ నాలుగైదు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గితే మాత్రం 'ఇదే చలిరా బాబూ.. చంపేస్తోంది..' అనుకుంటూ గజగజ వణికిపోతాం. అందుకే ఇప్పుడు చలికాలాన్నీ నులివెచ్చదనంతో హాయిగా గడిపేందుకు ఎన్నో రకాల స్మార్ట్ గ్యాడ్జెట్లు మార్కెట్లోకి వస్తున్నాయి వాటిలో కొన్ని.



## కాంతిచికిత్స

చలికాలం రాగానే చాలామందికి బద్ధకంగా అనిపించి ఓ పట్టాన నిద్ర లేవరు. మరికొందరినైతే సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (శాడ్) కూడా పట్టి పీడిస్తుంది. అంటే చిరాకు, ఏకాగ్రత లోపించడం, డిప్రెషన్.. వంటి వాటితో బాధపడుతుంటారన్నమాట. దీనంతటికీ కారణం పగటి వేళలు తగ్గిపోయి, ఎండ సరిగ్గా తగలకపోవడమే అందుకే ఈ మధ్య చాలామంది ఆ కాలంలో లైట్ థెరపీలకీ వెళుతున్నారు. అయితే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఒంటికి కాస్త డి-విటమిన్ వచ్చేలా కేరెక్స్, ఆరా, ఫిలిప్స్, నార్తర్న్ లైట్ టెక్నాలజీ.. వంటి కంపెనీలు సన్ ల్యాంపుల్నీ డిజైన్ చేస్తున్నాయి. ఎండలోకి వెళ్లే తీరిక లేనివాళ్లు కనీసం ఓ అరగంటైనా ఈ సన్ ల్యాంప్ దగ్గర కూర్చోవడంవల్ల అది జీవగడి యారాన్ని ప్రేరేపించ 'శాడ్ బారిన పడకుండా చేస్తుంది అంటున్నారు. ముఖ్యంగా దీన్నుంచి వెలువడే కాంతి శరీరంలోని సెరటోనిన్ శాతాన్ని పెంచడంవల్ల డిప్రెషన్ రాకుండా ఉంటుందట.

## కాఫీ.. చల్లారకుండా...



ఉదయం లేవగానే వేడివేడి కాఫీనో టీనో ఆగకుండా ఉండలేనివాళ్ల సంఖ్యే ఎక్కువ. అయితే చలికాలంలో మాత్రం కాఫీని కప్పులో పోసుకుని బాల్కనీలోకి వచ్చి కూర్చునేసరికే అది కాస్త చల్లగా అయిపోతుంటుంది. అదీగాక కొందరికి ఓ చేత్తో న్యూస్ పేర్ పట్టుకుని మరో చేత్తో కాఫీ మగ్గు పట్టుకుని మెల్లగా కాఫీ తాగుతుంటారు. కానీ చదవడంలో మునిగిపోయి కాఫీ సిప్ చేయడం మర్చిపోతే, కప్పులో మిగిలిన కాఫీ మొత్తాన్నీ చల్లగానే తాగాలి. ఆ బాధ లేకుండా ఉండేందుకే ఇప్పుడు టీ, కాఫీ వార్మర్స్ వస్తున్నాయి. వీటి మీద కప్పు లేదా మగ్గు పెట్టుకుంటే అది ఎంతసేపయినా వేడిగానే ఉంటుంది. ఇది చెంతన ఉంటే మెల్లగా తాగినా కాఫీ చల్లారిపోదు.

## తొడుక్కునే దుప్పట్లు





కొందరు పుస్తకం చదువుతూ నిద్రపోతే మరికొందరు పడుకునేముందు కాసేపు టివినో ఫోన్ చూస్తుంటారు. అయితే చలికాలంలో ఈ పనులూ చేసేటప్పుడు రగ్గు కప్పుకుని పుస్తకం చదవాలన్నా టివి చూడాలన్నా కాస్త ఇబ్బందే. అందుకే రాడిసన్, ద కంఫీ, మలాకొ. వంటి కంపెనీలు తొడుక్కునే బ్లాంకెట్లనీ శాలువాల్నీ తీసుకొస్తున్నాయి. వీటిని తొడుకుని హాయిగా ఆయ పనులన్నీ చేసువచ్చున్నటిమా. ఉదయాన్నే వీటితోనే లేచి హాల్లోకి వచ్చి కూర్చుని కాఫీ కూడా తాగొచ్చు. అయితే వాతావరణం మరీ చల్లగా ఉంటే ఎంత మందపాటి రగ్గు కప్పుకున్నా ఓ పట్టాన నిద్రపట్టదు. అలాంటి పరిస్థితులకి అనుగుణంగా ఎలక్ట్రిక్ బెడ్‌షీట్లనీ రగ్గుల్నీ కూడా తయారుచేస్తున్నాయి అనేక కంపెనీలు. బ్యాటరీతో పనిచేసే ఈ బ్లాంకెట్లతో అవసరాన్ని బట్టి ఉష్ణోగ్రతని సెట్ చేసుకోవచ్చు. కొంతసేపటికి ఆటోమేటిగ్గా స్విచాఫ్ అయిపోవడంతోపాటు ప్లగ్ కార్డ్‌ను తీసేస్తే మిలిగిన కాలాల్లోనూ వాడుకోవచ్చుట.

## వెచ్చని టోపీతో మధురగానం...



తలకి మఫ్లర్ చుట్టుకుని ఒంటికి స్వెటర్ వేసుకుని చెవిలో ఇయర్ ఫోన్స్ లేదా పాడ్స్ పెట్టుకుని పాటలు వింటూ వాకింగ్ చేయడం చాలామందికి ఈమధ్య ఓ అలవాటుగా మారింది. అయితే చలికాలంలో మఫ్లర్ చుట్టుకున్నప్పుడు మళ్లీ ఇయర్ ఫోన్స్ పెట్టుకోవాలంటే కాస్త ఇబ్బందే. అందుకే ఇప్పుడు వైర్‌లెస్ టెక్నాలజీతో పనిచేసే స్మార్ట్ హెడ్‌ఫోన్ క్యాప్స్ వస్తున్నాయి. ఫోన్ అప్ ద్వారా పాటల్ని సెలెక్ట్ చేసుకోవడంతోపాటు వాల్యూమ్ పెంచి తగ్గించుకునేందుకు వీలుగా దీనికి బటన్ కూడా ఉంటుంది. క్యాప్‌లోని లిథియం అయాన్ బ్యాటరీ ఆరుగంటపాటు పనిచేస్తుంది. ఆ తర్వాత దీన్ని మళ్లీ యుఎస్‌బి కేబుల్ ద్వారా ఛార్జ్ చేసుకోవచ్చు. చలికాలంలో వేళ్లు వంకర్లు పోకుండా చేతులకు గ్లోవ్స్ వేసుకుంటారు కొందరు. అయితే ఇవి వేసుకున్నప్పుడు స్మార్ట్ ఫోన్‌నూ ఆపరేట్ చేయడం చాలా కష్టం. అందుకే ఏ మాత్రం తడిని పీల్చని పలుచని కార్బన్ మైక్రోఫైబర్లతో గ్లోవ్స్‌ని రూపొందించారు. ఇవి వేసుకుంటే వర్షంలోనే కాదు, మైనస్ డిగ్రీల చలిలోనూ ఫోన్‌ని ఆపరేట్ చేయవచ్చుట. మరీ ముఖ్యంగా మోటార్‌సైకిల్, సైకిల్ రైడ్‌లకి వెళ్లేవాళ్లకి ఇవి ఎంతో ఉపయోగపడతాయి అంటున్నారు ఉత్పత్తిదారులు.

## నులి వెచ్చని సాక్సు...



వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎంత పడిపోయినా పాదాలూ అరిచేతులూ వెచ్చగా ఉంటే చలి అంతగా బాధించదు. అందుకే చాలా మంది ఈ కాలంలో బయటకు వెళ్లినప్పుడే కాదు, పడుకునేటప్పుడూ సాక్సు వేసుకుంటారు. వీటివల్ల పాదాలూ పగడలకుండా ఉంటాయి. అయితే ఇప్పుడు సాక్సుని కూడా రీఛార్జబుల్ బ్యాటరీతో పనిచేసేలా తయారుచేస్తున్నారు. మొబైల్ ఆఫ్ ద్వారా వీటిల్లోని ఉష్ణోగ్రతనీ సెట్ చేసుకోవచ్చుట. పరారుణ కాంతిని గ్రహించడం ద్వారా పనిచేసే ఈ సాక్కు త్వరగా వేడెక్కి రక్త ప్రసరణకు ఇబ్బంది లేకుండా చేస్తాయి.

ఆర్థ్రయిటిస్ తోనూ కీళ్లనొప్పులతోనూ తరచూ ఫ్లూ జ్వరాలతోనూ బాధపడేవాళ్లకి ఇవెంతో మేలు. కేవలం సాక్సు మాత్రమే కాదు, షూలో పెట్టుకునేందుకూ హీటెకడ్ ఇన్‌సోల్స్ కూడా దొరుకుతున్నాయి. వీటిని సైతం ఫోన్ ఆప్ ద్వారా ఉష్ణోగ్రతని పెంచుకుంటూ తగ్గించుకుంటూ సరిచేసుకోవచ్చు. తెల్లవారుజామున లేదా రాత్రివేళ బయట తిరిగేట ప్పుడూ, హైకింగ్, ట్రెకింగ్‌లకు వెళ్లేవాళ్లకూ ఈ రకమైన సోల్స్ వల్ల చలిబాధ లేకుండా ఉంటుంది.

**గది వెచ్చగా....** గది ఉష్ణోగ్రత పెరిగి వేడిగా అయ్యేందుకు సెరామిక్ ప్యాన్ హీటర్ల నుంచి ఎలక్ట్రిక్ రేడియేటర్స్ వరకూ చాలానే రకాలున్నాయి. అయితే నేలమీద పెట్టే ఈ హీటర్లతో పిల్లలున్న ఇంట్లో కాస్త జాగ్రత్తగానే ఉండాలి. మర్చిపోయి గబాల్న పట్టుకున్నా లేదా



పొరబాటున కాలో చెయ్యో తగిలినా కాలుతుంది. అందుకే ఇప్పు ప్లగ్‌లోనే పెట్టుకునే పోర్టబుల్ హీటర్లు వస్తున్నాయి. 500 వాట్స్ సామర్థ్యంతో పనిచేసే ఈ హీటర్లని ఎలాంటి వైర్ల సాయం లేకుండా నేరుగా ప్లగ్‌లో పెట్టుకోవచ్చు. రిమోట్ సాయంతో ఆన్, ఆఫ్ చేసుకోవడంతోపాటు ఉష్ణోగ్రతని తగ్గించి, పెంచుకోవచ్చు కూడా. గది వేడెక్కేవరకూ ఉండి దానంతటదే ఆఫ్ అయిపోయేలా టైమ్ కూడా సెట్ చేసుకోవచ్చు. వీటిల్లోనే గది మొత్తానికి కాకుండా మనం కూర్చున్న చోట వాతావరణం కాస్త వెచ్చగా ఉండేలా చేసే పోర్టబుల్ టేబుల్ టాప్ హీటర్లు కూడా ఉన్నాయి. వీటినైతే మన వెంట ఆఫీసుకీ తీసుకెళ్లి వాడుకోవచ్చన్నమాట.

## పట్టుకునే హీటర్లు.



ఎంత చలిగా ఉన్నా స్వెటర్లుగానీ చేతులకి గ్లోవ్స్‌గానీ తలకి క్యాప్‌గానీ పెట్టుకోవడం అంటే కొందరికి చిరాకు. పిల్లలైతే మరీనూ. కానీ అరిచేతులూ పాదాలకీ మరీ చల్లదనం సోకితే రక్తప్రస రణ సరిగ్గా ఉండదు. అందుకే అరిచేతు ల్ని వెచ్చగా ఉంచే దుకు ఇప్పుడు ఈ పోర్టబుల్ హా ్యండ్ వార్మర్మ్ వస్తున్నాయి. జేబులో కూడా పట్టే వీలున్న వీటిని అరిచేతిలో పెట్టుకుంటే చాలు, దాన్నుంచి వచ్చే వేడికి రక్తప్రసరణ మెరుగవుతుంది. వీటిని చేతిలో పెట్టుకుని పడుకోవచ్చు కూడా. మిక్కీ. మౌస్, పిల్లి.. వంటి బొమ్మలతోనూ రకరకాల ఆకారాలతోనూ వస్తున్న ఈ వార్మర్స్‌ని పట్టుకోవడానికి పిల్లలూ ఇష్టపడతారు. స్విచ్‌ఆన్ చేయగానే సెకన్లలో వేడెక్కే ఈ వార్మర్‌ని ఒకసారి ఛార్జ్ చేస్తే ఐదు నుంచి పన్నెండు గంటలవరకూ



వెచ్చదనాన్ని అందిస్తాయి. పైగా వీటిని ఫోన్. ట్యాబ్ వంటి వాటిని ఛార్జ్ చేసుకునే పవర్ బ్యాంక్‌గానూ వాడుకోవచ్చుట. ఒకటికి రెండ పనులున్నమాట. బాగుంది కదూ! ❑

# బాధిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం..

ఈ రోజుల్లో ఎంతోమంది మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తూ.. తమదైన ముద్ర వేస్తున్నారు. మరికొంతమంది విదేశాల్లో కూడా తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన డాక్టర్ మహిమా స్వామి ఈ జాబితాలో చేరారు. ప్రతిష్ఠాత్మకమైన యూరోపియన్ మాలిక్యులర్ బయాలజీ ఆర్గనైజేషన్‌లో యంగ్ ఇన్వెస్టిగేటర్ నెట్‌వర్క్‌లో సభ్యురాలిగా ఎంపికయ్యారు. యూరప్‌లోని మేటి బయాలజీ నిపుణుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు.

ఇఎంబిఒ ఐరోపాలోనే ప్రతిష్ఠాత్మక సంస్థ ఇందులోని దాదాపు 1900 మందికి పైగా శాస్త్రవేత్తలు లైఫ్ సైన్సెస్ అంశాలపై నిరంతరం వివిధ పరిశోధనలు చేస్తుంటారు. లైఫ్ సైన్సెస్‌లో పరిశోధనలు చేస్తోన్న విద్యార్థులకు ఈ సంస్థ ఆర్థిక సహాయంతో పాటు వివిధ రకాల సదుపాయాలను కల్పిస్తుంటుంది. ఇందుకోసం ఏటా ప్రతిభావంతులైన పరిశోధకులను ఎంపిక చేసి యంగ్ ఇన్వెస్టిగేటర్ నెట్‌వర్క్‌లో భాగం చేస్తుంటుంది. ఇందులో స్థానం సంపాదించుకోవడం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉండే లైఫ్ సైన్సెస్ విద్యార్థులు ప్రయత్నిస్తుంటారు. తాజాగా మన దేశానికి చెందిన డాక్టర్ మహిమాస్వామి ఈ ఘనత దక్కించుకున్నారు.

**పేగుల రోగ నిరోధక వ్యవస్థపై పరిశోదనలు..**

బెంగళూరుకు చెందిన మహిమా స్వామి బిట్స్ పిలానీ (రాజస్థాన్)లో బయలాజికల్ సైన్స్ అండ్ బయోటెక్నాలజీ పూర్తి చేశారు. పిహెచ్‌డి కోసం జర్మనీ వెళ్లిన ఆమె ల్యాబ్‌లో పలు పరిశోధనలు చేశారు. ఆ తర్వాత లండన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ చేశారు. ఈ క్రమంలో పేగుల్లోని రోగనిరోధక వ్యవస్థపై పలు పరిశోధనలు నిర్వహించారు. అలా 2013లో స్కాట్లాండ్‌లోని డూన్‌డీ యూనివర్సిటీలో స్వతంత్ర పరిశోధకురాలిగా చేరారు. ప్రస్తుతం అక్కడ ఉన్న పరిశోధనా బృందానికి ఆమె సారథ్యం వహిస్తున్నారు. 2017లో వెల్‌కం ట్రస్ట్ అందించే 'సర్ హెన్రీ డేల్ ఫెలోషిప్'కి సైతం ఎంపికయ్యారు మహిమ. తాజాగా



ప్రతిష్టాత్మకమైన ఇఎంబిఒ యంగ్ ఇన్వెస్టిగేటర్ నెట్‌వర్క్‌లో స్థానం సంపాదించుకోవడం విశేషం.

**లక్షల్లో ఆర్థిక సహాయం. ...**ఈ ఏడాది యంగ్ ఇన్వెస్టిగేటర్ నెట్‌వర్క్‌లో మహిమతో పాటు మరో 23 మంది స్థానం సంపాదించుకున్నారు. ఈనెట్వర్క్‌లో ప్రస్తుతం 135 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో స్థానం సంపాదించిన వారికి రెండో సంవత్సరం 15 వేల యూరోల (దాదాపు 13 లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. అలాగే వివిధ గ్రాంట్‌ల ద్వారా నాలుగు సంవత్సరాల పాటు ఏడాదికి 10 వేల యూరోలు ( దాదాపు 9 లక్షల రూపాయల) అందుకునే అవకాశం కూడా ఉంది. వీటితోపాటు పరిశోధనలకు అవసరమైన వివిధ రకాల సదుపాయాలను కల్పిస్తుంటారు. ఈ సందర్భంగా మహిమ మాట్లాడుతూ ' ఈ నెట్‌వర్క్‌లో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. ఐరోపా వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన యువ శాస్త్రవేత్తలను కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. ఇందులో భాగం కావడం ద్వారా మా పరిశోధనలు మరింత ముందుకు వెళతాయని భావిస్తున్నా, ఈ అవార్డును గెలుచుకోవడానికి సహాయపడిన నా బృందానికి, మెంటార్లకు కృతజ్ఞతలు అని పేర్కొంది. ❑

# ఆత్మవిశ్వాసం పెరగాలంటే..



- ఒక వ్యక్తి కూర్చునే విదానాన్ని బట్టి అతని ప్రవర్తన, మానిక పరిస్థితి అంచనా వేయవచ్చు లేచినప్పుడు నిటారుగా నిలబడటం, కళ్లలోకి చూస్తే మాట్లాడటం వంటివి పాజిటివ్ ఇంప్రెషన్‌ను కల్గిస్తాయి.
- ఉత్సాహపూరిత ప్రసంగాలను వినడం ద్వారా కాన్ఫిడెన్స్‌ను బిల్డప్ చేసుకోవచ్చు.
- నలుగురిలో మాట్లాడటానికి ఇబ్బంది పడే వారు అద్దం ముందు నిలుచుని మాట్లాడటం ప్రాక్టీసు చేయడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు.
- ఇతరులను పొగడటానికి వెనకంజవేయవద్దు. ఇతరుల్లోని గొప్పతనాన్ని చూడటం ద్వారా మీలో ఉన్న గొప్పతనం బయటకు వస్తుంది. మిమ్మల్ని మీరు తక్కువగా చేసి చూడటం మొదలవుతుంది. దీన్ని అధిగమించాలంటే ఇతరులను పొగడాల్సిదే.
- స్కూల్‌లో, ఆఫీసులో, పబ్లిక్ మిటింగ్‌ల్లో వెనక కూర్చోవడానికి ప్రయత్నిస్తుంటారు. నలుగురి దృష్టిలో పడకుండా ఉండటం కోసమే ఇలా చేస్తుంటారు. ఇది వారిలో ఆత్మవిశ్వాసం లోపించిందనటానికి నిదర్శం ఇటువంటి వారు ముందు వరుసలో కూర్చోవడం ద్వారా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డప్ చేసోచ్చు.
- గ్రూప్ డిస్కషన్లలో మాట్లాడకుండా కూర్చోకూడదు. భయం వల్ల కొందరు అసలు నోరెత్తరు. కానీ అది అనవసర భయమనే విషయాన్ని గుర్తించాలి. అందరిలోనూ ఆ భయం ఉంటుంది. ఎదుటి వాళ్లు ఏమనుకుంటారో అని కూర్చోకుండా మీకు తెలిసిన విషయాన్ని ధైర్యంగా చెప్పడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- ప్రతిరోజు వ్యాయామం చేయడం అవసరం ఫిజికల్ ఫిట్‌నెస్ ఉన్నప్పుడే కాన్ఫిడెన్స్‌గా ఉండటం సాధ్యమవుతుంది.
- ఒక వ్యక్తి మనోభావాలను దుస్తులు ప్రతిబింబిస్తాయి. కాబట్టి ఎదుటి వారిని ఆకట్టుకునే విధంగా ఫిజికల్ అప్పియరెన్స్ ఉండేలా చూసుకోవాలి. ❑

# దీంతో అద్భుత ఆరోగ్య ప్రయోజనం



మనం వాడే ప్రతీ ఆహార పదార్థానికీ రకరకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. వాటిలో ఇండియన్స్ ఎక్కువగా వాడేవి. ఎంతో టేస్టీగా ఉండే పన్నీరుతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.

- కెన్సర్లలో ఎక్కువ మందికి సోకుతున్న రొమ్ము కెన్సర్ నుంచి మనల్ని కాపాడుతుంది పన్నీర్.
- పాల ఉత్పత్తి అయిన పన్నీర్‌లో ఉండే కాల్షియం, విటమిన్ డి, రొమ్ము కెన్సర్‌ను దూరం చేస్తాయి.
- గుండెకు ఎంతో మంచిది, రక్తంలోని షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. పన్నీర్‌లో ఉండే మెగ్నీషియం క్యాటలిస్టులా పనిచేస్తుంది. జీవ రసాయనిక చర్యల్ని ప్రోత్సహిస్తుంది.
- బాడీలోని వివిధ రకాల ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తుంది. కండరాలు మరియు నాడుల పనితీరు నిర్వహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- పన్నీర్ ఎముకలకు బలాన్ని ఇస్తుంది. మనకు రోజూ అవసరమయ్యే కాల్షియంలో 8% దీని ద్వారా లభిస్తుంది. ఇది పిల్లల, పెద్దల్లో ఎముకలు పటిష్టంగా ఉండేలా చేస్తుంది. గర్భవతులైన మహిళలకు అత్యుత్తమైన ఆహారం పన్నీరు.
- పన్నీర్‌లో ఉండే ఎక్కువగా ఉండే ప్రోటీన్‌లు శాఖాహారులకు శక్తినిస్తాయి. పన్నీరులో ఫాస్పరస్, ఫాస్పేట్‌లు జీర్ణక్రియను మెరుగుపరచి.. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. కణాల్లో శక్తిని ఉత్పత్తి చేసి,




వాటిని వెలికి తీయడానికి సహాయపడతాయి.

- పన్నీర్‌లో ఉండే వే ప్రోటీన్.. ఎంతో ఆరోగ్యవంతమైనది. ప్లేయర్లు, ఎక్సర్‌సైజ్‌లు చేసేవారికి ఇది మేలు చేస్తుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతూ, నెమ్మదిగా శక్తిని ఇస్తుంది. అందువల్ల అథ్లెటిక్స్, బాడీ బిల్డర్‌లు, స్ప్రింటర్‌లు, ఆటలు ఆడేవారికి ఇది ఎంతో మేలైన ప్రోటీన్.
- పన్నీర్‌లో ఉండే జింగ్ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికీ, జీర్ణక్రియకు, షుగర్‌ని కంట్రోల్ చెయ్యడానికీ, టెన్షన్లను తట్టుకోవడానికీ ఉపయోగపడుతుంది.
- రేచీకటిని నిరోధిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకలి లేకపోవడాన్ని నిరోధిస్తుంది. అలాగే ప్రోస్టేట్ రుగ్మతలను పోగొట్టి, వివిధ రకాల అంటువ్యాధులకు విరుద్ధంగా పోరాడుతుంది.
- పన్నీర్‌లో పొటాషియం కూడా ఉంటుంది. ఇది బాడీలో ద్రవ నియంత్రణ పదార్థాంగా పనిచేస్తుంది. కడంరాలు, బ్రెయిన్‌లో ముఖ్యమైన పదార్థం. రెగ్యులర్‌గా పన్నీరు తింటే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.
- సెలీనియం ఎక్కువగా ఉండే పన్నీరును వంటల్లో వేసుకొని తినడం వల్ల మన శరీరంలోకి విష వ్యర్థాలు రాకుండా ఉంటాయి. అలాగే రకరకాల వ్యాధుల నుంచీ తప్పించుకోవచ్చు. ❑

# దేవుడే నడిపిస్తాడు..

నేడు జనవరి 22వ తేదీ. అప్పుడే 'కొత్త సంవత్సరం'లోకి ప్రవేశించి నాల్గవ ఆదివారం వచ్చేసింది. ఎన్నో కొత్తకొత్త నిర్ణయాలు, కొత్త తీర్మాణాలు. గత సంవత్సరం ఉన్నట్లుగా ఉండకూడదు. దేవుడు మెచ్చేలా ఉండాలి. ప్రార్థనకు, ఆధ్యాత్మిక జీవితానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అనుసరించాలి. టైమ్‌కి చర్చికి వెళ్లాలి, క్రమం తప్పకుండా బైబిల్‌ను చదవాలి. ఇలా ఒక్కటేమిటి ఎన్నో తీర్మానాలు తీసుకుని వుంటారు. దేవుడి చిత్తానుసారంగా నూతన సంవత్సరంలో అడుగుపెట్టాం. కానీ మొదటిరోజు గతించిపోయింది, మొదటివారం గతించిపోయి, నాల్గోవ వారంలో ప్రవేశించాం. అయినా మనం అనుకున్న తీర్మాణాలను నెరవేర్చడంలో విఫలమవుతున్నాం. మళ్లీ పాత జీవితమే. ఏమీ కొత్తదనం లేదు. ఇక ఇంతే మన బతుకు, మార్పు అనేది మనకు అసాధ్యం, అది మన వల్ల కాదు. దేవుడు మెచ్చేలా జీవించాలి అంటే ఆ వరం కలిగి ఉండాలి. ఇలాంటి భావాలతో ఉంటూ, ఆశించిన ఆధ్యాత్మిక జీవితాన్ని గడపలేక, నిరాశతో నిర్వేదంతో సంవత్సరాలు గడిపేస్తున్నవారు ఎందరో ఉన్నారు. అయినా పర్వలేదు. కొత్త సంవత్సరం అనేది మనం పెట్టుకున్న సమయం, దేవుడి దృష్టిలో 'ఒక దినము వెయ్యి సంవత్సరములవలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి' (2 పేతురు 3:8). నూతన సంవత్సరం మనం అనుకుని తీసుకునే ఒక నిర్ణయం, తీర్మాణమే తప్ప అది దేవుడి దృష్టిలో కాదు. మనం అనుకుని, జీవించడం కాదు. ఆ బలం దేవుడే ఇవ్వాలని వేడుకోవాలి. ఆశ, పట్టుదల అనేది ఉంటే మనకు అసాధ్యమైనది ఏదీ లేదు. ఆశతో దేవుడి సన్నిధిలో మన బలహీనతల్ని ఒప్పుకుని, ఆయన శక్తిని ఆశ్రయించినప్పుడు తప్పనిసరిగా మనం అనుకున్న ఉన్నతమైన భక్తి జీవితాన్ని, బలమైన విశ్వాసాన్ని కొనసాగించవచ్చు. 'ఏలయనగా ఆశగల ప్రాణమును ఆయన తృప్తిపరచియున్నాడు' (కీర్తన 107:9). కాబట్టి మొదట మనం దేవుడి సన్నిధిలో మన ఆశల్ని, ఆశయాల్ని విన్నవించుకున్నప్పుడు దేవుడే మనల్ని భక్తి, నీతిమార్గంలో నడిపిస్తాడు.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# ఇళ్లలో గాలి శుభ్రపరిచే మొక్కలు



**జడ్‌జడ్ ప్లాంట్...** ఇది కంప్లీట్ ఇండోర్ ప్లాంట్. ట్రాఫిక్ పొల్యూషన్ నుంచి వచ్చే జిలైన్, థైలైన్, షెమికల్స్ అనే బ్యాక్టీరియాను నిర్మూలించడం లో ఈ మొక్క బాగా ఉపయోగ పడుతుంది. వారని కోసారి నీళ్లు పోస్తే చాలు. వంద చదరపు అడుగుల్లో రెండు మొక్కలు పెంచుకోవాలి. డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ 1000 చదరపు అడుగులు అనుకుంటే 20 మొక్కలు పెంచు కుంటే సరిపోతుంది.

**రబ్బర్ ప్లాంట్ ..ఇది** ఫర్నిచర్ నుంచి వచ్చే దస్త, డిటర్జంట్స్ నుంచి వచ్చే కెమికల్స్‌ను నిర్మూ లిస్తుంది. కుక్కలు, ఇతర పెట్స్ నుంచి వచ్చే బ్యాక్టీరియాను క్యాచ్ చేస్తుంది. కలర్స్ నుంచి వచ్చే హానికరమై రసాయ నాలను తొలగిస్తుంది. ఇంట్లో పెట్స్ ఉన్న వారుఈ మొక్కను తప్పక పెంచుకోవాలి.

**పీస్ లిల్లీ ..**ఇది ఇంట్లో పుస్తకాలు ఉంచే ప్రదేశాల్లో, లైబ్రరీలో పెంచుకోవాల్సిన మొక్క. బుక్స్ దగ్గర పేరుపోయే డస్ట్‌ను క్యాచ్ చేస్తుంది. ఇంట్లోకి ఎలివేషన్ వచ్చే ప్రదేశాల్లో అంటే కిటికీల దగ్గర పెంచుకోవచ్చు. కరెన్స్ దగ్గర పెట్టుకోవచ్చు. చెదలు రాకుండాకాపాడుతుంది.

**స్నేక్ ప్లాంట్..** (మదరిల్లా టాంగ్ ప్లాంట్) చాలామంది ఇళ్లలో, గార్డెన్‌లలో కనిపించే మొక్క ఇది. బెంజిన్ లాంటి హానికర రసాయలను ఈ మొక్క నిర్మూలిస్తుంది. రెండు వారాలకోసారి నీళ్ల లేదా నెలకోసారి నీళ్ల అందించినా సరిపోతుంది. ❑

**చెలీ చిట్కా**

చలి కాలంలో బ్యాక్టీరియా పెచ్చరిల్లే వకాశముంది. వైరల్ ఫీవర్లు దాడి చేయకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే వెల్లుల్లి తినాలి. ..

# ఐసిసిలో సైబర్‌మోసం

## రూ.20 కోట్లు నష్టపోయిన అంతర్జాతీయ మండలి




**దుబాయి:** సైబర్‌మోసాలు ఇటీవలికాలంలో భారీగా కొనసాగుతున్నాయి. సామాన్యులనుంచి విఐపిలవరకూ సైబర్‌నేరాలబారినపడుతున్నవారిసంఖ్య పెరుగుతోంది. క్రికెట్ వ్యవహారాలను పర్యవేక్షించే అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి కూడా ఆన్‌లైన్‌మోసం బారినపడింది. ఐసిసి సుమారు 2.5 మిలియన్ డాలర్లు అంటే 20 కోట్లరూపాయలునష్టపోయింది. ఐసిసి వరుసగా నాలుగోసారి మోసపోయింది. ఆన్‌లైన్ సైబర్‌దాడికారణంగా 20 కోట్లుకోల్పోయిన ఐసిసి ఆవిషయమై నోరుమెదపడంలేదు. క్రికెట్‌కౌన్సిల్ నాలుగుపర్యాయాలు ఆన్‌లైన్‌మోసానికి లోనయింది. దుబాయ్‌లోని ఐసిసిప్రధాన కార్యాలయంలోని అధికారులెవరికీ సైబర్‌మోసాలపరంగా అనుమానం రాలేదు. ఆన్‌లైన్ లావాదేవీలద్వారా నగదును అమెరికాకు బదలీచేయడంతో ఆదేశంనుంచే మోసానికి పాల్పడి ఉంటారని అంచనా. ఈ ఆన్‌లైన్‌ఫ్రాడ్ క్రికెట్ అభివృద్ధికి ఆటంకం కలిగించేమొత్తంలో ఉండటం ఆందోళన కలిగించే అంశం. బిజినెస్ ఈమెయిల్‌కాంప్రమైజ్(బిఇసి)చేయడంద్వారామోసగాళ్లు ఈమోసానికి పాల్పడినట్లు అంచనావేసారు. దీనినే ఇమెయిల్ అకౌంట్ కాంప్రమైజ్ అని పిలుస్తారు. ఎఫ్‌బిఐ కూడా ఈ విధానంలోనే ఎక్కువమోసాలుజరుగుతున్నాయి. ఈస్కామ్‌లో ఫిషింగ్‌ఇమెయిల్స్ పంపించడంద్వారా మోసగాళ్లు ఎదుటివారికి ఎరవేస్తారు. స్పందించిన వెంటనే ఖాతాలో ఉన్న నగదు దోచేస్తారు. అమెరికా ప్రభుత్వానికి ఎఫ్‌బిఐ అందించిన నివేదికప్రకారం ఇంటర్నెట్‌క్రైమ్‌కంట్రోల్‌సెంటర్‌కు గత ఏడాది బిఇసి సంబంధించిన నేరాలు 2.4 బిలియన్ డాలర్లవిలువైనవి అందాయి. వీటిలో తెలిసిన ఇమెయిల్ అడ్రస్‌నుంచి లేదా మనకు తెలిసిన ఇమెయిల్ ఐడిని పోలిన అడ్రెస్‌నుంచి బాధితుడికి మెయిల్‌పంపిస్తారు. ఆమెయిల్ తమ క్లయింట్ లేదా తెలిసిన వ్యక్తులే అని భావించి చెల్లింపులుజరిపితే ఆవి మోసగాళ్ల ఖాతాలోకి చేరతాయి.




# రెండో వన్డేలో భారత్ ఘన విజయం

## కివీస్‌తో వన్డే సిరీస్ 2-0 తేడాతో కైవసం

**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలోభారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయంసాధించింది. 109 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఓపెనర్లు రాణించడంతో 20.1 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 51 పరుగులుచేసి అర్ధసెంచరీనమోదుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 40 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విజయంతో భారత్ మరోమ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను సొంతంచేసుకుంది. ఇరుజట్లమధ్య నామమాత్రమైన మూడో వన్డే ఇండోర్ వేదికగా మంగళవారం జరుగుతుంది. టాస్‌గెలిచిన రోహిత్‌శర్మ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్‌నుంచి సహకారం రావడంతో భారత పేసర్లు చెలరేగిపోయారు. 15 పరుగులకే ఐదు వికెట్లు తీసి కివీస్‌ను బెంబేలెత్తించారు. కానీ గ్లెన్‌ఫిలిప్స్ 36, శాంట్నర్ 27, బ్రాస్‌వెల్ 22 పర్వాలేదనిపించడంతో న్యూజిలాండ్ 34.3 ఓవర్లపాటు ఆడి 108 పరుగులైనా చేసింది. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ ఆరుఓవర్లలో 18 పరుగులిచ్చి మూడు వికెట్లు తీయగా హార్దిక్‌పాండ్య ఆరు ఓవర్లలో 16 పరుగులుమాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు. పాండ్యా మూడు మెయిడిన్‌ఓవర్లు వేయడం గమనార్హం. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు తీయగా కుల్దీప్‌సిరాజ్ శార్దూల్ తలోవికెట్‌తీసి కివీస్‌ను 34.3 ఓవర్లలోనే ఆలౌట్‌చేసారు.స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్, శుబ్‌మన్‌గిల్‌లుశుభారంభం ఇచ్చారు. స్వేచ్ఛగా షాట్లు ఆడిన రోహిత్‌శర్మ ఏడుఫోర్లు, మూడు సిక్సులు బాదాడు. స్వీప్, రివర్స్‌స్వీప్‌షాట్లతో హిట్‌మాన్ ఆకట్టుకున్నాడు. రోహిత్ దూకుడుచూస్తేఓపెనర్లే మ్యాచ్‌ఫినిషర్లు అనిపించింది. అర్ధసెంచరీపూర్తిచేసాకా షిప్లే బౌలింగ్‌లోరోహిత్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. దీనితో 72 పరుగులవద్ద భారత్ తొలివికెట్ నష్టపోయింది. శాంట్నర్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీని లాథమ్ స్టంపౌట్‌చేయడంతో భారత్ విజయానికి 11పరుగుల దూరంలో రెండో వికెట్‌నష్టపోయింది. ఇషాన్‌కిషన్ ఎనిమదిపరుగులుచేసి నాటౌట్‌తో గిల్‌కు సహకరించాడు. వీరే చివరకు మ్యాచ్‌ను విజయంతో ముగించారు. కివీస్ బౌలర్లలో షిప్లే,శాంట్నర్ తలోవికెట్‌తీసారు. లెఫ్టార్మ్‌స్పిన్నర్ అయిన శాంట్నర్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లోకోహ్లీని ఔట్‌చేసి ఆశ్చర్యపరిచాడు.

# ఉమన్ ఐపిఎల్‌ఫ్రాంచైజీలకోసం రేసులో పది సంస్థలు



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఐపిఎల్‌తర్వాత ఇపుడు రెండోస్థానంలో మహిళల ఐపిఎల్‌కు ప్రాచుర్యం పెరిగింది. మహిళా ఐపిఎల్ లీగ్‌లోనిర్వహించిన ఫ్రాంచైజీల బిడ్డింగ్‌లో 30కిపైగా కంపెనీలు ఆసక్తిచూపించాయి. ఈనెల 25న ఫ్రాంచైజీ విజేతలను కూడా బిసిసిఐ ప్రకటిస్తుంది. 30కిపైగా సంస్థలు టెండర్ దరఖాస్తులుకొనుగోలుచేసాయి. ఐపిఎల్ తొలిసీజన్‌లో ఐదు జట్లు పోటీపడతాయి. పది ఐపిఎల్‌ఫ్రాంచైజీలతోపాటు ఇతరసంస్థలు కూడా జట్లను దక్కించుకునే యత్నాల్లో ఉన్నాయి. ఇంగ్లీష్ ఫుట్‌బాల్ లీగ్‌కు చెందిన మాంచెస్టర్ యునైటెడ్‌కంపెనీ ఓనర్లతోపాటు భారత స్నాక్‌బ్రాండ్ హాల్దీరామ్స్ కూడా పోటీలో ఉన్నాయి. దరఖాస్తులకు శనివారంతో గడువుముగిసింది. హాల్దీరామ్స్ ఇటీవలే టెండర్‌దాఖలుచేసింది. మహిళా ఐపిఎల్‌కోసం పది భారత నగరాలను వేదికలతో బిసిసిఐ టెండర్లను ఆహ్వానించింది. సంస్థలు సింగిల్‌గాను, ఒకటికంటే ఎక్కువ నగరాలకు బిడ్‌దాఖలుచేసేలా నిబంధనలు పెట్టింది. ఇందుకోసం ఎలాంటిప్రాతమిక ధరలేదు. ఈ బిడ్లు పదేళ్లకాలానికి అమలులో ఉంటాయి. ఐఎల్‌టి20 యజమానులు ఆదాని, కాప్రిగ్లోబల్ షార్జావారియర్స్ టెండరు వేసాయి. సిమెంట్‌కంపెనీలు చెట్టినాడ్, జెకెసిమెంట్స్ కొనుగోలుకు ఆసక్తితో ఉన్నాయి. చెన్నయికిచెందిన శ్రీరామ్‌గ్రూప్, నీలగిరి గ్రూప్, ఎడబ్ల్యు కట్యూరిగ్రూప్‌కూడా రేసులో ఉన్నాయి. ఢిల్లీ కేపిటల్స్ సంయుక్త యజమానులు తెలుగుసంస్థ జిఎంఆర్, జెఎస్‌డబ్ల్యుగ్రూప్ వేరువేరు టెండర్లు వేసాయి. ఎపిఎల్ అపోలో, హాల్దీరామ్‌లు కూడా ఇపుడురేసులోకి వచ్చాయి.

టెక్నికల్‌బిడ్లను ఈనెల 23వతేదీ తుదిగడువుగానిర్ణయించారు.ఐపిఎల్‌మీడియా హక్కులను వయాకామ్ 18ఇటీవలే 951కోట్లకు కొనుగోలుచేసింది. మహిళల ఐపిఎల్‌తేదీలు అధికారికంగాప్రకటించకపోయినా మార్చి 5నుంచి 23వ తేదీవరకూ జరుగుతాయని బిసిసిఐ వర్గాలద్వారా తెలుస్తోంది.

## చెత్తబ్యాటింగే మా కొంపముంచింది: టామ్ లాథమ్

**రాయ్‌పూర్:** చెత్తబ్యాటింగే భారత్‌తో జరిగిన రెండో వన్డేలో తమను ఓటమిపాలుచేసిందని కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ అన్నాడు. టాపార్డర్ బ్యాటర్లు దారుణంగా విఫలం అయ్యారన్నాడు. అవసరమైన భాగస్వామ్యాలను అందించలేకపోయారని చెప్పిన లాథమ్ భారత బౌలర్లను ప్రశంసించాడు. సరైన ప్రదేశాల్లో బంతిని వేసి తమ పతనం శాసించారన్నాడు. టాపార్డర్ బ్యాటర్లు మంచి పనితీరు ఇవ్వలేదని, భారత్ బౌలర్ల తరహాలోనే ప్రయత్నించినా కలిసిరాలేదని అన్నాడు. మాజట్టుకు ఏమాత్రం కలిసిరాని రోజుల్లో ఇదొకటని ఈమ్యాచ్‌లోప్రతి అంశం భారత్‌కు వర్కౌట్ అయిందని అన్నాడు. ఈ పిచ్‌పై టెన్నిస్‌బాల్ బౌన్స్ ఉంది. కొన్ని బంతులు అనూహ్యంగా దూసుకొచ్చాయి. కొన్ని చాలా తక్కువగా స్లోగా వచ్చాయి. బంతి మూవ్‌మెంట్‌కూడా ఉందని, టాపార్డర్ బ్యాటర్లు సరైన భాగస్వామ్యం ఇవ్వలేకపోయారని లోయరార్డర్ అద్భుతంగా ఉన్నా మంచి లక్ష్యం సాధించలేకపోయామన్నారు. మేం పిచ్‌ను సరిగ్గా అర్థంచేసుకోలేకపోయామని టామ్‌లాథమ్ వెల్లడించాడు.

## ఆర్సీబీ ట్విట్టర్ హ్యాండిల్ హ్యాక్!

**బెంగళూరు:** ఐపిఎల్‌లో అభిమానులు ఎక్కువ ఉన్న జట్లలో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. సోషల్‌మీడియాలో ఈజట్టు చాలా చురుకుగా ఉంటుంది. ఈ జట్టు ట్విట్టర్‌ఖాతాను 64 లక్షలమందికిపైగా ఫాలో అవుతున్నారు. ఆ ఖాతాను ఆకస్మికంగా కొందరు స్కామర్లు హ్యాక్‌చేసారు. అకౌంట్ పేరును బోర్డ్ యాప్ యాచ్‌క్లబ్ అని మార్చేసారు. అక్కడితో ఆగకుండా తమలో సభ్యులు కావాలనుకుంటే ఓపెన్‌సీలో తమ కంపెనీకి చెందిన బోర్డ్ ఏప్ లేదా మ్యూటెంట్‌ఏప్‌ను కొనుగోలు చేయాలనిసూచించారు.ట్విట్టర్‌బయోనిండా తమకంపెనీకి చెందిన లింకులు పోస్టుచేసారు. అలాగే కొన్ని ట్వీట్లుకూడాచేసారు. ఆర్సీబీ ట్విట్టర్‌ఖాతా హ్యాక్ కావడం ఇదే తొలిసారికాదు 2021లోకూడా కొందరు హ్యాక్‌చేసారు. క్యాష్‌రిచ్‌లీగ్‌లోని టాప్‌జట్లలో ఒకటైన ఆర్సీబీ ట్విట్టర్ హ్యాండిల్ హ్యాక్‌కావడంపై ఫాన్స్ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తమ ఖాతాను కాంప్రమైజ్‌చేసారని, తిరిగి స్వాధీనంచేసుకున్నామని ఆర్సీబీ మేనేజ్‌మెంట్ అప్పట్లో ప్రకటించింది. ఈసారి మాత్రం ఆర్సీబి ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. దీనితో అకౌంట్ ఇంకా ఆర్సీబీ పరిధిలోకి రాలేదన్న ఆందోళన ఫ్యాన్స్‌లోపెరిగిపోయింది.

# రోహిత్‌ను వాటేసుకున్న బుడ్డోడు

## ఏమీచేయవద్దని సెక్యూరిటీని వారించిన రోహిత్




**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేలసిరీస్‌లో రాయ్‌పూర్ వన్డేలో ఒక చిన్నోడు సెక్యూరిటీ కళ్లుగప్పి మైదానంలోకి వచ్చాడు. పరిగెత్తుకుంటూ వచ్చి రోహిత్‌శర్మను గట్టిగా వాటేసుకున్నాడు. కొద్దిగా ఉంటే హిట్‌మ్యాన్ పడిపోయేవాడే. కానీ బ్యాలెన్స్‌చేసుకున్నాడు. వెంటనే పరిగెత్తుకుంటూ వచ్చిన సెక్యూరిటీ ఆపిల్లాణ్ణి పక్కకు లాగేసి అక్కడి నుంచి తీసుకెళ్లేప్రయత్నంచేసాడు. ఆ బుడ్డోడిని ఏమైనా అంటారేమోనని భావించిన రోహిత్ ఆతడు చిన్నపిల్లాడని ఏమీ అనొద్దని సెక్యూరిటీ సిబ్బందికి చెప్పాడు. హిట్‌మ్యాన్‌మంచి మనసుకు ఇదేనిదర్శనం అని అభిమానులు ట్వీట్లు వెల్లువెత్తించారు.

భారత్ బ్యాటింగ్‌లో 10.4వ ఓవర్‌లో ఈఘటన జరిగింది. రోహిత్‌ను హగ్‌చేసుకున్న చిన్న వయసు అభిమాని ఇతడేనంటూ నెటిజన్లు సరదాగా స్పందించారు. సెక్యూరిటీ కళ్లుగప్పిమైదానంలోకి రావడం సర్వసాధారణంగాజరుగుతున్నాయి. తిరువనంతపురంలో శ్రీలంకతోజరిగిన చివరిమ్యాచ్‌లో ఒక అభిమాని మైదానంలోకి వచ్చి కోహ్లీకాళ్లమీదపడ్డాడు.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జనవరి 21:** గత మూడు రోజులుగా తగ్గిన బంగారం ధరలు శనివారం ఒక్కసారిగా మళ్లీ జెట్ స్పీడ్‌లో దూసుకుపోయాయి. భారతదేశంలో 10 గ్రాములు 22 క్యారెట్ల బంగారంపై రూ.350మేర పెరిగింది. అదేవిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,110గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,270గా నమోదైంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,110 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,400లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,160గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.53,250గా ఉండగా, 24 క్యారెట్ల ధర 58,090 రూపాయలుగా ఉంది. కోయంబత్తూరు, మధురైలో కూడా ఇవే ధరలు కొనసాగుతు న్నాయి. మొత్తంగా చూస్తే బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితులు సామాన్యులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. బంగారం కొనుగోలుదారులకు ఊహించని షాక్ ఇస్తున్నాయి. తాజా పరిణామాలను బట్టి బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారం



60వేల రూపాయలకు చేరుకుంటుందని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూలపరిస్థితుల నేపథ్యంలో బంగారంధరలు పెరుగుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.

# వెయిట్ చేయమన్న విప్రో..ఇప్పుడు వేటు వేసింది..

**ముంబై, జనవరి 21:** టెక్ కంపెనీలు తమ జీవితాలతో ఆటలాడుతున్నాయని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో టాప్-5 కంపెనీల్లో ఒకటైన విప్రో కూడా ఈ కోవలో ఉండడం బాధాకరమని పేర్కొంటున్నారు. తాజాగా 800 మంది ఫ్రెషర్స్‌ను తొలగించడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద సంస్థలు కూడా పనికిరాని కారణాలు చెప్పి ఉద్యోగులను వదిలించుకోవడం సరికాదంటున్నారు. శిక్షణ కోసం ఫ్రెషర్స్‌పై ఖర్చు పెట్టిన రూ.75 వేలు సంస్థలకు తిరిగి చెల్లించాల్సి ఉండగా, దానిని మాఫీ చేసినట్లు టెర్మినేషన్ లెటర్‌లో విప్రో పేర్కొంది. పేలవమైన పనితీరే ఉద్యోగాల్లో కోతకు కారణమని వెల్లడించింది. తొలగింపులు వాస్తవమేనంటూ ఓ ప్రశ్నకు విప్రో సమాధానమిచ్చింది. కానీ ఎంతమందిని తొలగించాలనే విషయంపై స్పందించలేదు. విప్రో అత్యున్నత ప్రమాణాలు కలిగిన సంస్థ అని, వాటికి భంగం కలిగించే అంశమేదైనా తగిన చర్యలు తీసుకుంటామని కంపెనీ తెలిసింది. లక్ష్యాలను సాధించడం కోసం ప్రతి ఉద్యోగి నిర్దిష్ట నైపుణ్యాలు ప్రదర్శించాలని ఆశిస్తున్నట్లు పేర్కొంది. వ్యాపార ప్రక్రియ, క్లైంట్‌ల అవసరాలను పరిగణలోనికి తీసుకుని




ఫ్రెషర్స్‌కి శిక్షణ ఇస్తామన్నారు. మొదటగా పూర్తిస్థాయిలో వారికి గైడెన్స్ అందించి పరీక్షిస్తామని లక్ష్యాలను చేరుకోలేకపోతే మరోసారి శిక్షణ ఇచ్చి చూస్తామన్నారు. అప్పటికీ అనుకున్న స్థాయికి చేరుకుంటే తొలగించకతప్పదని పేర్కొంది. అంతర్గత పరీక్ష పేరుతో ఉద్యోగులను వదిలించుకోవాలని విప్రో చూస్తోందని జాబ్ కోల్పోయిన వారు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో ఆఫర్ లెటర్ ఇచ్చినా ఆన్ బోర్డ్ చేయకుండా ఎందుకు ఇప్పటి వరకు వేధించారని ప్రశ్నిస్తున్నారు. తీరా నెలల వ్యవధిలోనే తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ‘ఆ ట్వీట్లను అనువదిస్తాం’: మస్క్

**వాషింగ్టన్, జనవరి 21:** ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న దగ్గరి నుంచి ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్‌మస్క్ కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. శనివారం ఆయన కొత్త అప్‌డేట్ ఇచ్చారు. ‘రానున్న నెలల్లో ఇతర దేశాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు చేసే అద్భుతమైన ట్వీట్లను ట్విట్టర్ అనువదిస్తుంది. అలాగే వాటిని సిఫార్సు చేస్తుంది. ఇతర దేశాల్లో ప్రతిరోజూ ఎన్నో అమోఘమైన ట్వీట్లు ఉంటాయి. మరీ ముఖ్యంగా జపాన్ నుంచి’ అంటూ ఆయన పోస్టు చేశారు. సిఫార్సు చేయడానికి ముందే వాటిని అనువదిస్తామని తెలిపారు. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన దగ్గరి నుంచి సంచలన నిర్ణయాలే తీసుకుంటున్నారు. అందులో బ్లూ టిక్ కూడా ఒకటి. రాజకీయ నాయకులు, ప్రముఖులు, జర్నలిస్టులు, ఇతర ముఖ్యమైన వ్యక్తుల ఖాతాలకు వెరిఫై బ్లూ టిక్ ఇచ్చేవారు. ఎలాన్‌మస్క్ ఎప్పుడైతే ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారో అప్పటి నుంచి అందులో మార్పులు చేపడుతూ వస్తున్నారు. తాజాగా బ్లూ సబ్‌స్క్రిప్షన్‌ఛార్జీలను ప్రకటించారు. ఇటీవల కూడా ఆయన కొన్ని అప్‌డేట్లు ఇచ్చారు. ముఖ్యంగా రికమెండెడ్‌వర్సెస్‌ఫాలోడ్ ట్వీట్లను అటూఇటూ తేలికగా కదల్చడం, యూజర్ ఇంటర్ఫేస్‌లో మార్పులు, ట్వీట్ వివరాల కోసం బుక్ మార్క్ బటన్, ట్వీట్లలో అక్షరాలసంఖ్య పెంచడంవంటి సౌలభ్యం గురించి తెలిపారు.


# డిజిటల్ ఇండియా బిల్లుతోనే ఆర్థిక అసమానతల తగ్గుదల: రాజీవ్ చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, జనవరి 21:** డిజిటల్ ఇండియా బిల్లు ద్వారా కంటెంట్ క్రియేషన్, అడ్వర్టైజ్‌మెంట్ టెక్నాలజీ (యాడ్‌టెక్) కంపెనీల ఆదాయ అసమానతలను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ (డిఎన్‌పిఎ) డిజిటల్ ఇంపాక్ట్ అవార్డ్స్ 2023లో మంత్రి మాట్లాడుతూ బిగ్‌టెక్ కంపెనీలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని ప్రింట్ న్యూస్ పబ్లిషర్ల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లతో పంచుకోవాలని కోరారు. అలాగే ప్రతిపాదిత కొత్త చట్టం దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మార్గనిర్దేశం చేసేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న ద్విముఖ విధానంలో భాగమని మంత్రి తెలిపారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు గత యేడాది నుంచి పరిశీలనలో ఉంది. ఇది పౌరుడి వ్యక్తిగత డేటా రక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలో కొన్ని వేల మంది కంటెంట్ క్రియేటర్‌లు ఉన్నారు. విలువలు, నిజాయితీతో నడిచే వార్త సంస్థలు ఉండడం మనలాంటి దేశానికి ఇది నిజంగా మంచి పరిణామం, కానీ ఆదాయం, అసమానత విషయంలో కొన్ని కంపెనీలకు నియంత్రణ అవసరం అని మంత్రి అన్నారు. కరోనా మహమ్మారి కారణంగా ప్రింట్ మీడియా మాత్రమే కాకుండా, డిజిటల్ వార్తల పరిశ్రమ ఆర్థికంగా దెబ్బతిన్నది. వీటిని ఆదుకోవడానికి బిగ్ టెక్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి రాబడిలోవారికి వాటా ఇవ్వడం చాలా ముఖ్య మని అన్నారు.



# గూగుల్‌కు గట్టి పోటీనిస్తున్న చాట్ జిపిటి

**న్యూఢిల్లీ, జనవరి 21:** చాట్ జిపిటి. కృత్రిమ మేథ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) సాంకేతికత ఆధారంగా పనిచేసే చాట్ బాట్. ఇప్పుడు ఇది ఎంతో పాపులర్ అవుతుండడం, ప్రపంచ టెక్నాలజీ, సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌కు నిద్ర లేకుండా చేస్తోంది. చాట్ జిపిటితో పోటీ పడేందుకు గూగుల్ తన శక్తియుక్తులను కూడదీసుకుంటోంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో చాట్ జిపిటి, ఏఐ పెద్ద చర్చనీయాంశంగా మారాయి. టెక్నాలజీ నిపుణులే కాకుండా, గౌతమ్ అదానీ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలు కూడా చాట్ జిపిటిని నోరారా ప్రశంసిస్తున్నారు. దీనిని వాడడం మొదలుపెట్టిన తర్వాత తనకూ కొంత వ్యసనంగా మారినట్లు గౌతమ్ అదానీ స్వయంగా లింక్డిన్‌లో ప్రకటించారు. ఏఐని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చాట్ జిపిటి సాయపడుతుందన్నారు ఎలాంటి సమాచారం అయినా యూజర్‌కు కావాల్సినట్లుగా చాట్ జిపిటి అందిస్తుందని, మనుషులతో సంభాషిస్తుందని ఆయన రాసుకొచ్చారు. చాట్ జిపిటి అన్నది బ్రౌజర్‌పై పనిచేసే టూల్. మనకు కావాల్సింది వాయిస్ ద్వారా చెబితే చాలా మొత్తం ఇంటర్నెట్‌ను శోధించి కావాల్సింది మన ముందుంచుతుంది. ఓపెన్ ఏఐ అనే సంస్థ దీన్ని అభివృద్ధి చేయగా, ఇందులో టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కూడా వాటాలున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తోంది. చాట్ జిపిటి మరింత పాపులర్ అవుతుండడంతో గూగుల్‌లో వణుకు మొదలైంది. దీంతో గూగుల్ కూడా తన సొంత ఏఐ సెర్చింజిన్ వెర్షన్ అభివృద్ధిపై అన్ని శక్తులను కేంద్రీకరించింది. చాట్ జిపిటి మాదిరి ఏఐ ఆధారిత సెర్చింగ్ టూల్‌తోపాటు, 21 నూతన ఉత్పత్తులను త్వరలో ప్రకటించనుంది.




# బీమా రంగానికి ప్రాధాన్యం పెంచాలి!

**ముంబై, జనవరి 21:** బీమా అనేది ఆవశ్యకమైన అంశంగా నిలుస్తోంది. ఎందుకంటే అవసరకాలంలో ఆదుకొని, ఆర్థిక వెసులుబాటుని కల్పించడమే కాకుండా, పన్ను ప్రయోజనాలు అందిస్తూ, మరింత మంది ప్రజలు వారి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు ప్రోత్సాహకంగా ఉంటోంది. పన్నుల విధానంలో మరింత ప్రయోజనాలు అందించాలని మేం కోరుకుంటున్నాం, అలాగైతే, ప్రజలు స్వయంగా వారికి, వారి కుటుంబానికి బీమా కల్పించడానికి ఇది అదనపు ప్రేరేపణగా నిలుస్తుంది. ప్రభుత్వం గనుక పెట్టుబడులను ప్రోత్సహించడాన్ని వ్యాపారాలు నిర్వహించాలని, పెట్టుబడులు రాబట్టడాన్ని సులభతరం చేయడాన్ని కొనసాగించినట్లయితే, మొత్తంగా బడ్జెట్ అనుకూలంగా ఉంటుందని ఐసిఐసిఐలాంబర్డ్ సిఇఒ భార్గవ్‌దాస్ గుప్తా తెలిపారు.

# కాలర్ ఐడి తప్పనిసరి చేస్తున్న ప్రభుత్వం!

**ముంబై, జనవరి 21:** సాధారణంగా కాల్ వస్తున్నప్పుడు ఎవరు చేస్తున్నారో తెలియదు. కొత్త నంబర్ నుంచి వస్తే ఫోన్ ఎత్తాలంటే కొంత ఆలోచిస్తాం. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మొబైల్‌కు కాల్ వస్తున్నప్పుడు కాలర్ పేరు ప్రదర్శించడాన్ని తప్పనిసరి చేయాలని చూస్తోంది. కానీ ఈ ప్రతిపాదనను టెలికం కంపెనీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వెల్లడించింది. వినియోగదారుల భద్రత, గోప్యత, సమ్మతి, సాంకేతిక పరిమితులను పరిగణలోనికి తీసుకుంటే, కాలర్ పేరు తెలియచేసే విధానం అమలు సాధ్యం కాదని పలు టెల్కోలు తెలిపాయి. వినియోగదారుల రక్షణ సంస్థలు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్, వీనో కమ్యూనికేషన్‌లు ట్రాయ్ నిర్ణయానికి మద్దతు తెలిపాయి. మొదట పైలెట్ ప్రాజెక్టుగా అమలుచేసి పరీక్షించాలని యుఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సిఫార్సు చేసింది. సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్‌ఇండియా (సిఒఎఐ) మాత్రం కాలర్ ఐడి అమలు తప్పనిసరి చేయకుండా సర్వీస్ ప్రొవైడర్లకు స్వేచ్ఛ ఇవ్వాలని అభిప్రాయపడింది. కాలర్ ఐడీ తప్పనిసరి చేయడానికి అంగీకరించిన భారతీ ఎయిర్‌టెల్ సాధారణ వినియోగదారులకు ఈ సేవను అందుబాటులో ఉంచాలనుకోవడంతో విభేదించింది. ప్రజల వ్యక్తిగత సమ్మతి అవసరం కాబట్టిసిఎన్‌ఏపి అనేది ఓఎంపిక సేవగా ఉండాలని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ అభిప్రాయపడింది. కాలర్ సమాచారం భద్రతగురించి పునరాలోచించాలని సూచించింది. డేటా రక్షణ చట్టంఅమలు తర్వాతే ఈ వ్యవస్థను అమలు చేయాలని ప్రతిపాదించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.